102177

THE LARGEST CIRCULATED TELUGU DAILY FROM THE CAPITAL

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ.

ఏజంట్లు కావలెను

ఈ కింది స్థలాలలో గోలకొండ పత్రికను వారి స్వంత బాధ్యతలపై విక్రయించుటకు ఏజంట్లు కావలయును.

1. సుల్తానాబాద్ 3. బోథ్ 5. సూర్యాపేట
2. ఆదిలాబాద్ 4. ఇచ్చోడ 6. నర్సాపూర్

సర్క్యులేషన్ మేనేజరు

మరో 12 పరిశ్రమలకు ప్రావిడెంట్ ఫండ్ వర్తింపు

న్యూఢిల్లీ, మే 18: కేంద్ర ప్రభుత్వ సాంఘిక భద్రతాశాఖ మరో 12 రకాల పరిశ్రమలకుఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ చట్టాన్ని వర్తింపచేయుటకు ప్రతిపాదనల రూపొందిస్తున్నది. ఈ చట్టము పరిధిలోనికి తీసుకొనివచ్చే సంస్థలు, ఎయిర్ లైన్స్ కంపెనీలు. ట్రాన్స్‌పోర్ట్ మోటార్ సంస్థలు, ఫెరో మాంగనీస్ కర్మాగారాలు, ఉప్పు, కొబ్బరిపీచు, వర్తితి, వత్తిగింజలు తీయడము, బేళ్ళు కట్టడం, జనపనార బేళ్ళు కట్టడం పరిశ్రమలు.

ఇప్పటివరకు 97 పరిశ్రమలలోని 41 లక్షల పనివారలు ప్రావిడెంట్ ఫండ్ సౌకర్యాన్ని పొందుతున్నారు.

సంపుటి 18 సంచిక 131 • హైదరాబాద్ 1965 మే 19 బుధవారం 6 పేజీలు 7 పైసలు స్థాపితం: 1926 రి. నెం H 92

కచ్ సరిహద్దు వివాదంలో బ్రిటన్ ప్రతిపాదనలపై ప్రగతి శూన్యం

భారతప్రజల సాంఘిక ఆర్థిక స్థాయి

హార్వర్డు విశ్వవిద్యాలయంలో భారత ప్రధాన న్యాయమూర్తి ప్రసంగం

న్యూఢిల్లీ, మే 18

అమెరికా ప్రధాన న్యాయమూర్తి ఎర్ల్ వారెన్ అతిథిగా ప్రస్తుతము అమెరికాలో పరంటిస్తున్న భారత ప్రధాన న్యాయమూర్తి గజేంద్ర గాడ్కర్ హార్వర్డు విశ్వవిద్యాలయములో రెండురోజులు (మే 10, 11 తేదీలు) గడిపారు. హార్వర్డువిశ్వవిద్యాలయ న్యాయశాస్త్ర ప్రవీణులసంఘం సమావేశంలో ప్రసంగిస్తూ, ప్రజాస్వామిక న్యాయశాస్త్ర సూత్రాలద్వారా భారతప్రజల సాంఘిక, ఆర్థిక స్థాయిని వీలయినంత త్వరలో పెంపొందించేందుకు భారతసుప్రీంకోర్టు కృషిచేస్తోందని శ్రీ గజేంద్ర గాడ్కర్ అన్నారు. సాంఘిక, ఆర్థిక రంగాలలో సామాన్య ప్రజల ప్రతిపత్తిని పెంపొందించడంలో భారత న్యాయస్థానాలు ప్రముఖ పాత్ర వహించడం ముఖ్యం అన్నారాయన. అయితే, పౌరసంక్షేమంతో బాటు, వ్యక్తి స్వేచ్ఛను కాపాడడం కూడా ముఖ్యమే అన్నారు శ్రీ గజేంద్ర గాడ్కర్. అమెరికా సుప్రీంకోర్టు పనిచేసే తీరును ఆయన హర్షించారు. అమెరికా భారతదేశాలఉన్నత న్యాయస్థానాలను పోలుస్తూ, భారత సుప్రీంకోర్టు తనకు అందిన అన్ని కేసులనూ విచారించవలసివుంటుందన్నారు "కొత్తగా స్వాతంత్ర్యం పొంది అభివృద్ధి చెందుతున్న దేశంలో ప్రతి కేసునూ విచారించడం అవసరమని మేము భావిస్తున్నాము అన్నారు శ్రీగజేంద్ర గాడ్కర్.

హార్వర్డులో వుండగా ఆయన ఆ విశ్వవిద్యాలయం అధ్యక్షుని కలుసుకున్నారు. మహాత్మాగాంధీని సైతం ప్రభావితం చేసిన అమెరికా జాతీయవాది, సుప్రసిద్ధ రచయిత తత్వవేత్త అయిన హెన్రీ డేవిడు థోరియో జన్మస్థానాన్ని సందర్శించారు.

మేలురకపు ధాన్యాల సప్లయికి ప్రభుత్వ చర్యలు

శ్రీ సుబ్రహ్మణ్యం వివరణ

మద్రాసు, మే 18

ప్రజలకు సప్లయిచేసే ఆహార ధాన్యాల విషయంలో మేలురకపు ధాన్యాలు సప్లయి చేసేందుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసికొంటున్నదనీ క్వాలిటీ కంట్రోలు ఇనస్పెక్టర్ల శిక్షణ కూడా ప్రారంభించామని కేంద్రఆహార మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం నేడిక్కడ అన్నారు.

కేరళ గవర్నరు యేర్పాటు చేసిన ఆహార సలహాసంఘం సమావేశంలో పాల్గొనేందుకు శ్రీ సుబ్రహ్మణ్యం త్రివేండ్రం వెడుతూ ఇక్కడికి వచ్చారు. ప్రజలకు సప్లయిచేసే ఆహార ధాన్యాలలో రాళ్లు వుంటున్నాయని వచ్చిన ఫిర్యాదులపైన శ్రీ సుబ్రహ్మణ్యం పై విధంగా తెలిపారు.

శ్రీ సి. ఆర్. పట్టాభిరామన్

హైదరాబాద్, మే 18

కేంద్ర రేడియో సమాచారశాఖ డిప్యూటీమంత్రి శ్రీ సి ఆర్. పట్టాభిరామన్ 23వ తేదీ సా॥ 7-15 గంటకు విమానంలో మద్రాసునుంచి హైదరాబాదుకు వస్తారు. 24, 25 తేదీల్లో హైదరాబాద్‌లో ఇ. ఎస్. ఐ. ఎస్. రివ్యూ కమిటీ సమావేశాలకు అధ్యక్షత వహిస్తారు. 25వ మధ్యాహ్నం 3-35 గంటలకు విమానములో తెనుగూరుకు బయలుదేరి వెళ్తారు. హైదరాబాదులో ఉండే సమయములో వీరికి లేక్‌వ్యూ అతిథి గృహములో బస ఏర్పాటు చేయబడుతుంది.

లారీబోల్తాపడి ఇద్దరి మృతి

నలుగురికి గాయాలు

(గోలకొండ పత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 18

పశ్చిమ గోదావరిజిల్లాలోని కొవ్వూరు గ్రామమువద్ద అఖండ గౌతమి రహదారిపై రాళ్లు నింపుకొని గనికార్మికులతో ప్రయాణంచేస్తున్న లారీ బోల్తాపడిన కారణముగా నిన్న ఇద్దరు సోదరులు చనిపోయారని, మరో నలుగురికి బాగా గాయాలు తగిలాయని నేడిక్కడికి అధికార సమాచారం అందినది.

ఈ ఇద్దరిలో ఒకరు తక్షణమే ప్రాణాలు కోల్పోయాడు. మరొకరు ఆసుపత్రిలో మరణించారు మిగిలిన నలుగురు చికిత్స పొందుతున్నారు.

పశ్చిమ ఆసియా దేశాలలో ఉపరాష్ట్రపతి పర్యటన

న్యూఢిల్లీ, మే 18

ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుస్సేన్, ఈనెల 19న ఢిల్లీనుంచి బయల్దేరి కువాయత్, సౌదీఅరేబియా, జోర్డాన్, టర్కీ, గ్రీస్ దేశాలలో 22 రోజులపాటు పర్యటిస్తారు.

మూడురోజుల పాటు కువాయతులో గడిపి 28న సౌదీ అరేబియా వెళ్తారు. 28వరకు అక్కడుంటారు. 28నుంచి 31వరకు జోర్డాన్‌లో పర్యటించి టర్కీ వెళతారు. జూన్ 6 వరకు టర్కీలో గడుపుతారు. ఆతరువాత, జూన్ 6నుంచి ఐదు రోజుల పాటు గ్రీస్‌లో పర్యటిస్తారు

జూన్ 12న ఢిల్లీ తిరిగి వస్తారు.

నెల్లూరు పింగాణీ కార్మికుల నిరాహార దీక్ష

నెల్లూరు, మే 18

నెల్లూరు పింగాణి కార్మిక సంఘం అధ్యక్షుడు శ్రీఎస్. వేమయ్య, మరో 120 మంది పింగాణి కార్మికులు నేడు నెల్లూరు కలెక్టరు కార్యాలయంవద్ద ఒక రోజు నిరాహారదీక్ష సాగించారు. నెల్లూరులోని ఇండియా పింగాణి ఫ్యాక్టరీనుంచి కార్మికులకు 55 వేలు చెల్లించాలని లేబర్ కోర్టు డిక్రీ యిచ్చింది. 1961 మేలో యీఫ్యాక్టరీని మూసివేయకోయేముందు యీ డిక్రీయిచ్చారు. కార్మికులకు చెల్లించవలసిన బకాయలు చెల్లించకుండా ఫ్యాక్టరీని మూసివేస్తున్నందున యీ డిక్రీయిచ్చారు.

ఈ డబ్బును రాబట్టడంకోసం వీరు నిరాహారదీక్ష ప్రారంభించారు.

11 మంది మైకా కార్మికులుకూడా నిరాహారదీక్ష సాగించారు. మైకా యజమానులనుంచి 12 వేలు రాబట్టడం కోసం వీరు యీ నిరాహార దీక్ష చేశారు, కానిలేబర్ కోర్టు వారికికూడా యీ డిక్రీ యిచ్చింది.

1965-66లో 30 లక్షల ఎకరాలకు సేద్యపునీటి సౌకర్యాలు

న్యూఢిల్లీ, మే 18

సేద్యపునీటి పథకాలలో పనిచాలా వరకూ సాగిన వాటి సాధకబాధకాలు పరిశీలించి నిర్మాణంలోఉండే ఇబ్బందులేవయినా ఉంటే సాధ్యమయినంత వరకూ తొలగించే ఉద్దేశంలో సేద్యపునీటి సౌకర్యాల విద్యుత్తు వ్యవహారాల మంత్రిత్వశాఖ రోజుకొంతమంది అధికారులతో ఒక సంఘాన్ని నియమించింది.

మూడు పర్యాణాళికల క్రింద అమలు జరిగిన సేద్యపునీటి పథకాలూ బహుళార్థ సాధక ప్రాజెక్టుల ఫలితముగా 1966 మార్చి నాటికి ఒక కోటి, 94 లక్షల ఎకరాల భూములకు నీటి సౌకర్యాలు కల్పించాలని లక్ష్యం. నిరుడు మార్చినాటికి ఒక కోటి 20 లక్షల ఎకరాల విస్తీర్ణానికి సేద్యపు నీరు లభించినది. ఈ సంవత్సరలో మిగిలిన 34 లక్షల ఎకరాల భూమికి సేద్యపు నీటి సౌకర్యాలు కల్పించవలసి ఉంది.

ఇంతవరకూ పాలుకు సగటున పదిలక్షల ఎకరాలకు సేద్యపు నీటి సౌకర్యము కలుగుతూ వచ్చింది. అంటే ఈ సంవత్సరంలో సాలుసరి సగటుకు మూడురెట్లు భూ విస్తీర్ణానికి సాగునీటి సౌకర్యం కల్పించవలసి ఉంటుందన్న మాట.

ఆంధ్రప్రదేశ్‌తో సహా తొమ్మిది రాష్ట్రాలలో సేద్యపునీటిపథకాల ప్రగతిని ఈ సంఘం సమీక్షిస్తూంది.

పరుపతిలో జపాను నిపుణుల బృందం

యాత్రికుల రవాణా విషయమయి పరిశీలనలు

తిరుపతి, మే 18

తిరుపతినుంచి తిరుమలయి కొండమీదికి యాత్రికులరవాణా సౌకర్యార్థము విద్యుత్‌తంత్రియ మార్గం ఏర్పాటు చేసేవిషయమయి పరిశీలించేందుకుగాను జపాన్ నిపుణులబృందం ఒకటియిక్కడికి వచ్చింది.

రెండు ప్రతిపాదనలను వీరు పరిశీలిస్తున్నారు. ఒకటి తిరుపతిపట్టణంనుంచి తిరుమలైకి. రెండవది చంద్రగిరినుంచి కొండమీదికి విద్యుత్ తంత్రియమార్గాన్ని నిర్మాణాన్ని గురించివీరు పరిశీలిస్తున్నారు. మొదటిదానికి మూడుకోట్లు ఖర్చవుతుంది. రెండవదానికి 50లక్షలు మాత్రమే ఖర్చవుతుంది. అయితే తిరుమలయి చేరడానికి యాత్రికుల బస్సు ద్వారా 10 మైళ్లు ప్రయాణం చేయవలసిఉంటుంది

విద్యుత్ తంత్రియమార్గం నిర్మాణం జరిగితే ప్రతిరోజు 10 వేలమంది యాత్రికులను కొండకిందినుంచిపైకి చేరేయవచ్చు.

ఈ విషయాలపై దర్యాప్తుకు 16360 రూపాయలు ఖర్చవుతుంది.

తిరుమలయి-తిరుపతిదేవస్థానంవారు మరో ప్రతిపాదనను కూడా పరిశీలిస్తున్నారు. రెండవ ఘాట్‌రోడు నిర్మాణము విషయమై ఒకప్రతిపాదన వున్నది. రేపు యిక్కడ సమావేశంకానున్న దేవస్థానం ట్రస్టుబోర్డు యీ ప్రతిపాదనలను పరిశీలిస్తుంది. విద్యుత్ లిఫ్టు నిర్మాణంచేయడమా లేక రెండవ ఘాట్ నిర్మాణం చేయడమా అనే విషయాన్ని పరిశీలిస్తుంది. రోజు 15వేలనుంచి 20 వేల వరకు యాత్రికులు యీ దేవస్థానాన్ని సందర్శిస్తున్నందున వీరి సౌకర్యార్థం ఏదో ఒకటి చేయవలసి వుంటుంది.

నెహ్రూ స్మారక నిధి

ఆర్డినెన్స్ ఫ్యాక్టరీల ఉద్యోగుల విరాళం

న్యూఢిల్లీ, మే 18

జవహర్‌లాల్ నెహ్రూ స్మారక నిధికి ఆర్డినెన్స్ ఫ్యాక్టరీల ఉద్యోగుల తొలివాటాగా రు 57,900 యిస్తున్నారు. జాతీయ రక్షణ నిధికి గూడా వీరు మొత్తం రు. 4898608 విరాళమిచ్చారు. జాతీయ రక్షణనిధికి విరాళమివ్వడంలో సాహజవాన్ పూర్ యొక్క క్లాథింగ్ ఫ్యాక్టరీ రు. 42 వేల విరాళమిచ్చింది. కాన్పూర్‌లోని చిన్నఆయుధాల ఫ్యాక్టరీ రు. 11088 విరాళమిచ్చింది.

దౌత్యస్థాయిలో ఉభయప్రభుత్వాలతో సంప్రదింపులకొనసాగింపు

35గురు పాక్ సైనికుల వధ

న్యూఢిల్లీ, మే 18

ఈమధ్య బలూచిస్థాన్‌లోని జలావాన్ జల్మోదఫి ప్రాంతాలలో పాకిస్తాన్ సైనికులకు బలూచి జాతీయ వాదులకు జరిగిన ఘర్షణలందు 35మంది పాకిస్తాన్ సైనికులు మరణించారని చాలా మంది గాయపడినారని కాబుల్ టైమ్స్ పత్రిక ఒక వార్తను ప్రచురించింది. ఈఘర్షణలో ఇద్దరు బలూచి జాతీయ వాదులు చనిపోయారట, నలుగురు గాయపడినారట.

ఇప్పటివరకు జరిగిన పోరాటంలో పాకిస్తాన్‌కు జరిగిన నష్టమే అధికం

న్యూఢిల్లీ, మే 18

కచ్‌లోని రాన్ ప్రాంత వివాద పరిష్కారానికి బ్రిటిష్ ప్రభుత్వం చేసిన తాజా ప్రతిపాదనలపై నిన్న భారతప్రభుత్వము తన అభిప్రాయాల తెలిపిన తర్వాత బ్రిటన్ చేస్తున్న శాంతి కృషిలో ఇప్పటివరకు అభివృద్ధియేమీ కాన్పించడం లేదు.

నేడు హోంమంత్రినందాను బ్రిటిష్ హైకమిషనర్ జాన్ ఫ్రీమన్ కలశారు. ఇంతకు మునుపా ఈ వివాద సందర్భములో పేర్కొనదగిన అంశమేమీ లేదు.

బ్రిటిష్ శాంతి కృషిని భారతప్రభుత్వం భగ్నం చేయదలుస్తున్నదని పాకిస్తాన్ చేస్తున్న ప్రచారం నిరాధారమైనదని అసత్యమైనదని అధికార వర్గాలు సూచిస్తున్నాయి. కచ్ సరిహద్దులో పాకిస్తాన్ మరికొంతసైన్యాన్ని కేంద్రీకరిస్తున్నట్లుల వార్తలందుతున్నాయి. ఇండియా పాకిస్తాన్ యొక్క మిగతా సరిహద్దులందుగూడా పాకిస్తాన్ సైనిక కేంద్రీకరణ ఏమాత్రం తగ్గలేదు.

భారతదేశం యథాపూర్వస్థితిని కోరుతుండటం ఇబ్బందిని సృష్టిస్తున్నదని అభిజ్ఞవర్గాలు సూచిస్తున్నాయి. బ్రిటిష్ ప్రతిపాదనలవల్ల పాకిస్తాన్ పై భారి అంత ప్రోత్సాహకరంగాలేదు దౌత్యస్థాయిలో జరుగుతున్న సంప్రదింపులు భగ్నంకాలేదని ఉభయ పక్షాలకు ఆమోదయోగ్యంగా ఉండేలా ప్రతిపాదనల రూపొందించుటకు కృషి జరుగుతున్నదని ఈ వర్గాలు తెలుపుతున్నాయి.

బ్రిటిష్ ప్రతిపాదనలపై పాకిస్తాన్ అభిప్రాయాలేమిటో యింతవరకు భారత ప్రభుత్వానికి స్పష్టంగా తెలుపబడలేదు. పాకిస్తాన్ ప్రభుత్వముతో సంప్రదించినమీదటనే బ్రిటన్ తన ప్రతిపాదనల సవరించబూనుకున్నదనేది గమనించదగిన అంశం బ్రిటన్ ప్రస్తుత కృషి కచ్ సరిహద్దు వివాద పరిష్కారానికే పరిమితమై ఉన్నది కాని యీ దేశాల ఇతర సరిహద్దులుగూడా ఇందు చేర్చబడలేదు. పాకిస్తాన్ అన్నిసరిహద్దు వివాదాల పర్యవసానంచే ట్రిబ్యూనల్ ముందుకు తేవాలని అభిలషిస్తున్నది. కచ్ సరిహద్దులోని ఇటీవలి పరిణామాలపై భారత ప్రభుత్వం త్వరలో ఒక శ్వేతపత్రాన్ని వెలువరి చగఅదని తలచబడుతున్నది.

కచ్‌పోరాటంలో జరిగిననష్టాలు

ఈనెల 11 వరకు కచ్‌లోని రాన్ ప్రాంతమందు జరిగిన పోరాటములో ఉభయ దేశాలకు కలిగిన నష్టం వివరాల భారత ప్రభుత్వం నేడు ప్రకటించింది. మనవైపు ఈ ఘర్షణలందు ఎనిమిది మంది పోలీసులు చనిపోయారు పది మంది గాయపడినారు. 20 మంది జాడ కాన్పించడం లేదు. ఇక సైనికులలో ఏడుగురు చనిపోయారు. 17 మంది జాడ కాన్పించడములేదు. 31 మంది గాయపడినారు. భారత సైనికులలో చనిపోయిన 7 గురిలో సైనికాధికారి ఎవరూ లేరు. ముగ్గురు ఆఫీసర్లకు గాయాలు తగిలాయి. ఒకరి జాడ కాన్పించడం లేదు.

పాకిస్థాన్ నష్టాలు అధికం

కచ్ పోరాటంలో పాకిస్తాన్ కు మొత్తం 350 సైనికులు మరణించడం, గాయపడటం లేక అచూకీతెలియరాకుండా అవడం జరిగింది. సర్దార్ చౌకీవద్ద జరిగిన పోరాటంలో 84పాక్ సైనికుల శవాలవదలిపెట్టి పాక్ సైనికులు వెళ్ళిపోయారు. ఈ శవాలకు సైనిక గౌరవాలతో భారత సైనికులు అంత్యక్రియల జరిపారు. బియర్ జెట్‌వద్దగూడా పాకిస్థాన్ సైనికులు 140 మంది చనిపోవడం గాయపడడం లేక జాడతెలియకుండా పోవడమో జరిగింది. ఈ పోరాటంలోనే ఆరు అమెరికన్ టాంకులు ధ్వంసం చేయబడినవి.

భారతగ్రామంపై పాక్ సైనికుల దాడి

ఇద్దరి హత్య

జమ్మూ, మే 18

జాంచ్ విభాగంలోని జార్సాలా అను భారతీయగ్రామంలోకి పాకిస్తాన్ సైనికులు ప్రవేశించి ఒక గ్రామస్థుని ఆతని కూతురును చంపారు.

వీరు నిరాయుధులైన ప్రజలపై విచక్షణారహితంగా కాల్పుల జరిపి ఒక ఇల్లు దోచారు. ఈ సమాచారం అందగానే భారతసైనికులువచ్చి పాకిస్తాన్ సైనికుల పారదోలారు ఇద్దరు పాకిస్తాన్ సైనికులు గాయ పడినారు. భారతగస్తీ సైనికులకు కొన్ని ఆయుధాలు ముందుగుండుసామగ్రి పట్టుబడినవి.

గడియారాల పరిశ్రమ స్థాపనలో స్విస్ సహకారం

కేంద్ర పరిశ్రమలమంత్రికి ప్రాథమిక నివేదిక సమర్పణ

న్యూఢిల్లీ, మే 18

భారతదేశంలో చేతి గడియారాల తయారీకి స్విస్ సహకారంగూర్చి కొన్ని ప్రతిపాదనల చేస్తూ ప్రాథమిక నివేదికను కేంద్ర పరిశ్రమలమంత్రి శ్రీ టి. ఎన్. సింగ్‌కు స్విస్ నిపుణుల బృందం అందచేసింది.

శ్రీ సింగ్‌తో గంటసేపు స్విస్ గడియారాల పరిశ్రమ ప్రతినిధులు చర్చించారు. తమ ప్రతిపాదనలు ప్రభుత్వానికి తగు ఆకర్షకంగా ఉంటే గడియారము పరిశ్రమకు ఇప్పుడిస్తున్నదానికన్నా ఎక్కువ ప్రాధాన్యాన్ని ఇవ్వవలెనని కోరారు.

నేటి సంప్రదింపులు కేవలం ప్రాథమిక మైనవి. ఇక్కడి స్విట్జర్‌లాండ్ రాయబారి మున్ముందుఅసలుసంప్రదింపులజరిపి పరిశ్రమ రూపొందించగలరు స్విట్జర్‌లాండు గడియారాల పరిశ్రమ వారు భారతదేశములో గడియారాల పరిశ్రమ ఏర్పాటుకు సహకరిస్తామని ముందుకు రావడం ఇది ప్రథమం. ఈస్విస్ బృందానికి నాయకుడు ఇ. పి. ఇ. మేయరు గడియారాల నాణ్యతను పెంపొందించడానికై సాంకేతికులకు శిక్షణ ఇచ్చేందుకు ఇండో స్విస్ హోరోలాజికల్ ఇన్‌స్టిట్యూట్ కు ఏర్పాటు చేయడమనే ప్రతిపాదన ఈ బృందం పరిశ్రమల మంత్రికి అందచేసిన మెమొరాండములో కలదు.



కాండూర్ పంచాయత్ సమితిలోని చెన్నూరు గ్రామంలో కాగ్నా నదిఒడ్డున లిఫ్టు ఇరిగేషన్ పథకానికి ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఈనెల 16న ప్రారంభోత్సవం చేశారు. ఆర్థిక మంత్రి శ్రీ చెన్నారెడ్డి ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు.

పశ్చిమబెంగాల్ తూర్పుపాకిస్తాన్ సరిహద్దులో 250 మైళ్ళ ఎల్లల నిర్ణయం

కలకత్తా, మే 18

పశ్చిమ బెంగాల్ - తూర్పు పాకిస్తాన్‌లమధ్య ఎల్లలు వేయబడని 250 మయిళ్ళ సరిహద్దుకు సంబంధించిన అంశాలు రేపు ప్రారంభమయ్యే రెండు దేశాల సర్వే అధికారుల 80 వ సమావేశంలో చర్చింపబడుతవి. తూర్పు పాకిస్తాన్ ల్యాండ్ రికార్డు డైరెక్టర్ ఎం. ఆనీజ్జమన్ ఢక్కానుంచి ఈనిమిత్తము ఇక్కడికి వచ్చారు. ఖుల్నా జెస్సోర్ 24 పరగణాల జిల్లా యొక్క 115 మైళ్ళ సరిహద్దు ఎల్లల వేయడానికై క్షేత్ర కార్యక్రమాన్ని సిద్ధంచేయడంపూర్వపు ఒప్పందాల అనుసరించి సిద్ధంచేయబడిన స్కెచ్ మ్యాపుల ఆమోదించడము ఎజెండాలో కలవు. భారత ప్రతినిధి వర్గానికి పెసిడెన్సి డివిజన్ కమిషనర్ ఆర్. జెనర్జీ నాయకత్వం వహిస్తారు. తూర్పుపాకిస్తాన్‌తో పశ్చిమబెంగాల్‌కు 1810 మైళ్ళ సరిహద్దు కలదు. యిందులో 90 మైళ్ళ స్థిరమైన సరిహద్దు లేదు నదులే ఎల్లలు. 75 మైళ్ళ సరిహద్దు నదులగమనంవల్ల ఏటామారుతూ ఎల్లలు నిర్ణయింపబడుతూ ఉంటాయి. మిగతా 1145 మైళ్ళలో 250 మైళ్ళ సరిహద్దు ఎల్లల నిర్ణయించాలి.

నల్గొండ కలెక్టరుగా శ్రీ గిరిధర్ రాజా సక్సేనా పదవీ స్వీకారము

హైదరాబాద్, మే 18

నల్గొండ జిల్లా కలెక్టరుగా శ్రీ గిరిధర్ రాజా సక్సేనా కలెక్టరు పర్సనల్ అసిస్టెంటు శ్రీ వహీద్ నుంచి భార్జి తీసికొన్నారు.

వ్యవసాయి పట్టుభద్రుల అధికార్ల సంఘం

నిజామాబాదు, మే 18

ఇటీవల ఇక్కడజరిగిన ఆంధ్రప్రదేశ్ వ్యవసాయపట్టభద్రుల అధికార్ల సంఘం సమావేశంలో నిజామాబాద్ జిల్లా వ్యవసాయ శాఖాధికారి డా ఎన్. పోచయ్య అధ్యక్షుడుగా ఎన్నికైనారు.

ఉపాధ్యక్షుడుగా శ్రీ అజాతుల్లా ఖాన్, కార్యదర్శి-కోశాధికారిగా శ్రీ ఎస్. చంద్రరావు, సంయుక్త కార్యదర్శిగా శ్రీ టి. గోవర్ధన్ రెడ్డి ఎన్నికైనారు.

పాక్ ప్రతికల అసత్య ప్రచారం

న్యూఢిల్లీ, మే 18

పంజాబ్‌లో సిక్కులు తిరుగుబాటు చేయగా ఆవార్తల ప్రచురించవద్దని భారతఅధికారులు పత్రాలబుగ్గ శాంతిగెసేవర పత్రికలకు సలహా ఇచ్చారని పాక్ పత్రికలు చేసిన ప్రచారము కేవలం అభూతకల్పన అని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు ఖండించారు.

డోగ్రాసంస్కృతి వర్ణ చిత్రాలు

జమ్మూసమీపంలో లభ్యం

న్యూఢిల్లీ, మే 18

భారతప్రభుత్వపు పురావస్తు శాఖవారు, జమ్మూకునుమారు60 మైళ్ళలో ప్రత్నశాలు జరపగా రియాసీ అన్న చోట ఒకభవనంలో డోగ్రా సంస్కృతి తెలియచేసే వర్ణ చిత్రాలు లభించాయి. పదోశతాబ్దంనాటి చిత్రాలివి. డోగ్రా వంశానికిచెందిన మహారాజు ప్రతాప్ సింగ్ ఆ భవనంలోనే జన్మించాడు.

రావి నదీసమీపంగా జమ్మూకు సుమారు 60 మైళ్ళలో కనువప్రాంతంలో ప్రత్నశాలు జరపగా రాతియుగంనాటి పరికరాలు లభించాయి.

శాసనాల పరిశీలన జరిగిన సందర్భంలో జబల్పూర్ జిల్లాలో శిలాశాసనాల నకళ్ళుతీయడం జరిగింది. వీటిలోఒకటి ప్రాకృతభాషలో బ్రాహ్మీ లిపిలోవుంది. ఇది క్రీస్తు పూర్వం ఒకటోశతాబ్దానికి చెందింది.

లని శ్రీ వెంకటేశ్వర్లు విజ్ఞప్తి చేశారు.

కార్మికులు కర్షకులు ఉదారంగా విరాళాలివ్వాలని, అయితే ఎలాంటి పత్తిడి వుండరాదనీ ఆయన అన్నారు. మే 27 వ తేదీన రాజధానీ నగరంలోను, జిల్లా కేంద్రాలలోను ఊరేగింపులు, సభలు జరపాలన్నారు. అన్ని రాజకీయ ప్రాధాన్యత సంయుక్తయాజమాన్యంలో యివి జరగాలనీ, నెహ్రూ పార్టీలకు అతీతుడనీ, ఆయన ప్రజల మనిష్యనీ శ్రీ వెంకటేశ్వర్లుఅన్నారు

నెహ్రూ జయంతిని జయప్రదం చేయాలి

పి. లమర్రి విజ్ఞప్తి

హైదరాబాద్, మే 18

జవహర్‌లాల్ నెహ్రూ ఆశించిన విధంగా దేశం పురోగమించడానికి గాను ప్రజలంతా ఐక్యంగా కృషి చేయాలని అసెంబ్లీలోని ప్రతిపక్ష నాయకుడు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు నేడొక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

శ్రీ నెహ్రూపట్ల మన గౌరవ ప్రపత్తులను ప్రదర్శించడానికి యింతకన్నా మరోమార్గం లేదని ఆయన అన్నారు.

నెహ్రూ ప్రథమవర్ధంతి యీ నెల 27 వ తేదీన జరగనున్నది. నెహ్రూ ఆదర్శాలను, ఆయన సందేశాన్ని ప్రచారం చేసేందుకు ప్రజలంతా ముందుకువచ్చి ఉదారంగా విరాళాలివ్వాలని, నెహ్రూస్మారకనిధికి వీలైనంత ఎక్కువ మొత్తం వసూలయేట్లు చేయాలని శ్రీ వెంకటేశ్వర్లు విజ్ఞప్తి చేశారు.

జాంజీబార్ ప్రభుత్వంచే భారతీయుల స్థిరాస్తి స్వాధీనం

జాంజిబార్, మే 18

భారతీయవ్యాపారస్థులకు చెందిన భవనాలను, గారేజిలను మరికొన్నింటిని జాంజీబార్ ప్రభుత్వం స్వాధీనం చేసుకొన్నదని ప్రభుత్వం ప్రకటించింది. గతంలో స్థిరాస్తిని స్వాధీనం చేసేవిధానాన్ని ప్రభుత్వం అమల్లోకి తెచ్చింది.

ఈ స్థిరాస్తిని జప్తుచేసుకొనే ఆజ్ఞాపత్రంపై జాంజీబార్ వర్క్స్-కమ్యూనికేషన్ మంత్రి సలేహా సంతకంవుంది.

జోగిపేట లేబర్ కంట్రాక్టు సహకార సంఘ ఎన్నికలు

అధ్యక్షులుగా శ్రీ అంబటి వెంకయ్య కార్యదర్శిగా శ్రీ బండారు గాలయ్య ఎన్నిక

(గోలకొండ పత్రిక విలేఖరి)

జోగిపేట, మే 18

జోగిపేట లేబర్ కంట్రాక్టు సహకారసంఘ ప్రథమ మహాసభ సంఘ అధ్యక్షులు శ్రీ అంబటి వెంకయ్య గారి అధ్యక్షతన ఇటీవల జరిగినది.

ఈ సమావేశమునకు మెదకుజిల్లా యం. యల్. సి. శ్రీ యస్. లక్ష్మారెడ్డిగారు మెదకు జిల్లా కాంగ్రెసు ఉపాధ్యక్షులు శ్రీ సులుగంటిచంద్రయ్య సహకారసంఘములఇన్స్పెక్టర్ శ్రీ శేకుఐదర్ గారు గ్రామప్రముఖులు, తాలూకా కార్మిక సోదరులు హాజరయిన పెద్ద సభలో శ్రీ యస్. లక్ష్మారెడ్డి (యం. యల్. సి.)గారు ప్రసంగిస్తూ సహకార సంఘములకుమన ప్రభుత్వము చేయుచున్న సహాయమును సంఘములయొక్క ఉద్దేశ్యమును వివరిస్తూ లేబర్ సంఘాలవలన కలుగు లాభములు వివరించిరి.

ఇవాడు పంచాయతిరాజు పథకము నుండి అనేక గ్రామాలు అభివృద్ధిగావించబడుచున్నవని లేబర్ కంట్రాక్టు సహకార సంఘాలవలన అనేకమంది లేబరులకు ఆర్థిక ఇబ్బందులు తొలగిపోవునని ఉద్బోధించిరి. కార్మికులకు ఈనాడు అన్నిరంగాలలో ప్రాముఖ్యం యిస్తున్నారు. ఫ్యాక్టరీలలో బోనసు యిస్తున్నారు, మన ప్రభుత్వ ఫ్యాక్టరీలలో పనిచేయు కార్మికులను భాగస్వాములుగా భావించి కార్మికులను ఉత్తేజులుగా చేయుచున్నది.

సంఘమును నడిపించే బాధ్యత సంఘ కార్యవర్గముపైన ఉంటుంది. సంఘ నియమావళికి బద్ధులై సంఘికంగా ముందుకు పోవాలని ఉద్బోధించిరి. సహకారసంఘాలవలన మనమేగాదు మనదేశమునకు ఎంతో సేవచేసినవారం అవుతాము. ప్రస్తుతము ఉన్న దేశ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ప్రతి పౌరుడుముందుకు పోవాలని ఉద్బోధించిరి. మెదకుజిల్లా కాంగ్రెసు ఉపాధ్యక్షులు శ్రీ సులుగంటి చంద్రయ్య అర్థ ప్రసంగిస్తూ బ్రిటిషుపరిపాలనలో పెట్టుబడిదారులకులాభాలు ఉండేవని స్వాంత అనంతరం ప్రణాళిక ద్వారా కార్మికులకు తగిన ప్రతిఫలం లభించే అందుకు సహకార సంఘాలకుముందు ప్రాముఖ్యంకూలీల ఆర్థికఅంధకారమును దూరము చేయుటకు కృషి జరుగుచున్నదని తెలిపిరి.

మనదేశంలో కూలీలు చాలాఉన్నారు కూలీలు అన్నిరంగాలలో పాల్గొనాలి అప్పుడే దేశము బాగుపడునని ఉద్బోధించిరి. కొన్నిదేశాలలో కూలీలే దేశాన్ని పరిపాలిస్తున్నారు. వైజ్ఞానికముగ ముందుకు పోవుచున్నారు. అమెరికా, రష్యా మొదలగు దేశాలు కూలీలకు చాల ప్రాముఖ్యత యిస్తుంది. మన దేశముకూడ కార్మికులకు సౌకర్యములగురించి ఆలోచిస్తున్నారని తెలిపిరి. ఇన్సుపెక్టరు శ్రీ శేఖుఐదర్ గారు ప్రసంగిస్తు శాసనము ప్రకారము సంఘాలకు లుగులాభమును, సహకార సంఘములకు ప్రభుత్వము చేయుచున్న సహాయము సంఘసభ్యులు చేయవలసిన బాధ్యతలు తెలిపిరి.

ఈ క్రిందివారు నూతన కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవముగా ఎన్నుకోబడినారు. అధ్యక్షులుగా శ్రీ అంబటి వెంకయ్య కార్యదర్శి శ్రీ బండారు గాలయ్య కోశాధిపతిగా శ్రీ డాకూరు రాములు సభ్యులు శ్రీ శ్రీ డాకూరు గాలయ్య, శ్రీ అకుల కోగయ్య, శ్రీ హాజంపాబు, శ్రీ ఎస్ వై. ఖాన్.

ప్రపంచానికే కోసిగిన్ ఆశాజ్యోతి

లెనిన్‌గ్రాడ్, మే 18

సోవియట్ ప్రధాని అలెక్సీ కోసిగిన్‌ను సోవియటు యూనియన్‌కే గాక పూర్తి ప్రపంచానికి ఆశాజ్యోతి అని ప్రధాని శ్రీలాల్ బహద్దర్ శాస్త్రి వర్ణించారు.

కోసిగిన్ ప్రపంచశాంతి పరిరక్షణకు చేస్తున్న కృషిని ప్రశంసించారు. యుద్ధం కేవలం ప్రపంచ వినాశాన్ని మాత్రమే తేగలదన్నారు.

చాంద్ర విశ్వావసు సం॥
వైశాఖ కృష్ణ చవితి
రా 12-5 పూర్వాషాఢ పూర్తి
ప వ 3-0 మొ; 4-48 వరకు
[శాలివాహనశకము 26-2-1887]
బుధవారము
19-5-1965

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

19-5-1965
బుధవారము

ప్రధాన మంత్రి రష్యా పర్యటన

-:o:-

భారత ప్రధాన మంత్రి శ్రీ లాల్ బహద్దుర్ శాస్త్రి రష్యా పర్యటన విజయవంతముగా ముగిసినది. సోవియట్ ప్రధాని స్వయముగా ఆయన వెంబడి సుమారొక వారము రోజుల పాటు ఉండి రష్యాలోని ముఖ్య ప్రదేశాలను చూపించినారు. భారత ప్రధాని పర్యటన సందర్భములో అత్యధికకాలము ఉభయ దేశాల మంత్రులు జంటవీడక ఉండిన సత్యము గమనించదగినది. ఎవరు యేమిచెప్పినప్పటికిని, గిట్టనివారు యెన్ని అపశృతులు పలికినప్పటికిని ఇండియా-రష్యా దేశాల స్నేహము అవిచ్ఛిన్నమైనదని, శాశ్వత ప్రాతిపదికమీద ఆధారపడియున్నదని, విశ్వ శ్రేయస్సు ప్రధాన లక్ష్యముగా కలిగియున్నదని మరొకమారు స్పష్టమైనది.

శ్రీ లాల్‌బహద్దుర్ శాస్త్రి భారత దేశ చరిత్రలో అత్యంత క్లిష్టమైన సమయమున రష్యాకు వెళ్ళినారు. ఒక వైపున పాకిస్తాన్ దురాక్రమణ దాడులు, మరొక వైపున పొంచియున్న చైనా కుట్రలు; వీనికితోడుగా మరికొన్ని శక్తుల పన్నాగాలు మన దేశమునకు క్లిష్టమైన సమస్యలు ఉత్పన్నము చేసిన తరుణమున స్వదేశము విడిచి వెళ్ళుటకు వీలు కాని పరిస్థితిలో, ఇంతకు ముందు నిర్ణయించుకొనిన కార్యక్రమమునకు విఘాతము కలుగగూడదను ఉద్దేశముతో భారత ప్రధాని రష్యా పర్యటనకు వెళ్ళినారు. ఈ పర్యటన వాయిదావేయుట సాధ్యము కాదను నిర్ణయము సమంజసమైనదని యీ వారము సంఘటనలు ఋజువు చేయుచున్నవి. ఇండియా, రష్యాల స్నేహము భవిష్యత్తులో యితోధికముగా అభివృద్ధి చెంది, విశ్వ శాంతికి ఉపయోగపడగలదని యీపర్యటన ఋజువు చేసినది. శ్రీ లాల్ బహద్దుర్ శాస్త్రి వ్యక్తిత్వము, చిత్త శుద్ధి, శీల సంపద రష్యానాయకులను, ప్రజలను ఆకర్షించినది. గాంధీ, జవహర్లాల్ నెహ్రూలకు సరియైన వారసుడని రష్యా దేశము భారత ప్రధానిని హర్షించుట సర్వవిధాల శుభసూచకమైయున్నది.

ఈమధ్య రష్యా-పాకిస్తాన్‌లకు చెలిమి కొంత అతిశయించినది. ఈ చెలిమి భారత దేశ ప్రయోజనాలకు భంగకరము కావచ్చునని కొన్ని వర్గాలలో అనుమానాలు ప్రకటితమైనవి. కాని యీ అనుమానాలు నిరాధారమైనవని యీ పర్యటన స్పష్టము చేసినది. మరొక దేశముతో స్నేహము పెంపొందినంత మాత్రాన ఇండియా-రష్యాల మైత్రి ఆపంతయును తగ్గదని సోవియట్ నాయకులు స్పష్టీకరించినారు. వారి చిత్తశుద్ధిని యెంతమాత్రం శంకించవలసిన ఆవశ్యకతలేదు. చైనా దురాక్రమణ విషయమై రష్యా నాయకులు అనుసరించిన విధానమును మనం విస్మరించుటకు వీలులేదు. కాశ్మీరు విషయంలో యింతకు పూర్వము రష్యా అనుసరించిన విధానములో మార్పు యేమియును కలుగజాలదనియు, భారత దేశానికి రష్యా ఆయుధాల సరఫరాలో యెటువంటి తగ్గుదల ఉండదనియు రష్యా ప్రధాన మంత్రి బహిరంగముగా ఉద్ఘాటించినారు. భారత దేశానికి నాలుగవ పంచవర్ష ప్రణాళికలో రష్యానుండి ఇప్పటికన్న రెండు రెట్లు యెక్కువ సహాయము లభించగలదని వాగ్దానము చేయబడినది. ఈ విధముగా ఇండియా రష్యాల మైత్రి సుదృఢమై యున్నదని స్పష్టమగుచున్నది. ఈమైత్రి భవిష్యత్తులో యింకను అభివృద్ధి చెందగలదని నిస్సందేహముగా విశ్వసించవచ్చును. రష్యా పర్యటనను విజయవంతముగా పూర్తి చేసిన భారత ప్రధాన మంత్రి శ్రీ లాల్ బహద్దుర్ శాస్త్రికి మా హృదయపూర్వక అభివందనలు.

కీవ్‌లో శ్రీ శాస్త్రికి పుష్పగుచ్ఛాలతో స్వాగతం

కీవ్, మే 18

ఒకరోజుమకాంపై నిన్న సాయంత్రం కీవ్‌కువచ్చిన భారతప్రధాని శ్రీ లాల్ బహద్దుర్ శాస్త్రికి ఇక్కడి ప్రజలు దరహసిత వదనాలు మరియు పుష్పాలతో స్వాగతం ఇచ్చారు.

జాతీయదుస్తుల ధరించిన కీవ్ బాలికలబృందం శ్రీ శాస్త్రి విమానం దిగగానే చుట్టుముట్టి పుష్పగుచ్ఛాలు ఇచ్చారు.

భారతప్రధాని లెనిన్‌గ్రాండ్ నుండి ప్రత్యేకవిమానంలో ఇక్కడికి వచ్చారు. వీరికి యుక్రెయిన్ ప్రధాని ఇవాన్ కజామనేట్స్ స్వాగతం ఇచ్చారు. సోవియట్ ఉప ప్రధాని డెమాషిట్స్ వీరివెంట ఉన్నారు. యుక్రెయిన్ ప్రధానితో నిన్న శాస్త్రి సంప్రదించారు. యుక్రెయిన్ పార్లమెంటు ప్రెసిడెంట్‌ను కలిశారు. ప్రధానిశాస్త్రి నేడు ఉజ్బెక్‌స్థాన్ రాజధాని తాష్కెంటుకు రెండురోజుల మకాంపై బయలుదేరారు.

నగలను శుభ్రం చేసే అల్ట్రాసోనిక్ పరికరం

లండన్, మే 18

నగలను శుభ్రం చెయ్యడానికి ఉపయోగపడే అల్ట్రాసోనిక్ పరికరాన్ని బ్రిటన్‌లో ఒక సంస్థ తయారు చేసినది. "నగల పరిశుభ్రకూ" "చేతి గడియారాల పరిశుభ్రకూ" బాగా ఉపయోగపడుతుంది. సుకారమయిన భాగాలను త్వరగా శుభ్రం చేస్తుంది.

అవసరమైతే మరుగ పెట్టిన, రసాయనాలవంటి వాటిని కలిపిన నీటిలో యీ సుకారమయిన భాగాలను వేస్తారు. రెండు లిటర్ల టాంక్‌లో ఉంటని ఈరకం నీళ్ళు టాంక్‌లోనికి అల్ట్రాసోనిక్ అలలను పంపిస్తుంది పరికరం.

ఫలితంగా ప్రాచకమంతా కదలాడారుతుంది. మురికీ, చిలుమూ వంటివి పోతవి మామూలు పద్ధతిలో శుద్ధి చెయ్యడం సాధ్యంకాని మెలికలూ, వంపులవంటివి శుభ్రమవుతవి. మరొక సౌకర్యం సుకారమయిన భాగాలను శుభ్రం చెయ్యడానికని విడదీయవలసిన అవసరం ఉండదు.

భారత దేశంలో పరిశ్రమ అభివృద్ధి

కామన్‌వెల్త్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కంపెనీ ప్రశంస

లండన్, మే 18

ఇండియాలో పరిశ్రమల అభివృద్ధి త్వరగా జరుగుతున్నదని కామన్‌వెల్తు డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ ప్రశంసించినది. మార్చి 31 తో పూర్తయిన సంవత్సరం కాలానికు ఈ సంస్థ వార్షిక నివేదికలో యీ సంగతి ఉన్నది.

కామన్‌వెల్తు దేశాలలో పరిశ్రమల అభివృద్ధికి డబ్బు ఇచ్చే నిమిత్తం నిడి ఎఫ్‌సి 1948లో ఏర్పడినది. ఈ నివేదిక సంవత్సరంలో పౌ. 2.08,00,000లను పంపిణీ చేసినది.

ఆర్థిక సహాయం కోసం యీ సంస్థకు ఇండియా నుంచి చాలా అభ్యర్థనలు వచ్చినవి. ఇ. ఐ. డి-పారీ లిమిటెడ్‌లో వాటాలను కొనేందుకు పెట్టుబడి సహాయమడిగినారు. ఈ సంస్థను హిందుస్థాన్ మోటార్స్ లిమిటెడ్‌కు రెండవ అప్పు కావాలని కోరినారు. ఇండియన్ కావర్ కార్పొరేషన్‌కు అప్పు ఇప్పించవలసినదిగా కోరినారు. పౌ. 2,00,000ల సహాయం కోరినది కుమార్‌ధుబి ఇంజనీరింగ్ వర్క్స్.

ప్రపంచమంతటిలో ప్రజల స్థితిగతులు మెరుగు కావడానికి బ్రిటన్ ఇస్తున్న ప్రాముఖ్యానికి నిదర్శన.విదేశీ అభ్యున్నతి శాఖ ఏర్పాటని వార్షిక నివేదికలో ఉన్నది.

కామన్‌వెల్తు దేశాలలో పరిశ్రమల అభివృద్ధికి గత 12 సంవత్సరాలలో యీసంస్థ దాదాపు పౌ.8,00,00,000ల పెట్టుబడి ఇచ్చినది.

భారతదేశంలో యుగోస్లావ్ పారిశ్రామిక ప్రతినిధివర్గం నెలరోజుల పర్యటన

పారిశ్రామిక సహకార అవకాశాల పరిశీలనకై

బెల్‌గ్రేడ్, మే 18

పారిశ్రామికరంగంలో భారతదేశానికి తోడ్పడే నిమిత్తము యుగోస్లావ్ ఉత్పత్తిదారులు మరియు వాణిజ్య సంస్థల ప్రతినిధివర్గం నేటి ఉదయము ఢిల్లీకి బయలుదేరింది. పది మంది సభ్యులుగల ఈ ప్రతినిధివర్గానికి యుగోస్లావ్ విదేశవాణిజ్యచైర్‌మెన్ ఇవాన్ బుకోవిచ్ నాయకుడు. నెల రోజులపాటు ఈప్రతినిధివర్గము భారత దేశములో పర్యటించి ప్రత్యక్షముగా ఏయే విభాగాలలో తోడ్పడవచ్చునో గ్రహించగలదు.

ఈ బృందం బొంబాయి, కలకత్తా, మద్రాస్, బెంగ్లూర్, విశాఖపట్టణము ఢిల్లీలాంటి ప్రధాన పారిశ్రామిక కేంద్రాల సందర్శించి విదేశ వాణిజ్య మంత్రాంగం అధికారులతో సంప్రదిస్తుంది. ఈప్రతినిధివర్గంలో యుగోస్లావ్ ప్రముఖ వాణిజ్యసంస్థల నిపుణులున్నారు.

దాడిజరిపి ఎదురు దెబ్బతిన్న పాకిస్తానీ సైనికులు

న్యూఢిల్లీ, మే 18

మొన్నరాత్రి కార్గిల్ దగ్గర పాకిస్తాన్ సైనికదళంఒకటి భారతీయస్థావరంపై దాడిజరుపగా నలుగురుపాకిస్తానీ సైనికులు చంపబడ్డారని జమ్మూ నుండివచ్చిన వార్తలు తెలుపుతున్నాయి.

దాడిజరిపి ఎదురుదెబ్బతిన్న పాకిస్తానీసైనికులు మృతి చెందిన వారిని వదిలి వెళ్ళిపోవడమే కాకుండా మోర్టార్ మందుగుండు సామాగ్రిని, లైట్ మెషీన్ గన్‌లను, రైఫిల్‌లను ఇంకా ఇతర ఆయుధాలను వదలి పరుగెత్తిపోయారు.

దాడిజరగగానే భారతీయ సైనికులు ఎదుర్కొని కాల్పులు జరిపారు. కొంతఘర్షణ జరిగినతర్వాత పాకిస్తానీ సైనికులు పిక్కబలం చూపెట్టారు.

అమెరికా దాడుల్లో ఉత్తర వియత్నాం నష్టాలు

వాషింగ్టన్, మే 18

ఉత్తర వియత్నాంలోని 25 పెద్ద వంతెనల్లో 23 వంతెలను విమాన దాడుల్లో పడగొట్టామని అమెరికా రక్షణ కార్యదర్శి మాక్‌నమారా ఒక సాక్ష్యంలో చెప్పారు.

కమ్యూనిస్టుల మందుగుండు సామగ్రిలో 10-15 శాతం కూడా విమాన దాడుల ద్వారా నష్టపరచినట్లు చెప్పారు.

ఫిబ్రవరిలో 1125 సార్లు మార్చి 3088 సార్లు, ఏప్రిల్‌లో 700 సార్లు అమెరికా, దక్షిణ వియత్నాం విమానాలు ఎగిరి వెళ్ళి దాడులు చేశాయని చెప్పారు.

మరో 700 మిలియన్ డాలర్లు దక్షణవియత్నాంకు ఇవ్వాలనేజాన్సన్ కోర్కెను పరిశీలిస్తున్నకమిటీ ముందర సాక్ష్యం ఇస్తూ పైవివరాలు ఇచ్చారు.

తూర్పు జర్మనీకి భారత దేశ పశువులు

బెర్లిన్, మే 18

దక్షిణ హిమాలయాల్లో తరచుగా సంచరించే 26 రకాల పశువులను పెద్ద సంఖ్యలో ఎగుమతిచేయగా అవి ఇక్కడకు చేరుకొన్నాయి.

ఈ పశువులన్నిటినీ ప్రాఫికల్ వాతావరణం వుండే హాలులో గాజు పెట్టెల్లో ఉంచుతున్నారు.

"ప్రాథమిక దశనుండే విజ్ఞాన శాస్త్రాన్ని బోధించే ఏర్పాటు"

పథకం రూపొందిస్తున్నామని కేంద్రమంత్రి శ్రీ థామస్ వెల్లడి

ఎర్నాకులం, మే 18

భారతదేశంలో విద్యార్థులకు చిన్ననాటి నుండే విజ్ఞానశాస్త్రం బోధించేందుకు అంతర్జాతీయ సంస్థలగు యూనెస్కో, యస్పిఫ్ సహకారముతో భారతప్రభుత్వం ఒక పథకాన్ని రూపొందిస్తున్నదని వెల్లడయినది.

ఇక్కడికి దగ్గరలోనేవున్న ఇరింబినాడ్‌లోని ఒక ప్రయివేటు పాఠశాల వార్షికోత్సవాలకు అధ్యక్షతవహిస్తూ రక్షణ ఉత్పత్తుల కేంద్రమంత్రి శ్రీ ఎ. యం. థామస్ పైవిషయాన్ని చెప్పారు.

విద్యారంగంలో ఉత్తమవిద్యాస్థాయిని పొందిపొందించి. విస్తరణ జరిగేట్లు విద్యావేత్తలు,ఉపాధ్యాయులు ప్రయత్నించాలని శ్రీ థామస్ ఉద్బోధించారు.

నకళ్లను తయారుచేసే కొత్తయంత్రాలు

లండన్, మే 18

సులభముగా నకళ్ళను తయారు చెయ్యడానికి ఉపయోగపడే రెండు కొత్త యంత్రాలను ఎల్లామ్స్ డూప్లికేటర్ కంపెనీ వాడుకలోకి తీసుకవచ్చినది. వీటిలో ఒకటి చేతితో పని చేయించడానికి వీలయిన స్పిరిట్ డూప్లికేటర్. చేతితో వ్రాసిన లేదా టైప్‌చేసిన కాగితాన్ని యంత్రంలోని పీపావంటి భాగానికి అమర్చుతారు. చేతితో ఒకసారి పిడిని తిప్పగానే పాడ్ మీదికి స్పిరిట్ వచ్చి రోలర్ తడుస్తుంది-కాగితం తడుస్తుంది. చక్కటి నకలు తయారవుతుంది.

పెన్సిల్, సిరా, స్పిరిట్ వంటివేమీ అవసరంలేకుండా పనిచేస్తుంది. రెండవ డూప్లికేటర్. వ్రాసిన లేదా టైప్‌చేసిన కాగితాన్ని యంత్రంమీది ప్రత్యేకము సిద్ధంచేసి ఉంచిన కాగితాలపై నకళ్లు తయారవుతవి. రాని ఉంచిన ఒక్కొక్క కాగితంతో నూరునకళ్ళను తయారుచేయవచ్చు ఈ యంత్రం మీద.

లెనిన్‌గ్రాడ్‌లో శ్రీ శాస్త్రికి కోసిగిన్ విడ్కోలు

లెనిన్‌గ్రాడ్, మే 18

భారత-రష్యాదేశాల మధ్య స్నేహ సంబంధాలు ఇంకా దగ్గిరగా, ఇంకా దృఢంగా వుండాలని ఇరువురు ప్రధానులు గాఢముగా తమ ఆశను, కోర్కెను ప్రకటించుకొన్న అనంతరం శ్రీ శాస్త్రి లెనిన్‌గ్రాడ్ వదలి కీవ్‌లేవయనమై వెళ్లారు.

సోవియట్ ప్రధాని మాట్లాడుతూ మన స్నేహం దృఢముగా ఉంటుందని దానిని శాయశక్తులాపెంచి పోషించటానికే కృషిచేస్తామని ప్రకటించారు.

శాస్త్రి జవాబుచెపుతూ మనస్నేహ సంబంధాలు ఇంకా దగ్గిరగా దృఢముగా పెంపొందుతాయని అంటూ స్వయంగా లెనిన్‌గ్రాడ్ చూపినందులకు శ్రీ శాస్త్రి కోసిగిన్‌కు కృతజ్ఞత తెలియచేశారు.

పాకిస్తాన్ రేడియో అసత్య ప్రచారం

శ్రీనగర్, మే 18

జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి జి. ఎం. సాదిక్ ఇంటిసమీపంలో గత బుధవారము బాంబు పేలుడు జరిగిందని పాకిస్తాన్ రేడియో ప్రసారము చేసిన వార్త కేవలము అసత్యమని జమ్మూ కాశ్మీరు ప్రభుత్వ అధికార ప్రతినిధి నేడు వర్ణించాడు.

శ్రీనగర్‌లోగాని లేక కాశ్మీర్ లోయలోని ఏ ఇతర ప్రదేశంలోగాని బాంబు పేలుడు జరుగలేదని ఈ ప్రతినిధి తెలిపాడు. సాదిక్ తన అధికార నివాసగృహాన్ని మార్చాడన్న వార్త గూడా అసత్యమేను.

సిలోన్ ప్రచరణకర్తకు గోల్డెనుపెన్ ఆఫ్ ఫ్రీడం

బహూకరణ

మ్యూనిచ్, మే 18

వార్తాపత్రికా ప్రచరణకర్తలఅంతర్జాతీయ సమాఖ్య సిలోన్ ప్రచరణకర్త మెర్సాన్డ్ విక్రమసింహకు "గోల్డెన్ పెన్ ఆఫ్ ఫ్రీడమ్" ను బహూకరించింది. ఈ సందర్భంగా 18 దేశాల ప్రతినిధులు సిలోన్ ప్రచరణకర్తను అభినందించారు,

భూగర్భ రైలులో ప్రధాని శాస్త్రి

లెనిన్‌గ్రాడ్, మే 18

నిన్న ప్రధాని శాస్త్రి కోసిగిన్‌తో లెనిన్‌గ్రాడ్‌లో భూగర్భ రైలులో ప్రయాణ చేశారు.

ఇది అనుకోని కార్యక్రమం. ప్రధానులిరువురూ సామాన్య ప్రజలతోకలిసి భూగర్భ రైలులోకి వెళ్లారు.

ఈ భూగర్భ రైలు ఒక నదిక్రిందగా కూడా పోతుందనీ, కొద్దికాలంలో ప్రయివరులేకుండానే ఈ రైళ్ళు నడుస్తాయని చెప్పారు.

ఢిల్లీ ఆస్పత్రి అభివృద్ధికి విరాళాల సేకరణ

లండన్, మే 18

ఢిల్లీలోని సెయింట్ స్టీఫెన్సుహాస్పిటల్ అభివృద్ధికి రు. 6.66 లక్షలువిరాళముగా సేకరించడానికి కేంబ్రిడ్జిలోని ట్రినిటీకాలేజీకి చెందిన డా॥ ఎస్. జేక్సెట్ కృషిచేస్తున్నారు. ఆఆస్పత్రిని చాలాసార్లు చూచివచ్చినారు డా॥ జేక్సెట్ 3 వందల సంవత్సరాలక్రిందట ఢిల్లీలో కేంబ్రిడ్జిమిషన్ ఏర్పాటుచేసిన ఆస్పత్రిఅది. ఆస్పత్రికి చికిత్సకు వచ్చే రోగులకు ఇంకా ఎక్కువసౌకర్యాలు చేయడానికి ఇంకా ఎక్కువమందిఉద్యోగులను నియమించడానికి డబ్బు కావాలన్నారు డా॥ జేక్సెట్.

విరాళాలు ఇవ్వదలచినదిగా కేంబ్రిడ్జి విశ్వ విద్యాలయం సీనియర్ అధ్యాపకులందరికీ విజ్ఞప్తి చేస్తారు, తగుసహాయమివ్వ వలసినదిగా అండర్‌గ్రాడ్యుయేట్లందరినీ కోరుతారు.

రాబోయే ఐదు సంవత్సరాలలో ఢిల్లీ ఆస్పత్రిలో ఎక్సురేవిభాగంనిర్మాణానికి పరిశోధనాలయాన్ని కొత్తగా యేర్పాటు చేయడం వంటి పనులకు ఉపయోగిస్తారు ఈడబ్బును.

సిలోన్ మీదుగా ఢాకాకు పాక్ విమానాలు

రవాణాకు సిలోన్ ప్రభుత్వం అనుమతి

కొలంబో, మే 18

కరాచినుండి ఢాకాకు పాకిస్తాన్ తన విమానాలను సిలోన్ మీదుగా పంపుకొనడానికి సిలోన్ ప్రభుత్వము అనుమతిచ్చినది. సిలోన్‌లోని విమానాశ్రయాలలో పాక్ విమానాలు దిగడానికి సౌకర్యాలు ఇవ్వబడుతున్నాయి.

పాకిస్తాన్ విమానాలు ఎట్టి ఆయుధాలను మందుగుండు సామగ్రిని తీసుకొని వెళ్ళడము లేదని రూఢి అయిన తర్వాత గత ఆదివారము సిలోన్ ప్రభుత్వం పాకిస్తాన్‌కు ఈసౌకర్యాన్ని ఇచ్చింది.

సిలోన్‌లోని పాకిస్తాన్ హైకమీషను ఇట్టి సౌకర్యాన్ని ఇవ్వమని సిలోన్ ప్రభుత్వాన్ని తొలుత అభ్యర్థించగా ఎట్టి సమాధానము ఇవ్వబడలేదు. భారత దేశము మీదుగా పాకిస్తాన్ సైనిక విమానాలు పంపడాన్ని భారత ప్రభుత్వము నిషేధించడంవల్ల పాకిస్తాన్ ఈదర్పాటును చేసుకున్నది.

పాకిస్తాన్ ఎన్నికలలో ముస్లింలీగ్‌కు అత్యధిక మెజారిటి

కరాచి, మే 18

పశ్చిమ-తూర్పు పాకిస్తాన్‌లలోని రెండు ప్రాంతీయ సభలకు జరిగిన ఎన్నికలకు అధికారపక్షమైన ముస్లింలీగ్‌కు అధిక మెజారిటి లభించిందని తెలుస్తున్నది.

పశ్చిమ పాకిస్తాన్‌లో ఈ పార్టీకి 150లో 96సీట్లు వచ్చాయి. స్వతంత్ర అభ్యర్థులైనవారు 49 ఎన్నికయ్యారు. వీరిదే ప్రస్తుతం ప్రతిపక్ష వర్గం. ఇక ఐక్య ప్రతిపక్షపార్టీకి కరాచిలో ఒకేఒక సీటు లభించింది.

తూర్పుపాకిస్తాన్‌లో పాలకవర్గానికి 127లో 62 సీట్లు దక్కాయి. ఐక్య ప్రతిపక్ష పార్టీకి 15, స్వతంత్రులకు 50సీట్లు లభించాయి. 23 కేంద్రాల నుండి ఇంకా ఫలితాలు రాలేదు.

ఈ ఐదు నెలల్లో మూడోసారి "బేసిక్ డెమోక్రాట్స్" 8 వేల మంది మాత్రమే వోటును ఉపయోగించుకొన్నారు.

ఇంతకితం ఈ వోటర్లే అధ్యక్షుడు అయూబ్‌ని ఇంకా జాతీయ అసెంబ్లీ సభ్యులను ఎన్నుకొన్నారు.

వి.ఎల్.డబ్ల్యు. గ్రామ సేవికల సంఘం ఎన్నికలు

(గోలకొండ పత్రిక విలేఖరి)

జోగిపేట, మే 18

జోగిపేట పంచాయతీసమితికిచెందిన వి.ఎల్.డబ్ల్యు మరియుగ్రామసేవికలు ఈమధ్య పంచాయతీ సమితి భవనంలో జిల్లా యూనియన్ ఉపాధ్యక్షులు శ్రీ వెంకటరామరెడ్డిఅధ్యక్షతన సమావేశమై ప్రస్తుత పరిస్థితులను చర్చించి అనేక విషయాలు ఆలోచించి ఈక్రింది వారిని కార్యనిర్వాహకులుగా ఏకగ్రీవముగా ఎన్నుకోవటం జరిగింది.

అధ్యక్షులు పి. శివరాములు గారు, ఉపాధ్యక్షులుఅజయ్యగారుకార్యదర్శి రాచప్పగారు, కోశాధిపతి లూథర్ గారు, సభ్యులు: మహ్మద్ సలార్, అబ్దుల్ అలీ, రహమాన్ గారు, యం.ఎ. మజీదు, శ్రీమతి రాజమణిగారలు.

ఈసమావేశంలో ప్రభుత్వ ముజారీ చేసిన లెటర్ నెం. 411, తేది 1-4-65 జి.ఓ.ను పరిశీలించి అందులో గ్రామసేవకులను నాన్ గవర్నమెంటు ఉద్యోగులుగా భావించుట అర్థంలేదని తీర్మానిస్తూ ఆంధ్రప్రదేశ్ వి.ఎల్.డబ్ల్యు., గ్రామసేవికలసంఘంఇట్టి జి.ఓ.కువ్యతిరేకముగా స్టే తెచ్చినందుకు కృతజ్ఞతలుతెలుపుతూ ప్రశంసిస్తూతీర్మానించిరి.

వియత్‌కాంగ్ గెరిల్లాలపై ద. వియత్నాం సైనికదళాల భారీ ఎత్తు దాడి

దనాంగ్, (ద. వియత్నాం) మే 18

ఉత్తరవియత్నాం సరిహద్దుకు దక్షిణముగా 20 మైళ్ళదూరాన కొండలతోనిండిన అడవుల్లోవున్న కమ్యూనిస్టు వియత్‌కాంగ్ గెరిల్లాల ముఖ్య స్థావరాలపై దక్షిణవియత్నాం సైనికదళాలు నేడు భారీఎత్తున దాడిప్రారంభించారు.

దేశంలోని ఉత్తరవిభాగానికిచెందిన సైనిక కమాండర్ బ్రిగేడియర్ జనరల్ న్యూయెన్ ఛానాధీ ఈదాడిలో 2 వేల మందివున్న రిపబ్లికనియన్‌లను అరణ్యాల్లోకి చొచ్చుకొనిపోయి దెబ్బతీయడానికి ఉపయోగిస్తున్నట్లు తెలుస్తున్నదిఉభయవియత్నాంలమధ్యవున్న సరిహద్దుదగ్గరలోని లావోషియన్ సరిహద్దునుండి, నిస్సైనికరణ ప్రాంతం నుండి ఏనుగులు సైనికులకు కావలసిన సామగ్రిని సరఫరాచేస్తున్నాయని గస్తీదళాలు చెబుతున్నాయి.

దక్షిణవియత్నాంలో ప్రభుత్వము ఆధీనంలోని స్థావరాలపై గెరిల్లాలు కూడా పెద్దఎత్తున ఎదురుదెబ్బ తీస్తున్నారని వార్తలు చేరుతున్నాయి.

ఒరిస్సా పి.సి.సి. అధ్యక్షుడు.తిరుగుబాటు దాలరుమధ్య సంభాషణలు

కాంగ్రెసును పటిష్ఠంచేసే ప్రయత్నాలు

భువనేశ్వర్, మే 18

ఒరిస్సాకాంగ్రెసుపార్టీలో వచ్చివ విభేదాలను పరిష్కరించడానికి, మంత్రివర్గ ప్రతినిధులు- కాంగ్రెసు తిరుగుబాటుదారులమధ్య సంప్రదింపులు ప్రారంభమైనాయి. ఉత్కల్ ప్రదేశ్ కాంగ్రెసుకమిటి అధ్యక్షులు శ్రీ బిజయకుమార్ పాణి నిన్న తిరుగుబాటువర్గంనాయకులు శ్రీ సురేందర్ నాథ్ పట్నాయక్, శ్రీ జనమాలి పట్నాయక్‌తో ఒప్పందం తీసుకరావడానికి సంభాషణలు జరిపారు.

రాష్ట్రంలోని కాంగ్రెసుపార్టీలో ఐక్యతను పునరుద్ధరించడానికి పార్టి సిద్ధాంతాల ఆధారంగా పార్టీలోని వివిధవర్గాలమధ్య సంభాషణలు జరపడం మంచిదని ఇతకితం డా॥ హరేకృష్ణ మెహతాబ్, మాజీ ముఖ్యమంత్రి శ్రీ బిజూపట్నాయక్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పాణిని కోరారు. ఆ కోరిక ఆధారంగానే శ్రీ పాణి సంభాషణలు ప్రారంభించారు. కాని సంభాషణల ఫలితాలు ఏమిటో వారు ప్రస్తుతం చెప్పడానికి నిరాకరిస్తున్నారు.

ఈ సంభాషణలు ఇంకా ప్రాథమిక దశలోనే వున్నాయని శ్రీ సురేందర్ నాథ్ పట్నాయక్ మాత్రం అన్నారు.

ముస్లింలీగ్‌ను రాష్ట్ర పార్టీగా గుర్తించే సమస్య

ఎలక్షను కమిషన్ పరిశీలన

న్యూఢిల్లీ, మే 18

రాష్ట్రపార్టీగా కేరళలో ముస్లింలీగ్

శ్రీ గౌతులచ్చన్నపై కాంగ్రెస్ వాదుల దౌర్జన్య చర్యలు?

—స్వతంత్ర పార్టీ నిరసన—

హైదరాబాదు, మే 17

శ్రీకాకుళం జిల్లా సోంపేట, తాలూకాలోని మందస గ్రామంలో కొందరు కాంగ్రెస్ రౌడీలు స్వతంత్ర పార్టీ అధ్యక్షుడు శ్రీ గౌతులచ్చన్న పైనా, ఆయన అనుయాయుల పైనా యీనెల 14వ తేదీన జరిపిన దౌర్జన్య చర్యలను నగర స్వతంత్రపార్టీ కార్యవర్గం తీవ్రంగా ఖండించింది.

నిన్న రంగాభవన్‌లో జరిగిన యీ సమావేశానికి డాక్టర్ పాచ్. ఆర్. నారంగ్ అధ్యక్షత వహించారు. ఆచార్యరంగా ప్రధాన అతిథిగా సభకు విజయవాడ వారు.

కాంగ్రెస్ రౌడీలు సభను భగ్నం చేసి, పార్టీ జీపును ధ్వంసంచేసి, మారణాయుధాలతో ప్రదర్శనలు చేశారని యీతీర్మానంలో పేర్కొన్నారు.

ప్రజాస్వామ్యానికి సమాదరం కలిగి, చేతలాంటి కాంగ్రెస్ గుండా చర్యలను ఖండించి, ప్రభుత్వం వెంటనే వారిపై చర్యతీసుకోవాలని కోరారు.

స్థానిక పోలీసులకు, శ్రీకాకుళం జిల్లా కాంగ్రెస్ నాయకులకు ఇలాంటి దౌర్జన్యాలను అరికట్టాలని ప్రభుత్వం సలహా యివ్వవలసిందిగా వారు కోరారు.

అయూబ్ ఖాన్ చైనా తొత్తుగా వ్యవహరించకుండా స్వతంత్ర విధానాన్ని అనుసరించాలని మరో తీర్మానంలో కోరారు. ప్రభుత్వం 1962 లో మాదిరిగా తప్పుడువిధానాలను అనుసరించి దేశానికి, సైన్యానికి అపకారం చేయకుండా స్వతంత్రపార్టీసూచించిన విధానాలను అనుసరించాలని కూడా వీరు కోరారు.

జంట నగరాలు

జంటనగరాలలో నీటిసప్లయి, వీధి దీపాలు, రోడ్లు మొదలైనవి సరిగా లేవనీ, మునిసిపాలిటీ అనుసరిస్తున్న విధానాలు సక్రమంగా లేవనీ వీరమరో తీర్మానంలో అన్నారు.

ప్రియులు ఐ.ఎల్.ఎన్. శాస్త్రి, టి.బి.రావు, పి.ఎ. చౌదరి, జాగర్ల మూడి చంద్రమౌళి, పాండురంగారావు, బర్నవాస్ శాస్త్రి మున్నగు వారు హాజరైనారు శ్రీ తేజ్‌కరణ్ వందనసమర్పణ చేశారు.

అంతర్జాతీయ టెలికమ్యూనికేషన్ స్మారకార్థం ప్రత్యేక స్టాంపు

బొంబాయి, మే 17

అంతర్జాతీయ టెలికమ్యూనికేషన్ యూనియన్ స్మారకార్థం నేడు యిక్కడి జనరల్ పోస్టాఫీసులో 15 పైసల ప్రత్యేక స్టాంపు విడుదల, ఫోల్డర్లు అమ్మకానికి విడుదల చేశారు.

ఈ స్టాంపును భారత రక్షణ ప్రెస్ తయారుచేసింది. దేశం మొత్తానా అమ్మకానికి 23 లక్షల స్టాంపులను ముద్రించారు.

1869 నుండి భారతదేశం అంతర్జాతీయ టెలికమ్యూనికేషన్ యూనియన్‌కి సభ్యురాలు, ఈ యూనియన్‌లోని సాంకేతిక అధ్యయన సంస్థలలోకి కూడా భారత ప్రతినిధులను పంపినది.

ఎలక్ట్రో పోర్సిలిన్ కంపెనీ నమోదు

కోటి రూపాయలు పెట్టుబడి ధనంతో

హైదరాబాద్, మే 17

క్రిందటి ఏప్రిల్ నెలలో కోటిరూపాయలు అనుమతించిన పెట్టుబడిధనంతో ఎలెక్ట్రోపోర్సిలిన్ లిమిటెడ్ అన్న పబ్లిక్ కంపెనీ ఒకటి నమోదయింది. మొత్తం 80 లక్షల రూపాయలు అనుమతించిన పెట్టుబడిధనంతో ఇ లో ఆరు ప్రైవేట్ కంపెనీలు రిజిస్టరైనాయి. ఒక ప్రైవేట్ కంపెనీ రద్దు అయింది. పని చేయనందున మరో ప్రైవేట్ కంపెనీ పేరును రిజిస్టర్ నుంచి కొట్టేశారు. "బ్రైవాడ్‌బోర్డు కంపెనీ లిమిటెడ్" అన్న పబ్లిక్ కంపెనీ ఒకటి రద్దయింది.

అదేనెలలో ఆదాయ వ్యయాల ఖర్చుల పట్టికను తాళులు వేసినందుకూ, న్యాయస్థానం ఉత్తరవులను పాటించనందుకూ రెండు ఫిర్యాదులను న్యాయస్థానంలో కాళులు చేయటం జరిగింది. చట్టంప్రకారం పంపవలసిన రిటర్నులను కాళులు చేయనందుకు నాలుగు కంపెనీలమీద, వాటి డైరెక్టర్లు లేదా లిక్విడేటర్లమీదా కాళులుచేయబడిన కేసులు విషయంలో న్యాయస్థానం తీర్పులు యిచ్చింది. ఆ కేసులలో మొత్తము రు. 866 జుల్మానా విధించారు.

మగువలేని మగవాని జీవితం

పశ్చిమజర్మనీ బ్రహ్మచారుల అవస్థలు

మ్యూనిచ్, మే 18

"సుఖవంతోషాలతో జీవించటానికి ప్రతి మనిషీ విధిగా వివాహము చేసికోవాలా?" అనే ప్రశ్నకు పశ్చిమ జర్మనీలో వివిధమైన మార్గాల ద్వారా సమాధానాలను రాబట్టుకోవటము జరిగింది. పశ్చిమ జర్మనీలో ప్రచురించిన ఒక ప్రశ్నావళి కింద ఉన్న రెండువేల ప్రశ్నలలో ఇదీ ఒకటి. సమాజంలోని వ్యక్తులలో కొన్ని సమస్యలను గురించి ఎలాంటి అభిప్రాయాలున్నాయో తెలిసికొనేందుకే ఈ పథకాన్ని ప్రయోగించినారు.

ఈ ప్రశ్నకు జవాబు చెప్పవలసిన పశ్చిమ జర్మనీవాసులు యీ సమస్యను అంత తేలికగా తీసిపారేయలేదు. అక్కడి సాంఘిక సంస్థ ఒకటి ఇదే అంశము గురించి 1949 నుంచి పరిశోధన సాగిస్తూ వచ్చింది. లోగడ-అంటే గత సంవత్సరములో-జరిపిన ఈ పరిశోధనా ఫలితాలు చాలా మందిని చకితుల్ని చేశాయి. పశ్చిమ జర్మనీలోని 55 శాతము మగవారు వివాహాలకు సుముఖులు జీవితాన్ని ఆనంద దాయకము చేసికొనేందుకే తాము వివాహాలను చేసికొంటున్నామని వీరంతా అన్నారు. కాని ఈసంవత్సరము జరిగిన పరిశోధనలో సుఖ సౌఖ్యాలకోసమే పెళ్ళిళ్లు చేసికొనే మగవారు 49 శాతం మాత్రమే కనిపిస్తారు.

ఇదే ప్రశ్నను పశ్చిమ జర్మనీలోని స్త్రీలనుకూడా అడగటము జరిగింది. ప్రతి నూరుమందిలో 46 మంది మగువలు చెప్పిన సమాధానాలు ఆశ్చర్యకరముగా ఉన్నాయి. సుఖ సౌఖ్యాలతో జీవితాన్ని గడపటానికి వివాహం ఒక్కటే మార్గముకాదని ఈ 46 మంది ఘంటాపథముగా చెప్పారు మరో 40 మంది యీ ప్రశ్నకు సమాధానమిస్తూ, వివాహానికీ, సుఖవంతమైన జీవితానికీ అవినాభావ సంబంధము ఉన్నదని అన్నారు. మిగిలిన వారందరూ ఎలాంటి అభిప్రాయాన్ని చెప్పలేనివారన్నమాట. సరియైన మగవాని కోసం వీరు ఎదురు చూస్తున్నారేమో!

కేవలము పైసమాధానాలతోనే పశ్చిమ జర్మనీ మనస్తత్వశాస్త్రవేత్తలు తృప్తిపడ్డట్లు కనిపించరు. దీని మీద మరికొన్ని వివరాలనుకూడా సేకరించటము ప్రారంభించారు ఈ వివరాల ప్రకారము, ప్రతి నూరుమంది పెద్దవారిలో 68 మంది వివాహితులు, 25 మంది అవివాహితులు, మిగిలిన వారు వారి వారి జీవిత భాగస్వాములను పోగొట్టుకొన్నవారయి ఉండాలిలేదా విడాకులు ఇచ్చుకొన్న వారయినా ఉండాలి. పైగా యౌవనము చిగురించి చిగురించకముందే వివాహము చేసికొనేవారి సంఖ్య లోగడకన్నా ఎక్కువయింది. 1910లో ప్రతి నూరుమందిలో 18 మంది జీవితాంతము అవివాహితులయి ఉండేవారు. ఈనాడు ఆసంఖ్య మూడునర్లకు దిగజారింది. చాలామంది బ్రహ్మచారులు "వివాహము" అనే శిక్షకు గురికాకుండా ఉండాలనేతప్పుకొని తిరుగుతున్నారు కూడా!

ఏమయినా, మొత్తము మీద, ఈనాడు పశ్చిమజర్మనీలో ఏకాంతవాసం చేసే మగవారు 30 లక్షల మంది ఉన్నారు. బ్రహ్మచారుల కోసం ఈమధ్యనే సదస్సు ఒకటి ఇక్కడ జరిగింది. తాము ఇంతకాలముగా ఎందుకు వివాహము చేసికోలేదు, వీరంతా ఈ సదస్సులో పూసగుచ్చినట్లు చెప్పారు. వివాహమువలన తమ నిర్ణయాలే పూర్తిగా అమలు జరిగే అవకాశము పోతుందని కొందరూ ఇద్దరి బరువు బాధ్యతలు మోయలేక మరి కొందరు ఇంతకాలమునుంచి వివాహాలు చేసికోలేదట. మరోవైపు ప్రశంసనీయమైన అశయాలుకూడా ఉన్నాయి. కొందరు ప్రియురాలి సాంగత్యములేక బ్రహ్మచారుగానే ఉండిపోయారు. కొందరికి బాధ్యతలున్నాయి, మరికొందరికి తీరిక లేదు. పశ్చిమ జర్మనీలో బ్రహ్మచారులకు కూడా ఇవే సమస్యలు వీరుదాటాలి. 90 లక్షలమంది ఉన్నారు.

మొత్తము మీద మగవాడులేని మగువ జీవితమూ, మగువలేని మగవాని జీవయాత్ర ఎంతవరకు సమంజసమో, సాధ్యమో చెప్పగలిగేది ఎవరికి? వారు మాత్రమే! (యు.పి.ఎస్)



రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కాసుబ్రహ్మానందరెడ్డి ఇటీవల ఖమ్మంజిల్లాలో పర్యటించినప్పటిదృశ్యాలు: పైభాగం (1) లోకారం ప్రాజెక్టు శంఖుస్థాపన, (2) మధిరలో బహిరంగసభలో ప్రసంగించేందుకు ఊరేగింపుతో వెళ్ళుతున్నదృశ్యం. దిగువ (1) ఖమ్మం కళాశాల భవనాలకు శంకుస్థాపన, (2) కొత్త గూడెం ధర్మవిద్యుచ్ఛక్తి కేంద్రస్థలం తనిఖీ.

ఉపాధ్యాయుల వృత్తి అర్హతల పెంపుదల, పత్రిపత్తులు

ఎజ్యుకేషన్ కమిషన్‌కు రాష్ట్రోపాధ్యాయ సంఘము అందచేసిన అంశాలు

సమగ్రమైన, సౌష్టవమైన జాతీయ విద్యా విధానమును సూచించటకు అట్టి విధాన విజయమున కవసరమైన ఉన్నత శ్రేణి ఉపాధ్యాయుల అవశ్యకతను గుర్తించి, అధ్యాపకుల ఆర్థిక, సాంఘిక ప్రతిపత్తులలో సముచిత మార్పులను సిఫారసు చేయ ప్రధాన లక్ష్యములతో కేంద్రప్రభుత్వ డాక్టరు కొఠారి అధ్యక్షతను ఎజ్యుకేషన్ కమిషను"ను యిటీవల నియమించినది. జాతీయ విద్యారంగములో ఉపాధ్యాయుల స్థానమునకు సంబంధించిన అంశాలకు ప్రత్యుత్తరముగా ఆంధ్రప్రదేశ్ స్టేట్ టీచర్స్ యూనియన్ ఎజ్యుకేషన్ కమిషనుకి కింది అభిప్రాయములను సంఘము పక్షమున అందచేసినది.

విద్యాప్రమాణాలు

విద్య విస్తృతముతోబాటు విద్యాస్థాయిని కూడా మెరుగుపరచుటకట్లు నాలుగవపంచవర్ష ప్రణాళికలో కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు నిర్దిష్టవర్షాలు తీసికొనలేకపోతున్నవి ఉత్తమబోధనాప్రమాణాలకు ఉత్తమ స్థాయి బోధనకూడా అవసరం"అనే సత్యాన్ని 1968లో జరిగిన "వరల్డు కాన్ఫెడరేషన్ ఆఫ్ ఆర్గనైజేషన్స్ ఆఫ్ ది టీచింగ్ ప్రొఫెషన్స్" ఉద్ఘాటించి ది. ఉపాధ్యాయ వృత్తిలో ఎక్కువ అర్హత, సమర్థతలు కల వ్యక్తులను ఎన్నుకోవడం, పరిపక్వమైన వృత్తిశిక్షణావిధము అవసరమని సమాఖ్యస్పష్టంచేసింది. ప్రాథమిక, సెకండరీస్థాయిలలో వృత్తిశిక్షణ వివిధ దశలుగా గుర్తించాలి కాని వేర్వేరుగ కాదు. 1966 అక్టోబరులో నూఢిల్లీలో జరిగిన ప్రాథమిక ఉపాధ్యాయుల శిక్షణకు సంబంధించిన "నేషనల్ సెమినార్" వృత్తిలోనికి ప్రవేశించు ప్రాథమికోపాధ్యాయులకు కనీసము 65-68 నాటికయినా కనీస విద్యార్హత మెట్రికులేషన్ ఉండాలని సిఫారసు చేసింది. రాష్ట్రోపాధ్యాయ సంఘము యీ సిఫారసుతో ఏకీభవిస్తూ ఎలిమెంటరి గ్రేడు టెయినింగ్‌ను సత్వరరద్దు చేయుటకు సుముఖత వెలిబుచ్చినది. అయితే వెనుకబడిన ప్రాంతాలలో అర్హులయినవారులభ్యం కాదనే వాదన కూడ ఉన్నది. దీనికి పరిష్కారము అట్టి ప్రాంతాలలో పని చేయు ఉపాధ్యాయులకు అదనపుసౌకర్యాలు, హెచ్చువేతనాలు, అదనపు ఇంక్రిమెంట్లు మొదలయినవి యివ్వడము ఎంత వెనుకబడిన ప్రాంతమైతే అంత హెచ్చు యోగ్యతలుగల అధ్యాపకుల నియామకం అవసరం. అట్టి వారు తమ దృక్పటిమ, సమర్థతలు ప్రదర్శించి వెనుకబడిన తనాన్ని తొలగింపగలరు.

ప్రతిభావంతులయిన అధ్యాపకులు ఉద్యోగావకాశముల కొరకు దొరికిన ఉపాధ్యాయునుగ వృత్తి యందు చొప్పించడం విద్యా ప్రగతికి హానికరమని యూనియన్ కమిషన్‌కు స్పష్టీకరించింది. అత్యధికంగా పెరుగుచున్న స్కూలు ఫయినల్ పరీక్షనిచ్చు విద్యార్థుల సంఖ్య దృష్ట్యా ఉన్నత విద్యాయోగ్యతలు కలవారిని ఆకర్షించేటట్లు వృత్తి పరిస్థితులుండాలి. తక్కిన వారిని యితర వృత్తులవైపు మరలించాలి.

రెండుసంవత్సరాలు శిక్షణాలయము నందును, ఒకసంవత్సరము పాఠశాలలో ప్రొబేషనరుగ పనిచేసిన అనంతరము జరిగిన పరీక్షలద్వారా ఉపాధ్యాయుని అర్హతను నిర్ణయించాలి. సాధారణ పాఠ్యవిషయాలు, విద్యాసూత్రములు, శిక్షణ మానసికశాస్త్రము, తరగతి నిర్వహణ, పాఠశాల వ్యవస్థీకరణ, పాఠశాల సమాజములమధ్య సంబంధాలు బోధనాపద్ధతులు, ప్రాక్టికల్ పని, బోధనోపకరణములు సిద్ధము చేసికొనుట, ప్రాజెక్టుల నిర్వహణ, చేతిపనులబోధన, సహప్రణాళికా కార్యకలాపములయందు శిక్షణ, కమ్యూనిటీ సేవయందు శ్రేయినింగు, మూర్తిత్వాభివృద్ధి, వైఖరులు విలువలనిర్మాణము, వృత్తినియమావళి పాటి పులకులోడు 'నాయకత్వం నదు శిక్షణ' ప్రత్యేకంగా నివ్వవలెనని ఉపాధ్యాయసంఘం సూచనచేసింది. శిక్షణ పాఠశాలలలో శిక్షణ కేవలము యాంత్రికంగాఉండక స్వేచ్ఛావాతావరణంలో వాస్తవిక పరిస్థితులననుసరించి సజీవముగా ఉండాలని పరిశోధనా వాతావరణాన్ని ప్రోత్సహించాలని ఉద్ఘాటించింది.

బోధక బృందము

ప్రయివేటు ఉపాధ్యాయ శిక్షణాలయములలో బోధకులు శిక్షకుల నిష్పత్తి 1:15 ఉండాలని కరాచీలో జరిగిన ఆసియా దేశాల ప్రతినిధుల సమావేశం సిఫారసు చేసింది ప్రత్యేక విషయాలలో శిక్షణ పొందిన పట్టభద్రులకు సెకండరీ స్కూల్ ఉపాధ్యాయిని వేతనముకన్న అదనముగా 20 నుండి 25 శాతము ఉండాలని యూనియన్ అభిప్రాయపడింది.

తృతీయసంచవర్ష ప్రణాళికాంతమునకు, దేశములోని ప్రాథమిక, మాధ్యమిక పాఠశాలలలో సుమారు నాలుగులక్షలు శిక్షణ పొందని ఉపాధ్యాయులుండవచ్చునని అంచనా వేయబడింది. ఎలిమెంటరి టీచర్ ట్రెయినింగువైని "స్టడి గ్రూప్" 35ఏండ్లులోపుండి 5 సంవత్సరముం కన్న తక్కువ అనుభవము ఉన్నవారికి పూర్తిశిక్షణ నివ్వాలనే సూచనతో యూనియన్ ఏకీభవించింది. అయితే "కరస్పాండెన్స్ కోర్సుల"ల ద్వారా ట్రెయినింగు ప్రయోజనకరం కాదు అని హెచ్చరించింది.

ఇన్‌సర్వీస్ ట్రెయినింగ్

ఉపాధ్యాయుడు త్వరితగతిని అభివృద్ధిచెందుచున్న ఆధునిక వైజ్ఞానికాంశములతో నిరంతరం సువరిచయము కలిగియుండుటకు ప్రతి పది యేండ్ల సర్వీసునొకపర్యాయము మూడునెలల "రీఫ్రెషికేషన్ కోర్సు" ప్రతి ఉపాధ్యాయ శిక్షణాలయములో ఏర్పాటు చేయుట యుక్తముగా నుండగలదని యూనియన్ భావించింది. ఉపాధ్యాయ సంఘము యీ కార్యక్రమములో మిక్కిలి సహకరించు సంస్థలుగ పాఠశాల విద్యాశాఖ, స్టేట్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ ఎజ్యుకేషన్" పాఠ్యపాఠిపదికి, ప్రయోగాత్మక పరిశోధ

(వాలుగవ పేజీ చూడుడు.)

"కృష్ణ శ్రీ"

కరెస్పాండెన్స్ కోర్సులు వృత్తి శిక్షణ స్కూలుపైనల్ వరకు సాధారణ విద్య సమన్వయపరచు ప్రత్యేక పాఠశాలలను కొన్ని కేంద్రాలలో యేర్పాటుచేసి 1970 నాటికి కనీస అర్హతలు పొందేటట్లు నిర్బంధించాలని సంఘం సూచించింది. ఏకారణంచేత నైనా పరీక్షలలో విఫలులైతే ఉద్యోగములుండి తొలగించరాదు. ప్రాథమిక వారి సుఖసౌఖ్యపరుచుటకు కొన్ని ఇంక్రిమెంట్లు నిచ్చుట సమంజసముగ నుండగలదు. ట్రెయినింగు పొందిన వారు దొరకడంలేదనే కారణముతో ఖాళీలు అట్లేఉంచరాదు ట్రెయినింగ్ పొందనివారైనను ఉత్తమశ్రేణిలో విద్యార్హతలు పొందియున్నవారిని ఎన్నుకొని రెండుసంవత్సరములలోపల ప్రభుత్వఖర్చుతో శిక్షణ సౌకర్యమిచ్చుట ఉచితంగ ఉండగలదని రాష్ట్రసంఘము భావించుచున్నది. స్కూలు ఫైనలు పరీక్షలో కనీసం 50 శాతము మార్కులువచ్చినవారినే యికముందు ఉపాధ్యాయులుగ నియమించాలి. ట్రెయినింగుపొందిన వారందరు నియామకమునకు సమానముగానే పరిగణించాలి వృత్తిశిక్షణలైనవారు విస్తృత జ్ఞానము, సామాజికదృక్పథం, పిల్లల పట్ల ప్రేమ, వృత్తిపట్ల గౌరవమున్నవారేఅని సంఘము వక్కాణించింది. ప్రతి అధ్యాపకుడు అధ్యాపక సంఘములో సభ్యుడుగ ప్రవేశించునట్లు చూడవలెను.

ప్రీ సర్వీస్ ట్రెయినింగు

ఉపాధ్యాయ వృత్తికి శిక్షణ, సాంఘిక విప్లవమును పాటించునదిగాఉండవలెను, ఆధునిక వైజ్ఞానిక వివయములతో పరిచయము, పాఠశాలయందలి బహుళముఖ సమస్యలను పరిష్కరించు ప్రజ్ఞ, సహప్రణాళికా కార్యకలాపాలయందు సమగ్రశిక్షణకు దోహదమిచ్చునదిగా 'ప్రీసర్వీస్' శిక్షణా కార్యక్రమము రూపొందించవలెను. శిక్షణ కాలము మూడుసంవత్సరాలు ఉండాలి. అందు

ఉపాధ్యక్షులుగా శ్రీ ప్రభాకరరావు డా॥ ఎస్. భగవాన్, సోధి గార్డ్ సింగ్ ఎం. ఎస్. మొహంతి, వి.ఎస్. శాల్ ను నియమించాడు.

గౌరవ కార్యదర్శిగా దివాన్ ప్రకాష్ చంద్, సంయుక్త కార్యదర్శిగా అజిత్ సింగులను, కోశాధికారిగా శ్రీ కె. సి. గిరిని నియమించారు.

జాతీయ ప్రభుత్వాలను కూలద్రోయడానికి పెకింగ్ పన్నాగాలు

న్యూఢిల్లీ, మే 18

కేమరూన్‌లో చట్టబద్ధంగా పర్యడిన ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని కూలద్రోయాలని విప్లవ వాదులు పెకింగ్ సహాయంతో తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారని అక్కడ నుంచి వెలువడుతున్న వార్తలను బట్టి తెలుస్తున్నది.

ఇటీవల పెకింగ్ రేడియో ప్రసారం చేసిన ఒక ప్రసంగంలో విప్లవ, సంగామాలను గురించి చైనా పెద్దల రచనలు మహోదాత్తమైనవని ప్రశంసిస్తూ కేమరూన్‌ను గురించి కూడా ప్రస్తావించడం జరిగింది. ప్రస్తుతం ఈ దేశంలో "జాతీయ విమోచనోద్యమం" ముమ్మరంగా కొనసాగుతున్నదనీ, మావో రచనల సంపుటాలు అనేకం తమకు రహస్యంగా అందినందుకు ఈ దేశంలో విప్లవ వాదులు ఆనందోత్సాహాలు ప్రకటిస్తున్నారనీ ఈ ప్రసంగంలో వెల్లడి చేయబడి ది. దీన్నిబట్టి కేమరూన్‌లో ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి చైనీయులు రహస్యంగా ప్రయత్నాలు చేస్తున్నారని స్పష్టం అవుతోంది.

చైనా ప్రధాని చౌ-ఎన్-లే ఇటీవల ఆఫ్రికా దేశాల పర్యటనానంతరం మొత్తం ఆఫ్రికా ఖండం ఆ తతిలోనూ విప్లవం రావడానికి అనుకూలమైన పరిస్థితులు ఉన్నాయని అన్నారు. అయిన ఇలా అన్నందుకు అనేక స్వతంత్ర ఆఫ్రికా రాజ్యాలు నిరసన తెలియజేశాయి. అయినా చైనా నాయకులు ఇప్పటికీ ఆఫ్రికా, ఆసియా, లాటిన్, అమెరికా దేశాలలో విప్లవం రావడానికి చాలా అనుకూలమైన పరిస్థితి ఏర్పడి దంటూ పాత పాటే పాడుతున్నారు. వారు ఇలా దుష్ప్రచారం చెయ్యడానికి కారణం లేకపోలేదు. కొత్తగా స్వాతంత్ర్యం సంపాదించిన అనేక ఆఫ్రికా రాజ్యాలపట్ల చైనా ప్రధాని చౌ-ఎన్‌లేకు ద్వేషం. చైనా వారి పద్ధతిలో "ప్రజాస్వామ్య విప్లవం" రాలేదు కనుక ఇక్కడి ప్రభుత్వాలు జాతీయ ప్రభుత్వాలు కావని పెకింగ్ పెద్దల అభిప్రాయం.

ఈ దేశాలలో చైనీయులు ప్రస్తుతం అక్కడ స్థిరపడిన ప్రభుత్వాలను కూలద్రోయడానికి విదోహ చర్యలు జరుపుతున్నారనీ. మరొక వంక పెద్ద ఎత్తున సహాయం అంద చెయ్యగలమంటూ ఆయా ప్రభుత్వాల మైత్రి సంపాదించేందుకు పెకింగ్ ప్రయత్నిస్తున్నదనీ తెలియవస్తున్నది.

ఈ దేశాలలో చైనా ముందు ఏదో విధంగా మైత్రి సంపాదించి, దౌత్య సంబంధాలు నెలకొల్పి. ఇక ఆపైనుంచి అక్కడి జాతీయ ప్రభుత్వాలను కూలద్రోయడానికి ప్రయత్నాలు ప్రారంభించడం పరిపాటి అయ్యింది. ఆ దేశాలలో "విప్లవం" తీసుకొనిరావడానికి ప్రభుత్వ అధికారులకు లంచాలు ఇవ్వడం, ఏదో రహస్యాలు బయటపెడతామని బెదిరించి వారిని వశపరచుకోవడం అక్కడి జాతీయ ప్రభుత్వాలను తీవ్రంగా విమర్శిస్తూ పెద్ద ఎత్తున దుష్ప్రచారం సాగిచడం ఆ దేశాలలో పెకింగ్‌కు విశ్వాస పాత్రులైన వారిని కొందరిని ఎన్నుకొని వారికి గెరిల్లా యుద్ధ తంత్రంలో శిక్షణ ఇవ్వడం జరుగుతున్నాయి.

కొత్తగా స్వాతంత్ర్యం సంపాదించిన ఆసియా, ఆఫ్రికా దేశాలలో చైనా పన్నుతున్న దుష్ట పన్నాగాలు క్రమంగా బయట పడుతున్నాయి. చైనా నాయకులు తరచు ఆఫ్రికా రాజ్యాలలో ఎందుకు పర్యటించి వస్తున్నారో, ఈ దేశాలలో చైనా దౌత్య కార్యాలయాలు ఇంత పెద్ద ఎత్తున ఎందుకు ఏర్పాటు చెయ్యడం జరుగుతున్నదో ప్రపంచానికి ఇప్పుడు బాగా అవగతం అవుతోంది.

మా ఆవిడఏది?

లెనిన్‌గ్రాడ్, మే 18

నిన్న లెనిన్ గ్రాడ్ పట్టణాన్ని చూడటానికి బయలుదేరినభారత ప్రధాని వెనక్కుతిరిగి చూచే సరికి వారిసతీమణికన్పించలేదు ప్రక్కనేవున్నా సోవియట్ ప్రధాని కోసిగిన్ వెంటనే అందుకొని "ముందు నా భార్య ఎక్కడవుందో తెలుసుకొంటే మీ భార్య అక్కడే వుంటుంది"అని చలోక్తిగా అన్నారు.

విషయమేమంటే ఈ పర్యటన ప్రారంభమైనప్పటి నుంచి ఇరువురి భార్యలు ఒకరిని విడచి మరొకరు ఉండటం జరుగలేదు.

పారిశ్రామికకార్మికులకు జాతీయ బహుమతులు

న్యూఢిల్లీ, మే 18

పారిశ్రామిక కార్మికులు చేసే ముఖ్య సూచనలకు జాతీయ బహుమతులిచ్చేపథకాన్ని కేంద్రకార్మిక ఉద్యోగ మంత్రిత్వశాఖ ఏర్పాటు చేసినట్లు తెలుస్తున్నది.

అధికోత్పత్తి, పొదుపు, సామర్థ్యము మొదలైన వాటిలో యీ సూచనలు చేయవచ్చు.

శ్రీ మహీర్ జాతీయ బహుమతి పథకం అని దానికి పేరు.

ఫ్యాక్టరీలకు, గనులకు, తోటలకు, రేవులకు మొదలైనవాటికి యిది వర్తిస్తుంది.

మొదటి తరగతిలో ఒక్కొక్కటి 2వేల రూపాయల విలువగల 5బహుమతులు, 2వ తరగతిలో వెయ్యి రూపాయల విలువగల 10బహుమతులు 3వ తరగతిలో 500 విలువగల 20 బహుమతులు వుంటాయి.

కచ్ ప్రాంతంలో ప్రజల అప్రమత్తత

గుజరాత్ ముఖ్యమంత్రి మెహతా పర్యటనానుభవం

అహమదాబాద్, మే 18

కచ్ ప్రాంతములో రెండు దినాలు పర్యటించి వచ్చిన గుజరాతు ముఖ్యమంత్రి శ్రీ బల్వంత రాయ్ మెహతా ఇక్కడ రెండు సభలలో మాట్లాడుతూ సరిహద్దులో ప్రజలు చాలా హుషారుగా వున్నారని, ఎటువంటి త్యాగానికయినా సంసిద్ధంగా ఉన్నటు చెప్పారు.

సైనికుల కోసము ఎనిమిది వేల రూపాయలు విరాళాలు కూడా ప్రజలుఇచ్చారని చెప్పారు.

విద్యా కమీషన్ కాశ్మీర్ పర్యటన

శ్రీనగర్, మే 18

జమ్మూ-కాశ్మీరు రాష్ట్రంలో పర్యటించేందుకు 15మంది సభ్యుల విద్యా కమీషను మే 24నాడు వస్తారు ఈ కమీషనుకు శ్రీ డి. కఠారి అధ్యక్షులు.

కాశ్మీరులో వున్నపుడు వారు పత్రికలనూ ప్రజలను, ఉపాధ్యాయ ప్రతినిధులను సంప్రదిస్తారు.

రాజస్థాన్‌లోసంస్కృత విశ్వవిద్యాలయం

జైపూరు, మే 18

రాజస్థానులో సంస్కృత విశ్వవిద్యాలయం యేపద్ధతుల్లో స్థాపించాలో సూచిస్తూ రాజస్థాను ప్రభుత్వం ఏర్పాటుచేసిన ఒక కమిటీ ఒక నివేదిక సమర్పించింది.

ఈవిశ్వవిద్యాలయంలో మూడు విభాగాలుండాలని, గవర్నరుఛాన్సెలరుగా, వైస్‌ఛాన్సలరు విద్యా, పరిపాలనాధికారిగా వుండాలని, ఈ విశ్వవిద్యాలయం ఎక్కడఏర్పాటు చేయాలో ప్రభుత్వమే నిర్ణయించాలని సూచించింది.

త్రిపురా రాష్ట్ర గ్రామంపై పాకిస్తాన్ సైనికుల కాల్పులు

అగర్తలా, మే 18

త్రిపురా రాష్ట్రంలోని బెలోనియా గ్రామంలో వరద నివారణ కార్యక్రమంలో నిమగ్నులైవున్న భారతీయ కార్మికులపై తూర్పు పాకిస్తాన్ రైఫిల్ దళం కాల్పులు సాగించాయి. జననష్టంలేదు. తూర్పు పాకిస్తాన్ ప్రభుత్వానికి త్రిపురా ప్రభుత్వ నిరసన తెలియపరిచింది.

బెలోనియాకు ఎదురుగా అయర్‌పూర్ సబ్‌డివిజనులో జాలియా ప్రాంతంలో తీవ్రంగా సైన్యాన్ని పాకిస్తాను కేంద్రీకరించిందనివార్త.

శాసనసభ ఓటరుల జాబితా సవరణ కార్యక్రమం

హైదరాబాదు, మే 17

మన రాష్ట్రంలో 1965 సం. సంబంధించిన శాసనసభ ఓటరుల జాబితా వార్షిక సవరణ కార్యక్రమం 1965 ఏప్రిల్ 22 వ తేదీ నుండి ప్రారంభించబడినది. 1950 వ సం. ప్రజాప్రతినిధుల చట్టంలోని 16 వ సెక్షన్ క్రింద అనర్హులుగా నిర్ణయించబడకుండా ఉండి 1965 జనవరి 1 వ తేదీనాటికి 21 సంవత్సరాలకు తక్కువగాని వయస్సు గలిగిఉండి, సాధారణంగా ఆ నియోజకవర్గంలో నివసించే వ్యక్తులందరు యీ సంవత్సరంలో ఆయా నియోజకవర్గాలలోని శాసనసభ ఓటరులజాబితాలలో తమ పేర్లను నమోదు చేయించుకోవచ్చు. ఒక స్థలంలో తన యాజమాన్యంలోగానీ అధీనంలోగానీ నివాసగృహం ఉన్నంత మాత్రంచేతనే ఓటరుల జాబితాలో పేరు నమోదుకుహక్కు ఉండదు. జాబితాలో తనపేరు నమోదు చేయించుకునే ప్రాంతంలో సాధారణంగా అతను నివసిస్తూ ఉండాలి.

ప్రతి జిల్లాలోని సెలక్టు చేయబడిన కొన్ని శాసనసభ నియోజకవర్గాలలో తీవ్రంగాను, మిగతా నియోజకవర్గాలలో సంగ్రహంగాను యీ సవరణ కార్యక్రమాన్ని కొనసాగించబడుతుంది. తీవ్రతర సవరణలను సాగించే నియోజకవర్గాలలో ప్రత్యేకంగా నియమించబడిన ఎన్యూమరేటరులు ఇంటింటికి వెళ్ళి విచారణచేసి యీ ఓటరుల జాబితాలను తయారు చేస్తారు.

తీవ్రతర సవరణలు

1965 వ సంవత్సరంలో తీవ్రతర సవరణల నిమిత్తం సెలక్టు చేయబడిన శాసనసభ నియోజకవర్గాల పేర్లు దిగువ ఇవ్వబడినవి.

శ్రీకాకుళం : బ్రాహ్మణతర్ల, కొత్తూరు, నాగూరు, పాచిపెంట, బాలాజీపేట, నగరికటకం, షేర్ మహమ్మదుపూరు, పొందూరు నియోజకవర్గాలు. విశాఖపట్నం : లోగాపురం, రామతీర్థం, గజపతి నగరం, రెవిడి, పార్వతి బొడ్డం, పాయకరావుపేట, గోలుగొండ, చింతపల్లి (గూడెం) నియోజకవర్గాలు. తూర్పుగోదావరి : ఎల్లవరం, కోరుకొండ, జగ్గంపేట, ప్రత్తిపాడు, కరప, పామర్రు, దెయ్యేరు, అల్లవరం, నగరం కొత్తపేట నియోజకవర్గాలు. పశ్చిమగోదావరి : అచంట, అత్తిలి, పెంటపాడు, గోపాలపురం, పోలవరం, చింతలపూడి, దెందులూరు, ఉండి, నియోజకవర్గాలు. కృష్ణ : కైకలూరు, మదినేపల్లి, గన్నవరం, కంకిపాడు, నందిగామ, ఉయ్యూరు, మల్లేశ్వరం, నియోజకవర్గాలు. గుంటూరు : కూచినపూడి, వేమూరు, దుగ్గిరాల, పరుచూరు, పెద్దకాకాని, పెద్దకురిపాడు గురజాల, మాచర్ల, అమ్మనబ్రోలు, సంతనూతలపాడు, నియోజకవర్గాలు.

నెల్లూరు : దర్శి, కొందిలి, ఉదయగిరి, కందుకూరు, రాపూరు, సర్వేపల్లి, సూళూరుపేట. నియోజకవర్గాలు. చిత్తూరు : ఎరిపేడు, సత్యవేడు, వేపంతెరి, తవనంపల్లి, తంబళ్ళపల్లి, పాయలపాడు, నియోజకవర్గాలు. కడప : కోడూరు లక్కిరెడ్డిపల్లి, మైదుకూరు, జమ్మలమడుగు, కమలాపురం, నియోజకవర్గాలు. అనంతపురం : పల్లమాడ, మడకశిరం, ధర్మవరం, పుట్టూరు, ఉరవకొండ, కళ్యాణదుర్గం నియోజకవర్గాలు. కర్నూలు : ఆలూరు, కోసిగి, కోడుమూరు, మిడుతూరు, కోయిలకుంట్ల, ఎర్రగొండిపాలెం నియోజకవర్గాలు.

మహబూబునగరు : కొల్లాపూరు, వనపర్తి, అత్మకూరు, పాదు నగరు, జడ్చర్ల, నగర కర్నూలు నియోజకవర్గాలు. హైదరాబాద్ : ఇబ్రహీంపట్నం, చేవెళ్ళ, పర్గి, వికారాబాద్ నియోజకవర్గాలు. మెదక్ : నారాయణఖేడ్, రామాయణపేట, గజ్వేలు, దొమ్మట్ నియోజకవర్గాలు. నిజామాబాదు : ఎల్లారెడ్డి, భన్సావాడ, బాల్కొండ నియోజకవర్గాలు. ఆదిలాబాదు : ముధోల్, బోయత్, ఆసిఫాబాదు, చిన్నూరు నియోజకవర్గాలు. కరీంనగర్ : సుల్తానాబాదు, కైడారం బుగ్గారం, నేరేళ్ళ, ఇంకుర్తి, కమలాపూర్, నియోజకవర్గాలు. వరంగల్ : చాందూపూర్, పెరియాల, వరదన్నపేట, నరసంపేట ములుగు నియోజకవర్గాలు. ఖమ్మం: బూర్గంపాడు, మేరుసూర్, వైరా యాద్. నల్గొండ : రామన్నపేట. చిన్నకొండూరు, నర్కెట్, పలుజూరుగర్, మిర్యాలగూడ.

అసెంబ్లీ యితర నియోజకవర్గాలలోకూడా యిదే విధంగా 1965 లో యీ సవరణ కార్యక్రమం కొనసాగుతుంది .....

పట్టభద్రులతో గ్రామంలో ఒక సంవత్సరం విద్యగరపాలి

కేంద్ర సమాచార మంత్రిణి సూచన

న్యూఢిల్లీ, మే 18

పట్టభద్రులైన వారందరూ గ్రామాల్లో ఒక సంవత్సరము కాలం ఉపాధ్యాయులుగా పనిచేసిన తర్వాతనే వారికి డిగ్రీసర్టిఫికేట్లు ఇవ్వాలని కేంద్రసమాచారమంత్రిణి శ్రీమతి ఇందిరాగాంధీ నిన్నఇక్కడ సూచించారు.

ఈసలహా తాను అనేక సంవత్సరాలుగా చేస్తున్నానని, ఢిల్లీవుమెన్స్ లీగ్ వార్షికోత్సవ సభలో మాట్లాడుతూ అన్నారు.

బర్మా ఇదివరకే ఈనిబంధనను అమలుపరచిందని, ఈజిప్టు, ఇజ్రాయిల్ దేశాల్లో డాక్టర్లకు ఒక సంవత్సరం గ్రామంలో పనిచేయాలనే నిబంధన పెట్టారని వెల్లడించారు.

దేశస్వాతంత్ర్యాన్ని పటిష్ఠము చేయటానికి ప్రజాశిక్షాభివృద్ధికి విద్యావ్యాప్తి అవసరమని ఆమె ఉదాటించారు.

మాజీ సైనికులు, వారి భార్యలకు ట్రయినింగుఇచ్చి వారిని గ్రామాలలో ఉపాధ్యాయులుగానియమించాలనిలీగ్ ఒతీర్మానముచేసింది.

ప్రస్తుత కుటుంబ నియంత్రణ బోర్డు ఒకచట్టబద్ధసంస్థగామార్చాలనిమరొతీర్మానంలోకోరారు. ....

నర్సులకు సిమ్లాలో హాలిడే హోమ్

న్యూఢిల్లి, మే 18

లేడీ డాక్టర్లు, నర్సులు తమ సెలవులను గడపటానికి సిమ్లాలో ఒక భవనాన్ని ఆరోగ్యశాఖ డైరెక్టరు జనరల్ కేటాయించారు.

ఈభవనములో వంటకు కావల్సిన సరంజామా అంతా వుంటుంది. వంటవాడు కూడా వుంటాడు.

వారిసెలవు కాలాన్ని చక్కగా గడపటానికి వీలుగా ఈఏర్పాటు చేశారు. .....

అమృత్‌సర్‌లో 139మంది కార్మికుల అరెస్టు

అమృత్‌సర్, మే 18

సభలు. ఊరేగింపులపై ఉన్న ఆంక్షలను ఉల్లంఘించినందులకు నగరములో 149మంది కార్మికులు అరెస్టు చేయబడ్డారు.

రాష్ట్ర ప్రభుత్వము కనీస వేతనాల చట్టం అమలు చేయాలనేదే వీరి ముఖ్యమైన కోర్కె. .....

బొగ్గుగనిలో ప్రేలుడు: 37మంది దుర్మరణం

లండన్, మే 18

నిన్న దక్షిణ వేల్సు రాష్ట్రంలో టోనీపాండే గ్రామంవద్ద కాంబ్రియను బొగ్గుగనులలో 800 అడుగుల క్రింద భూగర్భములో ఒక ప్రేలుడు సంభవించి 37మంది గనివారు వెంటనే చనిపోయారు.

మరో 18మందికి గాయాలు తగులగా అందులో అయిదుగురిని ఆసుపత్రిలో చేర్చారు.

ఉపాధ్యాయుల వృత్తి

(మూడవ పేజి తరువాయి)

సల వరకే పరిమితంకావాలని యూనియన్ అభిప్రాయపడింది. సెలవులలో కోర్సులు ఏర్పాటుచేయడం, ఉపాధ్యాయులకు అవసరమైన మానసిక శారీరక విశ్రాంతుల అవకాశము లేకుండా చేయడమే అని భావించింది.

ఉపాధ్యాయుల నియామకం

హైస్కూలులో ఉపాధ్యాయుల నియామకానికి కనీసము విద్యార్హత బి.ఏ లేక బి.ఎస్‌సి. లేక బి.కాం ఉండాలని, ఉపాధ్యాయుడుగా అనుభవము మరకు విధించనక్కరలేదని, పట్టభద్రుడుగ తీసికొన్న పాఠ్యవిషయాలనే ట్రెయినింగ్‌కళాశాలదశలోకూడ తీసికొనేటట్లు చూడాలని, రెండు విషయాలలో "స్పెషలైజ్" చేయాలని యూనియన్ సూచించింది. ఇంగ్లీషు సైన్సు, గణితం, భూగోళశాస్త్రము, వృత్తి విషయాలలో అధ్యాపకుల కొరతను తీర్చుటకు "పార్టుటైమ్"పద్ధతిని "స్పెషలైజ్" చేసిన అధ్యాపకులను నియమించడము, విశ్వవిద్యాలయములో 1 సంవత్సరం సమగ్ర కోర్సులను ఏర్పాటుచేయడము, పరిష్కార మార్గంగ వ్యక్తికరింపబడింది. ట్రెయినింగ్ కళాశాలలో కార్యక్రమము సామాన్యశక్తిగల పట్టభద్రుడయినను ఉన్నతశ్రేణి ఉపాధ్యాయుడుగ మారునట్లు రూపొందించవలెను. ట్రెయినింగ్ కళాశాలలో ప్రవేశమునకు, పరీక్షలో వచ్చిన మార్కులకు 50శాతము ఇంటర్వ్యూలకు 25శాతము, ప్రతిభను బహిర్గతంచేసే పరీక్షలకు 25 శాతము మార్కులు కేటాయింపవచ్చును. ఒకే ప్రాంతంలోని అన్నిరకముల పాఠశాలలకు ఒకే సెలక్షను కమిటి ఉండడము వాంఛనీయమని యూనియన్ స్పష్టం చేసింది.

పి సర్వీస్ ట్రెయినింగ్ కార్యక్రమము

నేడు అమలులోనున్న డిగ్రీకోర్సు అనంతరం ఒకసంవత్సరం సెకండరీ టీచర్ ట్రెయినింగుకాక, కురుక్షేత్ర విశ్వవిద్యాలయంలోనున్న నాల్గేండ్ల అధ్యాపక డిగ్రీకోర్సు ప్రయోగాత్మకముగ యూనియన్ అహ్వానించింది. ఈ కోర్సులో సాధారణవిద్య, స్పెషలైజ్డువిద్య, వృత్తివిద్య ప్రధానముగ బోధించబడుచున్నవి. ఈ సమన్వయ అధ్యాపక డిగ్రీకోర్సుద్వారా ఉపాధ్యాయ వృత్తిని విద్యార్థిదశలోనే స్వచ్ఛందముగ ఎన్నుకొనే అవకాశాలు విస్తృతమవుతవి. గైడెన్సు లైబ్రేరియన్‌షిప్, ప్రత్యేక విద్యార్థులవిద్య అప్షనల్ విషయాలుగబోధించి,కొన్ని విషయములకు 'కంటెన్స్‌డు కోర్సు'లు ప్రవేశపెట్టుట మంచిదని సంఘసలహాయిచ్చింది. ప్రధానోపాధ్యాయుని విధులను రెండురోజులు నిర్వహించే ప్రాక్టికల్ ట్రెయినింగు అభ్యాసాత్మక ఫలితాల నివ్వగలదు. ఉపాధ్యాయ సంఘాల సహకారంతో 'ఓరియంటేషన్ మంయు ట్రెయినింగుకోర్సులు 'విశ్వవిద్యాలయముల పర్యవేక్షణలో నిర్వహించబడుట యుక్తమని యూనియను వ్యక్తంచేసింది. ట్రెయినింగు కళాశాలలో అభ్యసనపాఠాలు ఉపన్యాసకుల పర్యవేక్షణబదులు, సెకండరి పాఠశాలలకుచెందిన ఆయా విషయాలను బోధించు అధ్యాపకులు పర్యవేక్షణచేయుట సమంజసంగ ఉండగలదని, అట్టిపనికి ప్రత్యేక ప్రతిఫలములు ఏర్పాటుచేయాలనియూనియన్ అభిప్రాయపడింది.ఉపాధ్యాయసంఘపు ప్రతినిధులు అనుభవజ్ఞులతోకూడిన డిపార్టుమెంటల్ ఎవాల్యుయేషన్ టీం'ను శాశ్వతంగా ఏర్పాటుచేసి జిల్లా స్థాయిని ఆధునిక పద్ధతులలో గైడెన్స్ సెమినార్ల ఏర్పాటు యిత్యాదికార్యక్రమాలద్వారా ఉన్నతబోధనా ప్రమాణాలకు దోహదం చేయవచ్చు.

సెకండరి ట్రెయినింగ్ కళాశాలలలో ఉపాధ్యాయ విద్యార్థుల నిష్పత్తి 1; 10 ఉండాలి. కృత్రిమ వాతావరణబోధన తొలగించి, లైబ్రరి. లేబరేటరి, వర్క్‌షాపులు. శాస్త్రగదులు, శాస్త్రదృశ్య సాధనములు, వ్యాయామము, క్రీడలకొరకు తగిన ఆటస్థలం, డిమాన్ స్ట్రేషన్, లేక లేబరేటరి స్కూల్ విద్యార్థుల వసతి గృహాలు, ఆడిటోరియం ప్రతిబోధనాత్మక కళాశాలయందు ఏర్పాటు చేయాలి. 4 పీరియడ్లుబోధన. 1 పీరియడ్ కరెక్షన్ పని, 1 పీరియడు సహ ప్రణాళికార్యకలాపాలు, 1 పీరియడు విరామానికి. టైంటేబిల్‌లో ప్రత్యేకి చటం ఉచితమని యూనియన్ భావించింది.

ఇన్ సర్వీసు ట్రెయినింగు

రెగ్యులర్ కోర్సులు, వేసవి పాఠశాలలు, వర్క్‌షాపులు. కాన్ఫరెన్సులు, సెమినారులద్వారా ఉపాధ్యాయులకు తాజా విజ్ఞానము, బోధనా పద్ధతులతో యెప్పటికప్పుడు సంబంధం కలుగుతుంది. రాష్ట్ర సంస్థలు, విశ్వవిద్యాలయములు, ట్రెయింగు కళాశాలలు. ఎక్స్టెన్షన్ సర్వీసెస్ డిపార్టుమెంటు ఉపాధ్యాయ సంఘాల సహకారంతో ఇన్ సర్వీసు ట్రెయినింగు ఫలప్రదం చేయవచ్చు. రీసర్టిఫికేషన్ కోర్సులు నిర్బంధంచేసి ఆకాలమందు పూర్తిజీతాలు యివ్వాలని యూనియన్ అభిప్రాయం వెలిబుచ్చింది.

పోస్టు గ్రాజ్యుయేటు అర్హతలు బి. యెడ్ అర్హతపొందిన వ్యక్తులనే యం. యడ్‌కు ఎన్నుకోవాలి. గైడన్సు మరియు కౌన్సెలింగు, లైబ్రేరియన్‌షిప్, ప్రత్యేక విద్యార్థులవిద్య ప్రత్యేక విషయాలబోధనా పద్ధతులలో పోస్టు గ్రాజ్యుయేటు డిప్లొమాలు ఏర్పాటు చేయవచ్చును. సెకండరి ట్రెయినింగు సంస్థల టీచర్ ఎజ్యుకేటర్లకు సాధారణ విషయాలలో మరియు వృత్తి కోర్సులలో మాస్టర్ స్థాయి ఉండాలని యూనియన్ భావించుచున్నది.

ట్రెయినింగ్ సంస్థలు

1938లో సమావేశమయిన సెకండరీ టీచర్ల విద్యకు సంబంధించిన స్టడి గ్రూప్ నేటి ట్రెయినింగ్ సంస్థలలో ముఖ్యలోపము అధ్యాపక బృందములో కొరత అసమర్థతకు చాటి తీస్తున్న పని వక్కాణించింది. ఈ గ్రూపు దృష్టిలో ఒక సమగ్ర కళాశాలవల్ల సమర్థత, పొదుపుకూడ సాధిపవచ్చునని అభిప్రాయముకలదు. గ్రంథాలయములు, మానసికశాస్త్ర, వైజ్ఞానికశాస్త్ర ప్రయోగశాలలు బోధనావిషయాల ప్రత్యేక గదులు, వ్యాయామశాలలు, అసెంబ్లీహాలులు ఉన్న ఎక్కువ విద్యార్థులకువయస్క ముగనుండగలవనియు ఎలిమెంటరి. సెకండరిటీచర్లు, ఆర్టు,క్రాఫ్టు, ఫిజికల్ ఎడ్యుకేషన్, డొమెస్టిక్ సైన్సు సాంకేతిక విషయాల విద్యార్థులకందరకు ఒకేసంస్థలో శిక్షణ నివ్వవచ్చునని యు, కిండర్‌గార్టెన్, నర్సరి, ప్రయిమరి, సెకండరిపాఠశాలలు అనుబంధముగ నున్న, అభ్యసనములో ఉన్నత స్థాయి శిక్షణ, పరిశోధనాదృక్పథము కలిగి ప్రస్తుత కళాశాలలకన్న ఎక్కువ ప్రయోజనకారి. సమగ్ర కళాశాలల ఏర్పాటుపట్ల యూనియన్ సుముఖంగలేదు. విద్యార్థులసంఖ్య పరిమితంగఉన్ననే స్వేచ్ఛా వాతావరణము. ఒకేమానసికస్థాయిక విద్యార్థులకు బోధనాఏర్పాటు వీలగునని యూనియన్ సమర్థన. నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసర్చ్ ప్రచురణలవంటి ప్రచురణలు వివిధ విషయాలపై ఎక్కువ వెలువడాలని యూనియన్ తెలిపింది ఉపాధ్యాయశిక్షణా కార్యక్రమముల నభివృద్ధిపరుస్తూ, వివిధ ట్రెయినింగ్ సంస్థల కార్యక్రమాలను సమన్వయంచేస్తూ, నిర్వహణపై పటిష్టంగ పర్యవేక్షణకు తోడ్పడునట్లు రాష్ట్రస్థాయిని స్టేట్ కౌన్సిల్ ఫార్ టీచర్ ఎడ్యుకేషన్. కేంద్రంలో నేషనల్ కౌన్సిల్ ఫార్ టీచర్ ఎడ్యుకేషన్ నెలకొల్పుటకు స్టడి టీమ్ చేసిన సిఫారసును యూనియన్ ఆమోదించింది. ఈ కౌన్సిళ్ళలో ఉపాధ్యాయ సంఘములు, పరిశోధనా సంస్థలకు ప్రాతినిధ్యముండి, రాష్ట్రస్థాయిని నిర్వహించుటలో తగు స్వాతంత్ర్యముండాలని రాష్ట్రఉపాధ్యాయ సంఘం సూచించింది. మ్యాన్ లెటర్లు, మ్యాగజిన్లు యిత్యాదిద్వారా ప్రతి పాఠశాలకు 'కన్సల్టెన్సి సర్వీస్' గ కౌన్సిళ్ళు విని యోగపడగలవని యూనియన్ వివరించింది. టీచర్ ఎడ్యుకేషన్ అన్నిదశలలో విశ్వవిద్యాలయములు కల్పించుటే శ్రేయస్కరమని యూనియన్ విశ్వాసం. పాలన, ఆర్థికఏర్పాట్లు ప్రభుత్వమే నిర్వహించుట యుక్తమనికూడ సూచించింది.

ఉపాధ్యాయుల కొరత

నేడు పాఠశాలలలోని ఉపాధ్యాయుల కొరతను తీర్చుటకు సెకండరి పాఠశాలలో అఖరిరెండు సంవత్సరములందు మరియు మొదటి డిగ్రీకోర్సులో "ఎజ్యుకేషన్-థిరిమరియు ప్రాక్టికల్" నిర్బంధపాఠ్య విషయాలుగా ప్రవేశపెట్టడం,స్కూల్ ఫయినల్ మరియు మొదటి డిగ్రి సర్టిఫికేట్లు యిచ్చేముందు ఒక సంవత్సరం ప్రయిమరి పాఠశాలలు లేక వయోజన పాఠశాలలో నిర్బంధముగ జాతీయ సేవా కార్యక్రమము క్రింద బోధించినట్లు, వారికి స్టయిపెండ్లు యిచ్చే "శాస్త్రోగ్రాం" తాత్కాలిక ఫలితాలు కలిగియున్నదే అని యూనియన్ వ్యాఖ్యానించింది.

ఉపాధ్యాయుల వేతనాలు

ఉపాధ్యాయుల ప్రతిపత్తికి సంబంధించిన అంశముపై యునెస్కో ప్రతినిధుల సంఘము ఉపాధ్యాయుల వేతనాలు ఈనెగువ విషయాలు ఆధారముగ నిర్ణయించ బడాలని నివేదించింది.

(ఎ) యోగ్యత సమర్థతలుగల వారి నాకర్షించుటకు ఉపాధ్యాయ వృత్తి ప్రవేశమునకు నిర్ణయించ బడిన విద్యాయోగ్యతలు కలవారికి యితర వృత్తులలో అదే విద్యా యోగ్యతలు కలవారికిచ్చు వేతనములుండ వలెను. (బి) సామాజికముగ, మేధా సంబంధముగా, ఆర్థిక జీవితానికి సంబంధించిన విలువలు కూర్చుట యందు అధ్యాపకుని పాత్ర కనుగుణ్యముగా జీతాలు నిర్ధారింప బడవలెను. (సి) తమకు, తమకుటుంబాల జీవనస్థాయి మేరకు వేతనాలు నిర్ణయింప బడాలి. (డి) ఉపాధ్యాయులను తమ విద్యాయోగ్యతలు ప్రత్యేక బాధ్యతలనను సరించి వర్గీకరించాలి. యూనియన్ ఈ అభిప్రాయాలతో ఏకీభవిస్తూ దేశమంతట ఒకే జాతీయ స్కేలు రూ. 200- 350 300-350-800 ఉండాలని స్టేట్ టీచర్సు యూనియన్ ఎజ్యుకేషన్ కమిషన్‌కు సూచించింది. మెట్రికు చెయింగుపొందిన ఉపాధ్యాయునికి కనీస వేతనము రు. 2 వందలుండాలనియు, పట్టభద్రునికి రు. 250 ఉండాలనియు, చెయిన్ డు గ్రాజ్యుయేటుకు రు. 3 వందల వేతనముతోను, పోస్టు గ్రాజ్యుయేట్ చెయిన్ డు టీచరుకు రు. 350 తోను ప్రారంభించాలని యూనియన్ వివరించింది. ఈ స్కేలువలన ఉన్నత విద్యార్హతలకై కృషి ఎక్కువ సమర్థతతో పనిచేయుటకు తగు ప్రోత్సాహము, అధ్యాపకవృత్తిలో చేరేవారికి పనిచేయుచున్న వారికి లభింపగలదు. అదనపుబాధ్యతలను నిర్వహించుచున్న ఉపాధ్యాయులకు, స్కౌటింగుమరియు గయిడింగు, ఎన్.సి.సి. రెడ్‌క్రాస్, శ్రవణ దృశ్య సాధన నిర్వహణ, గ్రంథాలయము ఇత్యాది కార్యకలాపాలకుతగులవెన్సులివ్వాలని యూనియన్ తెలిపింది. పైస్కేలు ప్రధానోపాధ్యాయులు, ఇన్‌స్పెక్టర్లు శిక్షణాలయములోని లెక్చరర్లందరకు అన్ని రకముల యాజమాన్యము క్రింద పని చేయుచున్న ఉపాధ్యాయులకు అనువర్తించునదిగా యూనియన్ పేర్కొంటూ ప్రత్యేక బాధ్యతలకు అలవెన్సుల నివ్వడం దృష్టిలో నుంచుకోవాలని స్పష్టపరిచింది.

అధ్యాపకులకు అదనపు సంపాదనావకాశాలు

సాంఘికవిద్య, 11 నుండి 16 ఏళ్ళ వయస్సుగల బాలురకు అదనపుబోధనయువక సంక్షేమకార్యక్రమాలద్వారా పాఠశాల గంటల తరువాత అదనపు సంపాదన అవకాశములు విద్యా పునర్నిర్మాణమునకు దోహదకారిగామండగలవని యూనియన్ వ్యక్తం చేసింది. ఇది వృత్తి సామర్థ్యమునకంతరాయం కలిగించదనికూడ వివరణచేసింది. పాఠశాల పనికి అంతరాయము కాకుండా, పరీక్షల వ్యవహారాలతో ప్రమేయము లేకుండా ఉంటే పాఠశాలలోనే పయివేటు ట్యూషన్ల పాఠశాల యాజమాన్యమున ఏర్పాటు చేయుట హానికరముకాదని యూనియన్ భావించింది సర్వీసులో భద్రతకల్పించి పింఛను తీసికొన్న తరువాత ఉపాధ్యాయునికి సంపూర్ణఆర్థికస్తోమతకలిగించాలి జీవితమంతా జాతి నిర్మాణమున కంకితమైన వర్గంగాఉపాధ్యాయులకుయితరవృత్తులవారికన్న ఆధిక ప్రతిపత్తి కలిగించాలనియు, పనిబాలసంఘము సూచించినట్లుగా జీతాలసమీక్ష ఆర్థికరంగంలో మార్పులననుసరించి జరుగాలనియు, ఉపాధ్యాయ సంఘాలతో సంప్రదిస్తూ శాశ్వతంగా వేతనాల సమీక్ష యంత్రాంగం నెలకొల్పాలనియు, ప్రతి రాష్ట్రంలో 'జాయింటు స్టాఫ్ కౌన్సిళ్ళు' స్థాపించాలనియు రాష్ట్రసంఘం తన సమాధానంలో తెలిపింది.

సర్వీసు పరిస్థితులు

ఉపాధ్యాయులను యితర ప్రభుత్వోద్యోగుల జాబితాలోచేర్చక వీరికి మేధాస్వాతంత్ర్యము నివ్వవలెనని యూనియన్ సూచించింది. గ్రంథములువ్రాసే స్వాతంత్ర్యము, సెమినారులద్వారా హక్కు మొదలగు రచనల ప్రోత్సాహము ఉపాధ్యాయులకుత్సాహము కలిగిస్తుంది. ప్రభుత్వ ఆమోదం ముందుగా పొందాలన్న పరతుకు వ్యతిరేకిస్తాం. ఉపాధ్యాయులు సమాజంలో ప్రతిపత్తి పొందడంతామునిర్వహించేవైఖరి ప్రతిభలపై ఆధారపడియున్నదనియు, పాఠముల సంసిద్ధత, 'ప్లానింగు' 'కరెక్షన్' మరియు కమ్యూనిటి బాధ్యతలకు దినము 8 గంటలకు పని భారముమించకూడదనియు, భారతదేశపు అత్యవసర పరిస్థితుల దృష్ట్యా తరగతిలో సంఖ్య 45-50 ఉంటుందనియు కానిఅదర్శకముగా30-35ఉండాలనియు, ప్రయిమరి తరగతులలో 10 తగ్గించాలని యూనియన్ తన అభిప్రాయాన్ని వెలిబుచ్చింది. గ్రూపుపద్ధతులు, బాగుగ సిద్ధము చేయబడిన ప్రాజెక్టులు. పర్యవేక్షణలో పఠనము, ఉపన్యాస పద్ధతులను సమన్వయించి "ప్రోగ్రాం లర్నింగ్" పెద్దతరగతులలో పాటించాలి. పరిసరముల మార్పునుబట్టి బోధనాపద్ధతులు ఉచితముగా మారాలి,

ఉపాధ్యాయసంస్థలు

జాతీయ విద్యా విధానము, వేతనాలు నిర్ణయించుటలో, ఉత్తమ విద్యాప్రమాణాలు నెలకొల్పుటలో దేశములోని ఉపాధ్యాయ సంస్థకు సముచిత ప్రాతినిధ్యమివ్వాలి. సంస్థ కార్యక్రమాలు సమన్వయం చేయాలి. తరచు సమావేశములు పరిశోధనా ప్రాజెక్టులకు ప్రోత్సాహమిచ్చుట ద్వారా మరియు కల్చరల్ ఎక్స్ఛేంజ్ వివారములు, యిత్యాది కార్యకలాపాలు ఉపాధ్యాయ వృత్తికట్ల గౌరవము జాతీయ ప్రతిపత్తి పెంపొందింపగలవనియు. మెడికల్ కౌన్సిల్ లా కౌన్సిల్ మాదిరినే 'ఆలిడియాటీచర్స్ కౌన్సిల్ నెలకొల్పాలనియు, అర్హులయిన ఉపాధ్యాయులనేషనల్ రిజిస్టర్ యేర్పాటు చేయాలనియు, స్టేట్ టీచర్సు యూనియన్ కేంద్ర ప్రభుత్వపు ఎజ్యుకేషన్ కమీషను అడగినదిగా 81పుటల 'డిస్కషన్ పేపర్'కు సమాధానముగా 30 ఏప్రిల్‌న సూచనలు చేసింది.



హైదరాబాద్-ఎ

గురువారం మే 20

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతము, 6-40 అం-వా, 6-45 భక్తిరంజని; (విజయవాడనుండి 8లే, 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 సంకీర్తనం, 7-30 వాద్యసంగీతం, 7-45 సంగీత శిక్ష, 8-00 అం-వా, 8-15 విజయవాడ వలె, 8-30 విజయవాడ వలె, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 స్త్రీలకు (ఉర్దూ) 1-30 చిత్రసీమ, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 సుగం సంగీత్, 2-10 ఉ-వా, 2-20 భీమ్‌సేన్ జోషి, 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 ప్రస్తుతాంశము 6-20 హైదరాబాద్ బి వలె, 7-00 తె-వా, 7-15 హైదరాబాద్ బివలె, 7-45 రాగం, తానము, పల్లవి (మద్రాసునుండి 8లే), 8-30 ఢిల్లీనుండి 8లే, 8-45 సుబ్బ సంగీత్, 8-55 ప్రస్తుతాంశము, 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 అఖిల భారత నాటక కార్యక్రమము (మద్రాసునుండి 8లే, 10-30 అం-వా, 10-35 ప్రసార సమాప్తి.

హైద్రాబాద్-బి

89.42 మీ 3355 కిలోసై

(హైదరాబాద్ మాత్రమే)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె, 7-45 ప్రసార సమాప్తి.

8-00 హైదరాబాద్ ఎవలె, 9-00 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

(హైదరాబాద్ మాత్రమే)

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె, 1-00 ఎ. మృణాళిని, 1-30 హైదరాబాదు ఎ వలె, 21-10 ఎ. మృణాళిని 2-30 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె, 6-20 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 చిత్రసీమ, 7-45 హైదరాబాద్ ఎవలె, 8-30 ఎ.మృణాళిని, 8-55 హైదరాబాద్ ఎ వలె, 9-15 (ఢిల్లీనుండి 8లే), 9-30 హైదరాబాదు ఎ వలె, 10-35 ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయము, 6-40 అం-వా, 6-45 భక్తిరంజని, 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 చతురంగము, 7-30 పట్నాల పల్లారావు: క్లారినెట్, 8-00 అం-వా, 8-15 ప్రాంజలి, 8-30 ఎ. వి. రమణమూర్తి, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము (హైదరాబాద్ నుండి 8లే), 1-00 పట్నాల పల్లారావు: క్లారినెట్, 1-30 లలిత సంగీతం, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 ప్రసారసమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 ప్రస్తుతాంశము (హైదరాబాదు నుండి 8లే), 6-20 గ్రామస్థుల కార్యక్రమం, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 ఫిల్మ్ సంగీతము, 7-45 రాగం, తానము. పల్లవి (మద్రాసునుండి 8లే, 8-30 ఢిల్లీనుండి 8లే), 8-45 ఫిల్మ్ సంగీతము, 8-55 ప్రస్తుతాంశం, 9-00 అం-వా, 9-15 ఆంగ్లములో, 9-25 విరామ సంగీతం, 9-30 అఖిల భారత నాటక కార్యక్రమము (మద్రాసునుండి 8లే), 10-30 అం-వా, 10-35 ప్రసార సమాప్తి.

.....

రాకపోకలు

సాంఘిక సంక్షేమశాఖ మంత్రిణి శ్రీమతి టి ఎన్. సదాలక్ష్మి మే 20 వ తేదీన హయిదరాబాదు నుంచి బయలుదేరి విజయవాడ వెళ్ళారు అక్కడ జరిగే దుర్గానవరాత్రి పాఠశాల ప్రారంభోత్సవంలో పాల్గొంటారు మే 21 వ తేదీన రాజధానికి తిరిగివస్తారు.

కేంద్ర రక్షణశాఖ డిప్యూటి మంత్రి డా. డి ఎస్. రాజు, 65 మే 29 వ తేదీన ఢిల్లీనుండి విమానంలో హయిదరాబాదు వస్తారు. 65 జూన్ 1, తేది రాత్రి విమానంలో బయలుదేరి ఢిల్లీ వెళ్ళారు. హయిదరాబాదు ఆయన లేక్ వ్యూ అతిథి గృహంలో బస చేసుకున్నారు.

లెనిన్‌గ్రాడ్‌లో శ్రీశాస్త్రికి బ్రహ్మాండమైన స్వాగత సత్కారాలు

వీరుల కమిటీచే మెడల్ బహూకరణ

ఇంగ్లీషుభాషావాదులు నిర్మించిన అడ్డుగోడ

దేశభాషల అభివృద్ధికి ఆటంకమని కామరాజ్

కోయంబుత్తూరు, మే 18

ఇంగ్లీషుభాషావాదులుఅభేద్యమైన గోడఒకటి నిర్మించి, ఇతర దేశభాషలు పరివేశించటానికి పెద్ద అడ్డంకి కలిగిస్తున్నారని కాంగ్రెసుఅధ్యక్షులు శ్రీ కామరాజ్ నిన్న ఇక్కడ ఒక బహిరంగసభలోమాట్లాడుతూవిమర్శించారు

అయితే ఇంగ్లీషు చాలాకాలంబట్టి దేశంలో పరిపాలనా వ్యవస్థలో పాతుకపోయింది కాబట్టి దానిస్థానే మరొకభాషను ప్రవేశపెట్టడం కష్టసాధ్యం కాబట్టి, ఇంగ్లీషుకూడా సహ అధికారభాషగా కొనసాగుతుందని అన్నారు.

స్వర్గీయనెహ్ర

సివిల్ ఏరోడ్రోమ్ కార్యాలయం

విశాఖపట్నం

విశాఖపట్నం సివిల్ ఏరోడ్రోమ్‌లో పచ్చికకోయు హక్కులకు షుమారు 950 ఎకరముల భూమి కౌలుకొరకు 1-6-1965 నుండి ప్రారంభించబడి ఒక సంవత్సర కాలమునకు విశాఖపట్నం ఏరోడ్రోమ్ ఆఫీసర్ కార్యాలయంలో 20-5-1965 మధ్యాహ్నం 12-0 గం॥ బహిరంగ వేలం వేయబడును. ఎక్కువ పాటలో 50% పైకం వెంటనే వేలం ప్రదేశంలో చెల్లించవలెను. మిగతా పైకం న్యూఢిల్లీ సివిల్ ఎవియేషన్ డైరెక్టర్ జనరల్ నుండి తుది ఆమోదం పొందిన వెంటనే చెల్లించవలెను. ఏ కారణము చూపక ఏపాట అయిన లేక మొత్తం పాటల నిరాకరించుటకు సివిల్ ఎవియేషన్ డైరెక్టర్ జనరల్‌కు హక్కుగలదు. ఎక్కువ పాటదారు సెక్యూరిటీ డిపాజిట్ క్రింద పాట పైకంలో 20% డిపాజిట్ చెల్లించవలెను మరియు తనపాట అంగీకరించేయెడల అగ్రిమెంటు వ్రాసి యివ్వవలెను. ఇతర నిబంధనలు, షరతులు ఏరోడ్రోమ్ ఆఫీసర్ విశాఖపట్నం నుండి పనిరోజులలో ఉ॥ 11-0 నుండి సా॥ 4-0 గం॥ మధ్య పొందవచ్చును.

DA-7(26)/65.

సెంట్రల్ రైల్వే

పోయిన రైల్వే డాక్యుమెంట్లు

దిగువ పేర్కొన్న స్టేషన్లలో దిగువ డాక్యుమెంట్లు పోయినట్లు లేక కనుపించనట్లు వర్తమానం వచ్చింది. అట్టి వాటిని మోసంచేసి ప్రజలు ఉపయోగించకూడదని హెచ్చరిక :-

(1) పెద్దపల్లి:- ఎక్స్‌ప్రెస్ ఫేర్ టికెట్ బుక్ నెంబర్లు: 642801 నుండి 642850 పూర్తి ఉపయోగించని పుస్తకం కనుపించుటలేదు. (2) విజయవాడ:- (ఇలిఒ) లోకల్ ఎక్స్‌ప్రెస్ ఫేర్ టికెట్ బుక్ నెంబర్లు: 758101 నుండి 758150, పోలియో ఫాయిల్ నెంబర్లు 758101 నుండి 758108 ఉపయోగించినది. 758109 నుండి 758150 వరకు ఉపయోగించనివి కనుపించుటలేదు. (3) చిట్టిగిద్ద:- ఫారిన్ బి. పి. టి. ప్యాసింజర్ బుక్ నెంబర్ నుండి నెంబర్లు 98800 నుండి 98824, పోలియో ఫాయిల్ నెం: 98816 కనుపించుటలేదు. (4) నిజామాబాద్:- లోకల్ ఎక్స్‌ప్రెస్ ఫేర్ టికెట్ బుక్ నెంబర్లు: 617251 నుండి 617300. పూర్తిగా ఉపయోగించినది కనుపించుటలేదు. (5) కాజీపేట్:- లోకల్ ఎక్స్‌ప్రెస్ ఫేర్ టికెట్ బుక్ నుండి నెంబర్లు 672751 నుండి 672800 పోలియో ఫాయిల్ నెంబర్లు 672751 నుండి 672787 వరకు ఉపయోగించినవి, 672788 నుండి 672800 ఉపయోగించనివి కనుపించుటలేదు.

వేలం అమ్మకం

ముకరంజాహిల్రోడ్‌లో ఇంటి నెం. 5-4-568, 399 కాంపౌండ్‌లోని ఆంధ్రప్రదేశ్ హౌసింగ్‌బోర్డు నిర్మింపబడిన భవనపు సామాగ్రిని ఆంధ్రప్రదేశ్ హౌసింగ్‌బోర్డు, హౌసింగ్ ఇంజనీర్ ఉత్తర్వు ప్రకారం

23-5-1965 ఆదివారం ఉ॥ 10-00 గం.

వేలం వేయబడును

తలుపులు, కిటికీలు, షట్టర్స్, కొయ్యదూలములు, వాసములు, బ్యారిస్, ఇనుపకమ్మలు, గర్డర్లు, శానిటరీ ఫిట్టింగ్స్, ఎలక్ట్రిక్ ఫిట్టింగ్స్, వాటర్ పైప్, మంగుళూరు కవేలీలు, పాబాద్ రాళ్లు మరియు అనేక ఉపయోగకరమైన నిర్మాణపు వస్తువులుగలవు. ఒకరోజు ముందు తనిఖీ.

జె. మూసా అండ్ సన్స్
పబ్లిక్, ప్రభుత్వ, సెంట్రల్ రైల్వే ఆక్షనీర్స్
దివాన్‌దేవిడి, హైదరాబాద్ ఆం-ప్ర ఫోన్: 44111.

ప్రకటన

ఆంధ్రప్రదేశ్ (తెలంగాణా ప్రాంతము) ఫారెస్టు ఆక్టు 1955, సెక్షన్ 44 క్లాజు 3 (1955 F ఆక్టు నెం. II) వలన పొందిన అధికారమును పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ప్రకటించున దేమనగా 1333 ఫస్లీ బెహ్మాన్ (Behman) 22వ తేదీగల ప్రభుత్వ గజెటులో 137-140 పుటలలో ప్రచురించబడిన సర్క్యులర్ (circular) నెం. '6' నందలి హైదరాబాద్ స్టేటు అటవీ ఫలసాయముల రవాణా చట్టము హైదరాబాదు, నికింద్రాబాదు నగర పాలకసంఘ సరిహద్దులనుండి 1 కిలోమీటర్ల లోపున క్రింద కనుబరచిన జాతుల కలప రవాణాకు వర్తించదు.

1. చింత (TAMARIND)
2. మామిడి (MANGO)
3. నల్లతుమ్మ (BABUL)
4. వేప (NEEM)
5. మఱ్ఱి, రావి, జువ్విజాతి వృక్షములు (ALL SPECIES OF FICUS)

కావున పైన పేర్కొనబడిన చెట్ల జాతుల కర్ర ను హైదరాబాదు, నికింద్రాబాదు నగరములు, వాటిచుట్టూ 10 కిలోమీటర్లు దూరముగల గ్రామములలో రవాణాచేయుటకు ఏ విధమైన పర్మిట్టు జారీచేయడిపార్టుమెంటునుండి పొందనవసరములేదు. ఇందుమూలముగా ప్రజలందరకూ యీ విషయము తెలియజేయడమైనది.

ఆంధ్రప్రదేశ్ అటవీ శాఖ

బియన్‌హో వద్ద మరో బాంబు ప్రేలుడు

సైగాన్, మే 18

అమెరికా విమాన స్థావరమైన బియన్‌హో వద్ద నేడు మరో బాంబు ప్రేలింది. నిన్నటి ప్రేలుడులో 22 మంది అమెరికన్లు హతులైనారు.

ప్రమాద ప్రాంతంలోకి ఎవరిని పోనివ్వనందున నేటి సంఘటనలో ఎవరికీ గాయలు తగలడం కాని, యితర ప్రాణనష్టంకాని జరగలేదు.

నిన్న ఇక్కడ జరిగిన సంఘటనలో గాయపడిన వారి సంఖ్య 110కి పెరిగింది.

కమ్యూనిస్టు ఉత్తర వియత్నాంపై విమాన దాడులను నిలిపివేయడంపట్ల అమెరికా అధికారులు మౌనం వహించారు. వాషింగ్టన్‌లో ఏదో పెద్ద ఎత్తే ఎత్తుతున్నట్లు పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు.

ఇండియా-రష్యాలు ప్రపంచశాంతికి దోహదమివ్వగలవు

లెనిన్‌గాడులో ప్రధాని శ్రీ లాల్ బహద్దర్ ప్రకటన

లెనిన్‌గాడ్, మే 18

ఇండియా - సోవియట్ యూనియన్‌లు సమర్థంగా శాంతికై దోహదమివ్వవచ్చని భారత ప్రధాని శ్రీ లాల్ బహద్దర్ నిన్న ఇక్కడ తెలిపారు.

లెనిన్‌గాడ్ సిటి సోవియట్ ఇచ్చిన విందులో పాల్గొంటూ సోవియట్ ప్రధాననాయకులతో ఉభయ దేశాలకు సంబంధించిన పెక్కుఅంశాల మాట్లాడుకున్నారు శ్రీ శాస్త్రి. ఉభయదేశాలు పెక్కు విషయాలలో ఏకాభిప్రాయాన్ని కల్గిఉన్నాయని తమరాక రెండుదేశాలకు ప్రయోజనకరి కాగలదన్న ఆశాభావాన్ని వ్యక్తము చేశారు. భారత ఆర్థికాభివృద్ధికై సోవియట్ యూనియన్ తోడ్పడుతున్నదని ఈ సహకారానికి భారత ప్రజలు సంతసిస్తున్నారని ఉభయదేశాలమధ్య ఈ సహాయ సహకారాలు చిరకాలము కొనసాగాలని అభివృద్ధిచెందాలని భారత ప్రధాని కోరారు.

ప్రపంచ విప్లవనాయకుల్లో ప్రముఖుడు లెనిన్ పేరును ఈ పట్టణానికి పెట్టినందుకు శాస్త్రి అభినందించారు. ప్రపంచచరిత్రలో లెనిన్ పేరు చిరస్థాయిగా ఉండగలదన్నారు. ప్రపంచములో బలహీనులు అణగారినవారు ఉన్నంతకాలం లెనిన్‌బోధనల అవసరము ఉండగలదన్నారు. లెనిన్ అంటె భారత ప్రజలకు గౌరవాభిమానాలు కలవన్నారు.

100% వాటర్ ప్రూఫ్ టార్పాలిన్స్ & కేన్వాస్

గంగజి దామ్‌జి & కంపెనీ

తల్ పత్రివాల

34/36, పిర్ విఠల్ చందన్ విధి మజిద్‌బందర్ రోడ్, బొంబాయి-3. ఫోన్: 326952 గ్రామ్స్: పోలిన్ కవర్ ఉత్తర ప్రత్యుత్తరములు ఇంగ్లీషులో.

యుద్ధ విమానాల ఉత్పత్తికి ఫ్రాన్స్-బ్రిటన్లమధ్య ఒప్పందం

లండన్, మే 18

బ్రిటన్, ఫ్రాన్సు దేశాల వైమానిక దళాల కోసం సైనిక విమానాలను ఉమ్మడిగా ఉత్పత్తి చేయాలనే ఒప్పందముపై ఉభయదేశాలు అంగీకారానికి వచ్చాయని అభిజ్ఞవర్గాలు తెలుపుతున్నాయి.

ఈ ఒప్పందం పై అంగీకారం కుదిరేముందు బ్రిటన్- ఫ్రాన్సు దేశాలకు చెందిన రష్యా విమాన యాన మంత్రులు రక్షణమంత్రిత్వశాఖ భవనంలో సంప్రదింపులు జరిపారు. రక్షణ శాఖ విమానాల్లో ప్రత్యేకంగా జెటు స్ట్రయిక్ చేసినర్, సూపర్ సానిక్ ఇంటర్ సెప్టర్‌వంటి విమానాలు ఉత్పత్తి జరుగుతుందని అనుకుంటున్నారు.

మతసంబంధమైన అల్లర్లు

జరగకుండాచూడాలని యు. పి. మాజిస్ట్రేట్లకు హెచ్చరిక

లక్నో, మే 18

మతసంబంధమైన అల్లర్లు జరుగకుండా చూడాలని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం జిల్లా మాజిస్ట్రేట్లను హెచ్చరించింది.

గోరక్‌పూర్ ఘటనతర్వాత ఈ హెచ్చరిక చేయబడిందని ఒక అధికార ప్రతినిధి చెప్పారు.

గోరక్‌పూర్‌లో పరిస్థితి పూర్తిగా అదుపులోకి వచ్చిందని తెలిపారు.

ఆగ్నేయాసియా అభివృద్ధికి విస్తృత సహాయం

అవసరమని ప్రెసిడెంటు జాన్సను ఉద్ఘాటన

వాషింగ్టన్, మే 18

ఆగ్నేయాసియా ఆర్థికాభివృద్ధికి అమెరికా సహాయాన్ని పునరుద్ఘాటిస్తూ ప్రెసిడెంటు జాన్సన్, ఆ ప్రాంత ప్రజల జీవితాలను మెరుగుపరచే కృషికి తోడ్పడ వలసిందిగా సోవియటు యూనియన్ సహా, ప్రపంచములోని యితర పారిశ్రామిక దేశాలకు గురువారమునాడు విజ్ఞప్తి చేశారు.

"వియత్నామ్ యుద్ధములో వివిధ అంశాల"ను గురించి చర్చిస్తూ శ్రీ జాన్సన్ గత మాసములో ఆగ్నేయాసియా అభివృద్ధికి బృహత్తర సహకార పథకాన్ని ప్రకటించిన నాటినుంచి, ఆ విషయములో "సత్వరాభివృద్ధి సాధించబడింది" అన్నారు. వైటు హౌస్‌లో చేసిన ఈ ప్రసంగాన్ని దేశవ్యాప్తంగా టెలివిజన్‌లో ప్రసారం చేశారు. వియత్నామ్ వ్యవహారములో బేషరతుగా శాంతిసమాలోచనలు జరపడానికి అమెరికా సంసిద్ధతను ప్రెసిడెంటు వెల్లడించారు ఆసియాపై ఆధిపత్యం వహించాలన్న కమ్యూనిస్టు చైనా కోరిక యెన్నటికీ నెరవేరదనీ ఆయన వక్కాణించారు.

అమెరికన్ వార్తా పత్రికల కార్టూనిస్టుల సంఘ సమావేశములో ప్రెసిడెంటు ప్రసంగించారు.

వియత్నామ్ యుద్ధములో "ఒక అంశం" "ఆయా దేశాల కోరికలు, ప్రయోజనాలకు సంబంధించిన రాజకీయ పరిష్కారాన్ని- దౌత్య, రాజకీయ సమాలోచనల ద్వారా సాధించటం" అన్నారు శ్రీ జాన్సన్. ప్రెసిడెంటు ఇంకా ఇట్లా చెప్పారు.

"సైనికచర్యల ద్వారా పూర్తి పరిష్కారం సాధ్యంకాదని మనకు తెలుసు ప్రత్యర్థులుకూడా అ విషయాన్ని గుర్తించాలి. బేషరతు చర్చలకు మనం సిద్ధంగా ఉన్నాము".

కమ్యూనిస్టేతర దేశాలలో అధిక భాగం ఇలాంటి సమాలోచనలనే కోరుతున్నాయి, అంటూ శ్రీ జాన్సన్ ఇట్లా చెప్పారు

"యుద్ధం కొనసాగాలనే కమ్యూనిస్టు చైనా ఉద్దేశం. అందువల్ల దాని మిత్రరాజ్యాలకు కల్గేనష్టాన్ని గురించి అది లెక్కచేయదు. దానిలక్ష్యం ఒక్క దక్షిణ వియత్నామ్ మాత్రమే కాదు. సకల ఆసియాపై ఆధిపత్యం వహించాలని దాని తాపత్రయం".

"కాని కమ్యూనిస్టు చైనా ఈ కోరిక ఈడేరటం కల్ల" అని ప్రెసిడెంటు వక్కాణించారు.

ఈ యుద్ధములో మరొక అంశం "సాయుధ సంఘర్షణ-భయోత్పాతం తుపాకుల కాల్పులు, విమానదాడుల" అంటూ శ్రీ జాన్సన్ ఇట్లా అన్నారు.

"ఈ పోరాటములో బల ప్రయోగాన్ని బలంతోనే ఎదిరించ గలమనీ సాయుధ పోరాటం నిష్ప్రయోజనమనీ. దురాక్రమణ అక్రమమైనది మాత్రమే కాక, దానివల్ల ఏమీ ప్రయోజనం ఉండదని ఋజువు చేయటమే నునలక్ష్యం."

వియత్నామ్ యుద్ధంలో అన్నిటికంటె ముఖ్యమయిన అంశం, "ప్రజల అవసరాలు" అన్నారు శ్రీ జాన్సన్.

యుద్ధం లేకపోయినప్పటికీ, అమెరికా ఆగ్నేయాసియా ప్రజల అభివృద్ధికి ముమ్మరంగా కృషిసాగిస్తుంది అన్నారు ప్రెసిడెంటు.

అభివృద్ధి కార్యాలను నిర్వహించటానికి ఐక్యరాజ్యసమితి అప్పుడే అనేక సంస్థలను సృష్టించింది, అన్నారాయన.

దానికితోడు ఆగ్నేయాసియా ఆర్థికాభివృద్ధికి ద్రవ్య సహాయం చేయటానికి ఆసియాబ్యాంకు స్థాపనకు, దానికి సహాయం చేయటానికి అమెరికా సిద్ధంగా ఉన్నది అన్నారు శ్రీ జాన్సన్.

"ఆగ్నేయాసియా ప్రజల జీవితాలను మెరుగువరచే కృషికి తోడ్పడవలసింది సోవియటు యూనియన్ సహా ప్రపంచములోని పారిశ్రామిక దేశాలన్నిటినీ విజ్ఞప్తి చేస్తున్నాను. శాంతి స్థాపనకు జరిగే ఉమ్మడికృషి ద్వారా దేశాలు సన్నిహితమగలవు. తద్వారా యుద్ధానికి సంబంధించిన ఆలోచనలు అరికట్టబడగలవు" అన్నారు ప్రెసిడెంటు జాన్సన్.

"కమ్యూనిస్టు విధ్వంసకులు సహాయ పథకాలకు విఘ్నం చేయటం పనిగా పెట్టుకొన్నారు. అయినా మనం సహాయ కార్యక్రమాలను కొనసాగిస్తూనే ఉండాము. వియత్నాంకు మన సహాయం ఆగిపోదు" అన్నారు శ్రీ జాన్సన్.

ఆసియా బ్యాంకు స్థాపనలో ఆసియా దేశాలతోనూ, ఐక్యరాజ్యసమితితోనూ కలిసి పనిచేయటమే అమెరికా కర్తవ్యం అని గురువారంనాడు అమెరికన్ అధికారులు చెప్పారు.

చెముడును పూర్తిగా నయం చేయవచ్చు

చెముడు ఎందుకువస్తుందో తెలుసుకోవడంకోసం చాలాకాలంగా కొన్ని వందలమంది శాస్త్రపరిశోధకులు కృషిచేస్తున్నారు. కాని వారి కృషి అంతగా ఫలించలేదు. ఇటీవలనే అంటే 20 శతాబ్దం ఆరంభంకాబోయేముందు ఆ వ్యాధికి సంబంధించిన కొత్తపదము ఒకటి వాడుకలోకి వచ్చింది. అది "ఓటోస్ క్లిరోసిస్" అనే పదం. ప్రముఖ ఆస్ట్రియన్ చెవివైద్యుడు ఆదం పొలిట్జెర్ అనేఆయన 1895 లో ఆ మాటను ప్రవేశపెట్టారు. అది ఒక గ్రీకు పదం. 'ఓటోస్' అంటే చెవి. 'స్క్లిరోసిస్' అంటే గట్టిపడిపోవడం అని అర్థం

కారణాలు తెలియవు

ఈ వ్యాధి ఎందుకు వస్తుందో కారణాలు బాగా తెలియడంలేదు. అయితే దానిలక్షణాలలో ప్రధాన మయినది, చెవిలో ఎప్పుడూ గింగురుమని శబ్దము ఉండటంఅని మాత్రం తెలుసు. యుక్త వయస్సు వచ్చినప్పుడు అది రావచ్చునని, సామాన్యంగా ఎక్కువ స్త్రీలలో వస్తుందని కూడా తెలుస్తున్నది. చెవిలోపలి పొర వెనుకనుండే మూడు చిన్న ఎముకలలో ఒకటైన స్టేప్స్ అనే ఎముకవద్ద ఒక కొత్త ఎముక పెరగడం మూలముగా వస్తుందని దాని కారణంగా స్టేప్స్ స్వేచ్ఛగా కదలాడటానికి అవరోధం ఏర్పడుతుందని తెలుస్తున్నది. లోపలి చెవిలోని ద్రవ పదార్థముగుండా పోయే శబ్దగ్రాహకనరం ఉద్రిక్తమవడం మూలముగా చివరకు చెముడు వస్తుంది. ఈ ఎముక ఎందుకు పెరుగుతుందో శాస్త్రజ్ఞులకు ఇంకా తెలియడంలేదు. ప్రముఖ సోవియట్ శాస్త్రజ్ఞులయిన ఎన్.వి. బెలోలోవోవ్ 1984 లోనే ఈవ్యాధిని గురించి ఇలా వ్రాశారు: ఆధునిక వైద్యశాస్త్రాన్ని ఎదుర్కొనే అత్యంత క్లిష్టమయిన సమస్యలలో ఈ ఓటోస్ క్లిరోసిస్ అనే వ్యాధి ఒకటి". దాన్ని ఆయన "వింత రాక్షసి" అని పేర్కొన్నారు.

దానికి కారణాలేమిటో తెలియనంతకాలమూ ఆవ్యాధికి చికిత్స చేయడముగాని దాన్ని నివారించడంగాని సాధ్యపడవు. శస్త్రచికిత్సఒకటే దానికి మార్గంగా కనబడుతోంది. గత శతాబ్దాంతంనుంచి శస్త్రవైద్యులు కూడా చెముడుకు వ్యతిరేకముగా పోరాటము సాగిస్తున్నారు. కాని దానికి కావలసిన సున్నితమయిన ప్రత్యేక శస్త్ర పరికరాలు లేకపోవడంవలన ఎక్కువ పురోగమించలేక పోతున్నారు.

ముఖ్యమైన సహాయం

ఈవ్యాధిని నయము చేయడానికి ఉపయోగించే శస్త్ర చికిత్సా పద్ధతులు ఇటీవలి కాలములోనే ఎక్కువ అభివృద్ధి చెందాయి. ఈ విషయములో సోవియట్ వైద్య శాస్త్రము చాలా ముఖ్యమైన సహాయాన్ని చేసింది. ఆచార్య కె.ఎల్. ఖలోవ్ (లెనిన్‌గాడ్), ఆచార్య ఎ. ఐ. కోలోమిచెంకో (కీవ్) ఆచార్య ఎస్.ఎన్. కెచినషిల్స్ (కిలిలిసి) డా. వి. ఎల్. నికితినా (మాస్కో) ఈ వ్యాసకర్త. పై వ్యాధిని అనేకవందల శస్త్ర చికిత్సలను చేశారు. అమూల్యమైన అనుభవాన్ని సేకరించి పెట్టారు. వాటి ఫలితముగా వ్యాధి పూర్తిగానయం కాకపోయినా చెముడు 90శాతము నయం అయింది. వారు చేసిన కృషికి యీశాస్త్రజ్ఞులకు 1964లో లెనిన్ బహుమతులు ఇవ్వబడ్డాయి. ఈశస్త్ర చికిత్సలో రోగికి బాధ ఏ మాత్రము ఉండదు. ఈశస్త్ర చికిత్సలిప్పుడు సోవియట్ యూనియనులోని వైద్య పరిశోధక సంస్థలలోనే గాక ప్రాంతీయ వైద్యశాలల్లోకూడ జరుపబడుతున్నాయి.

వేరువేరు పద్ధతులు

ఓటోస్ క్లిరోసిస్ వ్యాధిని నయం చేయడానికి సోవియట్ దేశములో జరిగే శస్త్ర చికిత్సలు వేరువేరు పద్ధతులలో జరుగుతున్నాయి. మొదటిది స్టేప్స్ ఎముకలను పరోక్షముగా కదలేటట్లు చేయడము, ఇందులో శస్త్ర వైద్యుడు పరికరాల సహాయముతో, కొత్తగా పెరిగే ఎముకను తొలగిస్తాడు ఇంకా సూక్ష్మముగా చెప్పాలంటే స్టేప్స్ ఎముకలను కదలించి వదులు అయేటట్లు చేస్తాడు.

ఆ పద్ధతివల్ల ప్రయోజనము లేకపోతే, రెండవ పద్ధతి అనుసరించబడుతుంది. దీనిలో కొత్తగా పెరిగే ఎముక నుంచి స్టేప్స్ ఎముకను వేరు చేయడంకోసము పరికరాల సహాయముతో దాని ఆధారాన్ని పక్కకు సర్దుతారు. ఇది సాధ్యము కాకపోతే మూడవ పద్ధతిని అనుసరిస్తారు. దీనిలో స్టేప్స్‌కు ఆధారముగా ఉన్న ఎముకనుండి చిన్న చిన్న ముక్కలు చెక్కేస్తారు. లేదా, దానికి బెజ్జాలు పొడుస్తారు. ఆవిధంగా శబ్దతరంగాలు శబ్దగ్రాహక నరానికి చేరేటట్లు చేస్తారు

వాల్గవ పద్ధతిలో, స్టేప్స్ ఎముక యొక్క కాలును నరికి వేస్తారు. దీని మూలంగా చెవిలోని శబ్దగ్రాహకం ప్రశాంతమంతా పునరుద్ధరించబడుతుంది. శబ్దం స్వచ్ఛంగా చెవిలోకి ప్రసరిస్తుంది. ఐదవ పద్ధతిలో స్టేప్స్ ఎముకను, దాని ఆధారంతోసహా పూర్తిగా తొలగించి వేస్తారు. ఇది అత్యంత క్లిష్టమైన అపరేషను. ఆఖరి చర్యగా యీ పనికి పూనుకుంటారు. తొలగించబడిన స్టేప్స్ ఎముక స్థానంలో పాలిథిన్‌తోగాని, టెఫ్లాన్‌తోగాని, ఉక్కుతోగాని, టాంటలమ్ తీగతోగాని చేయబడిన కృత్రిమ స్టేప్స్ ఎముకను చెవిలో అతుకుపెడతారు.

ఈ శస్త్ర చికిత్సలకు ఎంతో నేర్పు కావలసి వచ్చినప్పటికీ ఏ శస్త్ర వైద్యుడైనా వాటిని చేయవచ్చు. వీటికి ఉపయోగించే పరికరాలు అతి సూక్ష్మమైనవి. సున్నితమైనవి అయి వుంటాయి. అందుచేత వాటిని మైక్రో సాధనాలు అంటారు.

సోవియట్ శాస్త్రజ్ఞులు సాధించినది నిరాక్షేపణీయమైన దైనప్పటికీ, చెముడును మనం పూర్తిగా జయించామని చెప్పలేము. ఓటోస్ క్లిరోసిస్ వ్యాధిపై జరిపిన తొలి దండయాత్ర విజయవంతం అయింది. అయితే యీ వ్యాధి ఎందుకు వస్తుందనే విషయాన్ని తెలుసుకోడానికి అన్ని దేశాల శాస్త్రజ్ఞులూ కలిసి కృషి చేయాలి. అప్పుడే మనం ఆ వ్యాధిని పూర్తిగా నిర్మూలించగల్గుతాం. అనేక మందిని, మాటలను వినడమేగాక, సంగీతాన్ని పక్షుల కిలకిలా రావాలను వినగల్గేటట్లు చేయగల్గుతాం.

(ఎన్. ప్రియోభాకెన్‌స్కీ)

ప్రపంచ ఆరోగ్య సంస్థ నుండి దక్షిణ ఆఫ్రికా బహిష్కరణ

జెనీవా, మే 18

దక్షిణాఫ్రికా జాతి విచక్షణ విధానాన్ని అనుసరిస్తున్నందున దానిని ప్రపంచ ఆరోగ్య సంస్థ నుండి తొలగించాలని ఆఫ్రికన్ రాజ్యాలు కోరాయి.

ఈ సంస్థ పరిపాలన ఆర్థిక న్యాయ కమిటీకి ఐనరీ కోస్టు ప్రతినిధి వర్గము అందచేసిన తీర్మానములో మానవత్వ సూత్రాలను ఏ సభ్యత్వ దేశమయినా పాటించకపోతే దానిని ఈ సంస్థ నుండి తొలగించివేయాలని కోరబడింది.

పొరుగు రాజ్యాలతో సామరస్యానికి ఇజ్రాయిల్ సిద్ధమే

ఇజ్రాయిల్ ప్రధాని ప్రకటన

ఇజ్రాయిల్, మే 18

పొరుగువగల అరబ్ దేశాలతో శాంతిసంప్రదింపుల ద్వారా అన్ని వివాదాల పరిష్కరించుకొనడానికి తాను సిద్ధమేనని ఇజ్రాయిల్ నేడు ప్రకటించింది. రాజీ పేరుతో తన భూభాగాల వదలుకొనడానికి సిద్ధముగా లేనని మాత్రం తెలిపింది.

ఇజ్రాయిల్ ప్రధాని లెవిఎస్కోల్ ఇజ్రాయిల్ పార్లమెంటులో ప్రసంగిస్తూ పొరుగుదేశాలతో స్వల్పమయిన సరిహద్దు సర్దుబాట్లచేసుకోవడానికి తమ ప్రభుత్వం సిద్ధమేనని అన్నారు ఇజ్రాయిల్ అస్థిత్వ ప్రాతిపదికపై తాము అరబ్ రాజ్యాలతో సామరస్యాన్ని పర్చరచుకొనడానికి సిద్ధమన్నారు.

ఇజ్రాయిల్ గూఢచారి ఉరితీత

డెమాస్కస్, మే 18

సిరియాలోయిజ్రాయిల్ గూఢచారి బృందానికినాయకత్వంవహిస్తున్నాడని మరణశిక్షవిధించబడి యెరికోహాన్ నేటిఉదయము ఉరితీయబడినాడు.

ఈతన్ని మర్జా (మృత వీరుల ఉద్యాన వనములో) ఉరితీశారు. ఈతని వయస్సు 40 సంవత్సరాలు. సిరియాలో ఇజ్రాయిల్ గూఢచారిని ఉరితీయడము ఇదే ప్రథమం,

ఆగ్నేయాసియాలో గార్డన్ వాకర్ పర్యటన

చాలా వివరాలు లభించినవని కామన్స్ సభలో ప్రకటన

లండన్, మే 18

మామూలు పద్ధతులలో లభించడానికి వీలుకాని చాలా వివరాలు ఆగ్నేయాసియాలో శ్రీ పాట్రిక్ గార్డన్ వాకర్ ఇటీవలి పర్యటనలో లభించినవని కామన్స్ సభలో బ్రిటిష్ విదేశ వ్యవహారాలమంత్రి శ్రీ శ్రీ మైకేల్ స్టీవార్డు నిన్న చెప్పారు.

దౌత్య సంబంధాల ద్వారా లభించని అదనపు భోగట్టా యేమి లభించినదని కన్సర్వేటివ్ సభ్యుడు శ్రీ రెజినాల్డు మాడ్లింగ్ అడుగగా శ్రీ స్టీవార్డు పైవిధంగా చెప్పారు. శ్రీ గార్డన్ వాకర్‌తో మంతనాలు జరపమని చైనా ఉత్తరవియత్నాం అన్న సంగతి శ్రీ వాకర్ పర్యటనకు బయలుదేరకముందే తెలియచారికంబోడియా సమస్యపరిష్కారానికి ఏర్పాటు చేయదలచిన సమావేశానికి కంబోడియా ప్రభుత్వము అభ్యంతరము చెప్పిన మాట నిజం కాదా?అనికూడా శ్రీ మాడ్లింగ్ అడిగినారు.

ఇట్లా సమాధానం చెప్పారు,మంత్రి మామూలు దౌత్యసంబంధాల ద్వారా లభించడానికి వీలులేని చాలా వివరాలున్నవి. శ్రీ గార్డన్ వాకర్ సమర్పించిన నివేదికలో ఆతరువాత ఈ సమస్యపై ప్రభుత్వ వైఖరిని ఆయా ప్రభుత్వాలకు పూర్తిగా వివరించే ముఖ్యమైన పని ఉన్నది. ఈసమస్యపై కంబోడియా ప్రభుత్వం యొక్క తుది నిర్ణయము కోసము మనము ఎదురు చూస్తున్నమాట నిజమే. ఇట్టి సమావేశము జరపాలన్న సోవియట్ రష్యా అభిప్రాయంతో ఏకీభవిస్తూ మనము పంపిన సందేశానికి వారినుంచి సమాధానము రావలసి ఉన్నది.

శ్రీ గార్డన్ వాకర్‌తో మాట్లాడడానికి హనోయ్, పెకింగ్ నిరాకరించిన సంగతి చాలా ముందుగానే తెలుసు మనకు కాని, వారి అనిర్ణయమేతుదినిర్ణయమని మనంఊహించుకొనడము పొరపాటను కుంటాను. ఎన్ని చిక్కులొచ్చినా, మంతనాలు జరపడానికి నిరాకరించినది మనము కాదని సందేహానికి ఆస్కారంలేకుండా నిరూపించడమే మన విధానం ఒక్కోసారి నిరాకరణలకు సిద్ధపడి ఉండవలసి వస్తుంది ప్రభుత్వము. కాని ప్రశాంత పరిష్కారాన్ని సాధించాలంటే అట్టి వాటికి సిద్ధపడి ఉండాలి.

నేడే చూడండి

హమ్ దివానే

లిబర్టీ - ప్రకాష్

హైదరాబాద్

అజంతా

సికింద్రాబాద్

రోజు 3 ఆటలు:
3-30, 6-30, 9-30

7వ సంయుక్త వారం

విభూతి మిత్రాస్:

జీచాహ్తా హై

తా: జాయ్‌ముఖర్జీ, రాజశ్రీ, రాజేంద్రనాథ్, అచలసచ్‌దేవ్, మోతీలాల్, నజీర్ హుసేన్, జీవన్, శ్యామ, పూర్ణిమ.

దర్శకత్వం : విభూతిమిత్ర.

సంగీతం: కళ్యాణ్‌జీ-ఆనంద్‌జీ

బసంత్ - హైదరాబాద్

ఆటలు: 8-15, 6-30, 9-30

-మహేశ్వరి పిక్చర్స్ రిలీజ్

4వ సంయుక్త వారం

ఫిల్మ్‌ఇండియా వారి:

సంగ్రామ్

(కలర్‌లో కొంతభాగం)

తా॥ దారాసింగ్, గీతాంజలి, రంధావ.

దర్శకత్వం:
బాబుభాయ్ మిస్త్రి

ప్యాలెస్ హైదరాబాద్ — సటరాజ్ సికింద్రాబాద్

రోజు 3 ఆటలు: 3-30, 6-30, 9-30

శ్రీ సినీ కార్పొరేషన్ రిలీజ్

18 వ వారం

జోహర్ ఫిల్మ్స్ వారి:

జోహర్, మహమూద్ నటించిన

గోవా

తా: మహమూద్, ఐ.యస్.జోహర్, సిమి, సోనియా సహాని.

దర్శకత్వం:
ఐ. యస్. జోహర్

రాయల్ - హైదరాబాద్

ఆటలు: 3-15, 6-15, 9-30

—శ్రీ సినీ కార్పొరేషన్ రిలీజ్

నేడే చూడండి

డి.వి.యస్. ప్రొడక్షన్స్...

మంగమ్మ శపథం

సంగీతం- టి.వి.రాజు.....
దర్శకత్వం- బి.విఠలాచార్య...
ఉషా రిలీజ్.....

తా॥ ఎన్. టి. రామారావు, జమున, ఎల్. విజయలక్ష్మి, రేలంగి, గిరిజ

రాహత్ మహల్
(ముషీరాబాద్)

2 ఆటలు: 6-00, 9-30

6వ సంయుక్త వారం

కిషోర్ సాహూస్:

పూనమ్-కి-రాత్

(పయోజనులకు మాత్రమే)

తా: మనోజ్‌కుమార్, కుముద్‌ఛుగాని, సందిని, శివ్‌కుమార్, రవీంద్రబెనర్జి, రాజేంద్రనాథ్, ప్రవీణ్ చౌదరి, కిషోర్ సాహు.

నిర్మాణం, దర్శకత్వం:
కిషోర్ సాహు

సంగీతం:
సలీల్ చౌదరి

నౌరంగ్ హైదరాబాద్ — మనోహర్ సికింద్రాబాద్

ఆటలు: 3-15, 6-30, 9-30.

—విజయ రిలీజ్.

నేడే చూడండి!

ప్రభాత్ - హైదరాబాద్

రోజు 2-45, 6-00, 9-30

అంజలి - సికింద్రాబాద్

రోజు 2-15, 6-00, 9-30

8వ సంయుక్త వారం

విజయా వారి జన్మనిచ్చిన జాతీయ చిత్రం

సత్యహరిశ్చంద్ర

దర్శకత్వం
కె.వి.రెడ్డి, B.Sc(hons)

అశోక్ - హైదరాబాద్

మినర్వా - సికింద్రాబాద్

ఆటలు: 3-15, 6-00, 9-30.

—విజయ రిలీజ్.

నేడే చూడండి — నేడే చూడండి

విక్రమ్ ప్రొడక్షన్స్...

చంద్రహాస

నిర్మాత, దర్శకుడు: బి.యస్.రంగా

కమల్ హైదరాబాద్ — రాజేశ్వర్ సికింద్రాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30

నేడే చూడండి — నేడే చూడండి

హైదరాబాద్ మూవీస్

కీలుబొమ్మలు

దర్శకత్వం: సి.యస్ రావు — నిర్మాత: పి.గంగాధరరావు

సాగర్ — ప్యారడైజ్

ఆటలు: 2-45, 6-15, 9-30 — ఆటలు: 6-15, 9-30

—వాడి రిలీజ

నాల్గవ ప్రణాళికలో ప్రాంతీయ వ్యత్యాసాల తొలగింపు సమస్య

హైదరాబాద్, మే 18

ప్రాంతీయ వ్యత్యాసాలను తొలగించడానికి మొదటి మూడు ప్రణాళికలలో చేసిన ప్రయత్నం చాలినంతగా లేనందున నాల్గవ ప్రణాళిక ప్రారంభంలోనే రాష్ట్ర ప్రభుత్వం తగిన జాగ్రత్తలు తీసికొన్నది.

ఈ విషయమై పరిశీలనకు నియమించిన వర్కింగు గ్రూపు సేకరించిన వివరాల ప్రకారం సర్కారు జిల్లాలు పురోగమనదశలో వుండగా రాయలసీమ జిల్లాలు వెనుకబడి వున్నాయి. హైదరాబాద్ నగరం మినహా మిగిలిన తెలంగాణా యింకా వెనుకబడివున్నది. ఇది ఎలా వున్నదో యీ వివరాలు తెలియచేస్తాయి.

ఇరిగేషన్ తీసికొందాము. కోస్తా ఆంధ్రలో (దక్షిణ) 53 శాతం ఇరిగేషన్ వున్నది. కోస్తా ఆంధ్ర (ఉత్తరంలో) 52.16 శాతం ఇరిగేషన్ కింద వున్నది రాయలసీమలో 18.6 శాతం తెలంగాణాలో 16.6శాతం మాత్రమే ఇరిగేషన్ కింద వున్నది.

దక్షిణ కోస్తా ఆంధ్ర అనగా కృష్ణ, పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి, గుంటూరు, ఉత్తరకోస్తా ఆంధ్రఅనగా విశాఖపట్టణం, శ్రీకాకుళం జిల్లాలు.

రెండవ పంట ప్రాంతాలు తీసికొన్నా యిదే పరిస్థితి తెలంగాణాలో 8.6 శాతంలో మాత్రమే రెండవపంట వున్నది.

దక్షిణకోస్తా ఆంధ్రలో ఎకరానికి 879 రూపాయిల విలువగల పంట పండుతున్నది. ఉత్తరకోస్తా ఆంధ్రలో 865 రూపాయల విలువగల పంట, తెలంగాణాలో 168 రాయలసీమలో 164 రూపాయల పంట పండుతున్నది.

విద్యుత్

విద్యుత్ పరిస్థితికూడా యిదే విధంగా వున్నది. దక్షిణకోస్తా ఆంధ్రలో ఎక్కువ గ్రామాలకు విద్యుత్ సౌకర్యం వున్నది. తరువాత రాయలసీమ గ్రామాలు వస్తాయి.

పెద్ద పరిశ్రమలలో ఉత్పత్తి దక్షిణ కోస్తా ఆంధ్రలో 50.3 రూపాయలు సగటున వున్నది. ఉత్తరకోస్తా ఆంధ్రలో 37 రూపాయలు, తెలంగాణాలో 14.6 రూపాయలు, రాయలసీమలో 13.6 రూపాయలు.

హైదరాబాద్ నగరం వీటన్నిటికీ మించివున్నది.

విద్యారంగంలో హైదరాబాద్ తప్పిస్తే, దక్షిణకోస్తా ఆంధ్రలో అక్షరాస్యత ఎక్కువగా వున్నది. తెలంగాణలో మిగతా ప్రాంతాల్లో కన్నా ఎక్కువగాను, రాయలసీమలో సాధారణంగాను వున్నది.

వైద్య సదుపాయం

వైద్య సదుపాయం విషయం పరిశీలిస్తే ఉత్తరకోస్తా ఆంధ్రలోని ఆస్పత్రులలో పడకలసంఖ్య ఎక్కువగావున్నది. విశాఖపట్టణం ఆస్పత్రి యొక్కడ వుండటంవల్ల కారణం. అక్షరజ్ఞానాశాతం 79.8 పడకలున్నాయి. తెలంగాణాలో 18.6, దక్షిణకోస్తా ఆంధ్రలో 55.6, రాయలసీమలో 44 పడకలున్నాయి.

ఆదాయం

అందిన వివరాలనుబట్టి, దక్షిణ కోస్తా ఆంధ్రలో తలసరి ఆదాయం ఎక్కువగా వున్నది. (292 రూపాయలు). ఉత్తరకోస్తా ఆంధ్రలో 178 రూపాయలు, రాయలసీమలో 226 రూపాయలు, తెలంగాణాలో 188 రూపాయలు ఈ ఆదాయం వున్నది.

ఆరు అంశాలను దృష్టిలో వుంచుకొని వర్కింగు గ్రూపు ఇండెక్సు నంబరు తయారుచేసింది. దక్షిణకోస్తా ఆంధ్రలో ఈ సూచి 150.5, దీని తరువాత హైదరాబాద్ నగరం 127.3తో ద్వితీయస్థానం ఆక్రమిస్తున్నది. ఉత్తరకోస్తాఆంధ్రతో 111, రాయలసీమలో 90.5, తెలంగాణాలో 72.7 ఈ సూచి వున్నది.

ఈ వివరాలనుబట్టి, నాల్గవ ప్రణాళికలో ప్రాంతీయ వ్యత్యాసాలను తగ్గించడానికి పథకం రూపొందించుకోవాలని వర్కింగు గ్రూపు సూచించింది. వెనుకబడిన ప్రాంతాలలో పెట్టుబడిపెడితే, దాని ఫలితాలు పొందడానికి వ్యవధిపడుతుంది. పురోగామి ప్రాంతాలలో పెట్టుబడి సత్వరఫలితాలిస్తుంది. ప్రస్తుత పరిస్థితుల్లో యిదే అవసరం. వ్యవసాయాభివృద్ధి విషయంలో దిగుమతులను నివారించుకోవడానికి ఉత్పత్తి పెంచాలంటే, పురోగామి ప్రాంతాలలో పెట్టుబడిపెడితేనే సత్వర ఫలితాలులభిస్తాయి. పరిశ్రమల విషయంలోకూడా యిదే సమస్య ఎదురవుతున్నది. ముడిపదార్థాలు, నీరు, విద్యుత్ మొదలైనవి పరిశ్రమల అభివృద్ధికి అవసరం.

నాల్గవ ప్రణాళికకు 700 కోట్లు పెట్టుబడి పెడుతున్నారు. దానిని ఏ విధంగా కేటాయిస్తారో వేచి చూదాము.

బొలీవియాలో ముట్టడి

గని కార్మికుల సమ్మె

లాపాజ్, బొలీవియా మే18

గనుల కార్మికులు తిరుగుబాటుచేసి అనేక గనులను గతరాత్రి స్వాధీనం చేసికోడంతో బొలీవియా సైనిక ప్రభుత్వము ముట్టడి ప్రారంభమైనట్లు ప్రకటించింది.

గనుల నిర్వాహకులను, ఇంజనీర్లను ఖయిదీలుగా పట్టుకొన్నారు జాతీయము చేయబడిన రెండు గనులు మినహా మిగిలిన వాటిలో పని స్తంభించి పోయింది. పోలీసులకు 7వేల మంది సమ్మెదార్లకు జరిగిన ఘర్షణలలో ఒకరు మరణించారు. 19మందికి గాయాలైనవి.

ప్రభుత్వం కార్మిక నాయకులందరినీ సన్నాహంచేసి, 40 రోజుల్లోగా కొత్త ఎన్నికలు జరగాలని ఉత్తరువు లిచ్చింది.

....

50 మంది కమ్యూనిస్టు గెరిల్లాల మరణం

సైగాన్, మే 18

బిన్ పై రాష్ట్రములో ప్రభుత్వ సైనిక అవరణపై నిన్న జరిపిన విఫల దాడిలో కమ్యూనిస్టు వియట్ కాంగ్ గెరిల్లాలలో 50మంది మరణించారని నేడు వియత్నాం సైనికాధికార్లు అన్నారు.

ప్రభుత్వ సైనికులలో ఐదుగురు మాత్రమే మరణించారు.

మానవశరీరానికి విడిభాగాలు

ప్రకృతిలో మానవ శరీరానికి విడిభాగాలు దొరకవు. కానివిజ్ఞాన శాస్త్రం వాటిని తయారుచేయడం నేర్చుకుటున్నది.

యంత్రభాగాలు అరిగి పోయినా వాటిస్థానే కొత్త వాటినిపెట్టియంత్రాలను నడుపుతున్నట్లే మానవ శరీరావయవాలలో ఏదయినా తెగిపోయినా, చెడిపోయినా వాటికి బదులు కొత్త వాటిని అతుకుపెట్టాలని శాస్త్రజ్ఞులు చాలకాలంగా కలలు గంటున్నారు. ఒక శరీరపు అవయవాలను మరొక శరీరానికి అతుకుపెట్టడంలో విజయం పొందిన సందర్భాలను గురించి ఇటీవల ఎక్కువగా చదువుతున్నాము. అయినప్పటికీ జీవశాస్త్రజ్ఞులు వాటి మధ్య పొసగడమనే అవరోధాన్ని పూర్తిగా తొలగించామని చెప్పడానికి వీలులేదు.

ప్రధానముగా ఒక శరీరం పరాయి శరీరం తాలూకు మాంసకృత్తులను వనలోకి రానివ్వకుండా తిప్పుముగా పోరాడుతుంది. తత్ఫలితంగా అతుకు పెట్టబడిన అవయవం క్రుళ్ళిపోతుంది. అందుచేతనే ఒక మనిషి చేతినిగాని, గుండెకాయనుగాని మరొక మనిషికి అతుకు పెట్టడం సాధ్యం కావడంలేదు.

కాని శరీరంలో ఏదయినా అవయవము చెడిపోతే దాని స్థానే మరొకదానిని అతుకుపెట్టడం అవసరం. ఐతే కృత్రిమ అవయవాన్ని అతికించి పని చేయించలేమా? చేయించవచ్చు.

శరీరపు జీవన వ్యాపారాలపై కంట్రోలు చేయబడే కృత్రిమహస్తాన్ని సోవియట్ శాస్త్రజ్ఞులు రూపొందించారు. చేతివేళ్ళను ముడుచుకోవడం తెరవడం, పెన్సిలులాంటి దానినిపట్టుకోవడం, మిత్రులతో కరచాలనంచేయడము మొదలయినపనులన్నీ అతిసహజ హస్తంలాగే చేస్తుంది. ఆ కృత్రిమ హస్తానికి స్పర్శజ్ఞానాన్నికూడాలుగచేయగలమనిఆశాస్త్రజ్ఞులుఆశిస్తున్నారు

సింతటిక్ పదార్థాలను శరీరానికి అతికించడం

సజీవమయిన శరీరావయవాలకు చక్కగా అతుకుపెట్టడానికి వీలయిన సింతటిక్ పదార్థాలను విజ్ఞాన శాస్త్రజ్ఞులు తయారు చేస్తున్నది. ఉదాహరణకు ప్లాస్టిక్ దంతాలు చౌకగాకూడా బాగా పనిచేస్తాయి. అలాగేప్లాస్టిక్‌తో పక్కఎముకలు (రిబ్స్) కీళ్లు, రక్తనాళాలు కూడా తయారు చేయబడుతున్నాయి. చెడిపోయిన చెవిలోపలి పొరలకు బదులుగా ప్లాస్టిక్‌తో చేసిన పల్చని పొరల అతికించబడుతున్నాయి. చెడిపోయిన నేత్రి కటకానికి బదులు మెథిల్ మెతాక్రిలేట్ అనే పదార్థంతో తయారుచేయబడిన కటకాన్ని పెట్టుకొని దృష్టిని తిరిగి పొందిన వారు కూడా ఉన్నారు. వేరే కంటిఅద్దాలు అవసరంలేకుండానే చక్కనిచూపును, ఈ కృత్రిమ నేత్రి కటకం ఇస్తుంది.

ఇటీవలివరకూహృదయకవాటాలు దెబ్బతిన్న మనిషి బ్రతకడనే అనుకునేవారు. కాని ఇప్పుడు వాటిస్థానే ప్లాస్టిక్ హృదయ కవాటాలను పెట్టి పని చేయిస్తున్నారు. రక్తములోని జీవగురుపదార్థానికి (ప్లాస్మా) బదులుగా పోల్వినిల్ పైరోలిడిన్ అనే మిశ్రమపదార్థం వినియోగింపబడుతున్నది. ఎముక విరిగితే ఇదివరలో జిప్సమ్ ప్లాస్టర్ వేసి చాలా కాలం ఉంచవలసివచ్చేది. ఇప్పుడు అలా కాకుండా విరిగిన ఎముకను వెంటనే అతుక్కునేటట్లు చేసే జీవగురుపదార్థం తయారు చేయబడుతోంది. తెగిన పేగులను, రక్తనాళాలను అతికించే మరో రకపు జీవగురుపదార్థం కూడా తయారు చేయబడుతోంది. దీనివలన కుట్లుకుట్టేపనిఉండదు

డాక్టర్ ఎ. వి. రావుకు మహిళామండలి సన్మానం

హైదరాబాదు, మే 18

రేడియో మహిళామండలి సమాఖ్యకు చెందిన 80మంది ప్రతినిధులు మొన్న ఆకాశవాణి ఆవరణలో సమావేశమై కొత్త స్టేషన్ డైరెక్టరుడాక్టరు ఎ.వి. రావుకుసన్మానముచేశారు.

మహిళా కార్యక్రమాల అసిస్టెంట్ ప్రొడ్యూసరు శ్రీమతి యన్. కామేశ్వరి స్వాగతము చెప్పారు.

శ్రీమతి కె. సుగుణమణి, శ్రీమతి వై. సీతాకుమారి, శ్రీమతి దుల్లా శారదాదేవి మున్నగువారు మాట్లాడుతూ మహిళలకు ప్రోత్సాహమిస్తున్నందుకు ఆకాశవాణి అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

అసిస్టెంట్ స్టేషన్ డైరెక్టరు శ్రీ పి. బాలగురుమూర్తి, ప్రోగ్రామ్ ఎగ్జిక్యూటివ్ శ్రీ ఎస్. వి. సుబ్బారావు కూడా హాజరైనారు. డాక్టరు రావు ఉచితరీతిని సమాధానమిచ్చారు.

టేబిల్ టెన్నిస్

దక్షిణకొరియాకు 5- విజయం

బొంబాయి, మే 18

దక్షిణ కొరియా, ఇండియాజట్లకు మధ్య ఇక్కడ జరిగిన అంతర్జాతీయ టేబిల్ టెన్నిస్ టెస్టులో కొరియా 5-2 స్కోరుతో విజయము పొందింది. వివిధ పోటీ ఫలితాలు ఈవిధముగా ఉన్నాయి: ఎఫ్. ఆర్. భోదాయ్‌జీ (ఇండియా)ని యూచిన్‌క్యో 12-21, 19-21 స్కోరుతో ఓడించాడు. జి. రంగనాయకులు (ఇండియా) పార్క్ చుంగ్‌కిల్‌తో ఓడిపోయాడు. స్కోరు: 21-18, 8-21, 18-21. జి. ఆర్. దివాన్ (ఇండియా) పై కిమ్‌చుంగ్ యంగ్ 21-19, 8-21, 15-21 స్కోరుతో విజయము పొందాడు. భోదాయ్‌జీ పార్కుచుంగ్‌కిల్‌ని ఓడించాడు. స్కోరు: 21-16,21-19 దివాన్ యూచిన్‌క్యోపై 21-16, 21-15స్కోరుతో విజయంపొందాడు. రంగనాయకులు కిన్‌చుంగ్ యంగ్‌తో ఓడిపోయాడు స్కోరు: 14-21, 15-21. దివాన్ పార్క్‌చుంగ్‌కిల్‌తో 21-17, 16-21, 17-21 స్కోరుతో ఓడిపోయాడు.

....

లాలీ టెన్నిస్ టోర్నమెంటు

ఉదకమండలం, మే 18

ఇక్కడ గత సాయంత్రము జరిగిన లాలీ ఇనిస్టిట్యూట్ టెన్నిస్ టోర్నమెంటు పురుషుల సింగిల్స్ ఫయినల్‌లో బి. ఎం. బాలసుబ్రహ్మణ్యం గెలుపొందారు. ఆయన ఆర్. కె. రామ్‌ను 4-6, 7-5, 6-3 స్కోరుతో ఓడించారు.

సి. జి. కె. భూపతి, ఎం. వి. జి. అప్పారావులు డబుల్స్ ఛాంపియన్‌షిప్‌ను సాధించారు. వీరు వసంత మాధవ్, డెరిక్ డిసాలను 7-5, 6-3 స్కోరుతో ఓడించారు.

జూనియర్స్ సింగిల్స్ ఛాంపియన్‌షిప్ కూడా భూపతికే దక్కింది. శ్రీ ఎం. ఎ. ముత్తయ్య చెట్టియార్ విశేషలకు బహుమతులు అందజేశారు.

×....

ఆఖరి టెస్టులో ఆస్ట్రేలియా గెలుపు

పోర్టు ఆఫ్ స్పెయిన్, మే 18

ఆస్ట్రేలియా - వెస్టిండీస్ క్రికెట్ జట్లకు మధ్య ఇక్కడ నేడు సమాప్తమైన ఆఖరి టెస్టు మ్యాచులో ఆస్ట్రేలియా జట్టు పది వికెట్ల ఆధిక్యంతో విజయం పొందింది. అయితే ఈ టెస్టు పరంపరలో ఆధిక్యం వెస్టిండీస్‌కే దక్కింది. లోగడ జరిగిన నాలుగు టెస్టులలో రెండింటిలో వెస్టిండీస్ గెలుపగా రెండు డ్రా అయ్యాయి. కాగా 2-1 స్కోరుతో వెస్టిండీస్ రబ్బర్ గెలుచుకున్నది. చివరి టెస్టు తుది స్కోరు వివరాలు: ఆస్ట్రేలియా 294-68 వెస్టిండీసు 224-131.

నగరంలో జాతీయ టెన్నికాయిట్ ఛాంపియన్‌షిప్ పోటీలు

హైదరాబాద్, మే 18

ఇక్కడ విక్టరీ ప్లే గ్రౌండులో ఈ నెల 2వ తేదీన ప్రథమ జాతీయ టెన్నికాయిట్ ఛాంపియన్ షిప్ పోటీలు ప్రారంభమవుతాయి. ఆంధ్రప్రదేశ్ టెన్నికాయిటు సంఘం ఆధ్వర్యంలో ఈటోర్నమెంటు జరుగుతుంది

నిన్న వేసిన 'డ్రా'లో మధ్యప్రదేశ్ మహారాష్ట్ర పురుషుల జట్లకూ మధ్యప్రదేశ్ ఉత్తర ప్రదేశ్ మహిళల జట్లకూ బైస్ లభించినవి. టోర్నమెంటు మొదటి రోజున ఆంధ్రప్రదేశ్ మద్రాసు, ఢిల్లీ ఉత్తరప్రదేశ్ పురుషులజట్లకు మధ్య పోటీ జరుగుతుంది.

ఈపోటీలలో గెలుపొందే జట్లు వరుసగా పైజట్లతో మర్నాడు పోటీ చేస్తాయి. ఫయినల్ మ్యాచ్ 22వ తేదీన జరుగుతుంది.

మహిళల విభాగంలో మొదటి రోజున ఆంధ్రప్రదేశ్-మద్రాసు, ఢిల్లీ-మహారాష్ట్రాల జట్లు పోటీ చేస్తాయి. ఈపోటీలో గెలుపొందే జట్లు వరుసగా ఉత్తర ప్రదేశ్, మధ్య ప్రదేశ్ జట్లను ఎదుర్కొంటాయి.

ఆంధ్రప్రదేశ్ జట్లు

ఆంధ్రప్రదేశ్‌కు ప్రాతినిధ్యం వహించే జట్లలో దిగువ పేర్కొన్న ఆటగాళ్ళు పాల్గొంటారు.

పురుషులు: రామమూర్తి (కెప్టెన్) రామకృష్ణ, సచ్చిదానంద (వివేకవర్ధని) యం. వి. శ్రీనివాస్ నరసింగరావు (ఆర్. టి. ఆర్. సి.). కె. జేమ్స్ పమ్మాన్వెల్ (కేంద్ర రైల్వే), మల్లేశం (ఆర్. ఆర్. సి-)

మహిళలు: కైలజకులకర్ణి, సర్యూకారె, మంగళదేశపాండె (వివేకవర్ధని) అల్కా (విక్టరీప్లేగ్రౌండు).

శ్రీ వి.ఎస్. జగన్నాథన్ శిక్షకుడుగా వ్యవహరిస్తారు.

—....

రంగారావుకు ఆంధ్ర రాష్ట్ర చదరంగర ఛాంపియన్‌షిప్

గుంటూరు, మే 18

ఇక్కడ ఎల్.వి.ఆర్. సన్స్‌క్లబ్బులో గత పదిరోజులుగా జరుగుతున్న ఆంధ్రరాష్ట్రచదరంగం ఛాంపియన్ షిప్ పోటీలు నిన్న సమాప్తమయ్యాయి. డి.వి రంగారావు పదకొండులో 9న్నర పాయింట్లు సాధించి రెండు సంవత్సరాల తర్వాత తిరిగి ఈ ఛాంపియన్‌షిప్‌ను గెలుచుకున్నాడు. జి.ఎస్. దీక్షితులు 8న్నర పాయింట్లు తెచ్చుకొని ద్వితీయస్థానం పొందాడు. మిగిలిన బహుమాన గ్రహీతలు వీరు: పి.ఎస్. కామేశ్వరరావు(8పాయింట్లు) రెంటాల సుబ్రహ్మణ్యం (7). పి.ఆర్. శాస్త్రి (6న్నర). ఎస్. రామారావు (6).

పి.వి జి. కృష్ణమూర్తి ఆరుగురు అయిదుపాయింట్లు పొంద విద్యార్థుల ఛాంపియన్‌షిప్‌ను గెలుపొందాడు. పి. రామకోటేశ్వరరావు వి.పి వి. రామారావులు వరుసగా ద్వితీయ, తృతీయ స్థానాలు పొందారు

—....

ఇండియానా స్పోర్టు ఛాలెంజ్ కప్ టోర్నమెంటు

హైదరాబాదు, మే 18

ఆర్టిలరీ సెంటర్- యంగ్ హైదరాబాదు జట్లకు మధ్య నిన్న ఇక్కడ జరిగిన ఇండియా స్పోర్టు ఛాలెంజ్‌కప్ హాకీ టోర్నమెంటు క్వార్టరు ఫైనల్ మ్యాచ్‌లో మొదట పేర్కొన్న జట్టు 2-1 స్కోరుతో విజయము పొందింది. ఆర్టిలరీకి గెలుపును చేకూర్చిన గోల్ ఆట ఆఖరుక్షణంలో వచ్చింది. కుట్టప్ప దీనిని అద్భుతంగా సాధించాడు.

బ్రిటన్‌లో కెన్నడి స్మారక చిహ్నం ప్రారంభోత్సవం

లండన్, మే 18

"విసిగిపోయిన ప్రపంచానికి తన జీవిత కాలంలో నూతన ఆశాజ్యోతిని జీవశక్తిని ప్రసాదించిన వ్యక్తి. మరణించిన తరువాత ఓకథ అయిన మనిషి స్వర్గీయ అధ్యక్షుడు కెన్నడి" అన్నారు బ్రిటిష్ ప్రధాన మంత్రి శ్రీ హెరాల్డు విల్సన్.

బ్రిటన్‌లో అధ్యక్షుడు కెన్నడి స్మారక చిహ్నానికి రాణి ప్రారంభోత్సవం చేసిన సభలో శ్రీ విల్సన్ పై విధంగా అన్నారు శ్రీమతి జాక్వెలిన్ కెన్నడీ, ఆమె ఇద్దరుబిడ్డలు కెరోలిన్, జాన్, స్వర్గీయ అధ్యక్షుని ఇద్దరుసోదరులూ వచ్చారు సభకు.

లండన్ చేరువలోని రన్నిమెడిలో ఉన్నది ఈ స్మారక చిహ్నం. 1215లో మాగ్నకార్టాపై జార్జిరాజు సంతకం చేసినది ఇక్కడనే.

జాన్ కెన్నడి గురించి ప్రధాన మంత్రి ఇట్లా అన్నారు. ఒక గొప్ప దేశంయొక్క నాయకుడుగా తనను తను పరిగణించుకొన్నవ్యక్తి మాత్రమే కాదు జాన్ కెన్నడి పతి ఒక్కదేశంలోని ప్రజలనూ తన పాలనా పరిధి వలే పరిగణించిన మహావ్యక్తి జాన్ కెన్నడి.

ఆ మహామనిషికి మన జాతీయ అభివందనలతో- జోహార్లతో యీనాడు ప్రారంభోత్సవం చేస్తున్నది ఒక భాగం మాత్రమే వారికి అత్యంత ప్రియమైన ఇంగ్లాండ్ సముద్ర తీరాలలో నివసించే ప్రజల హృదయాలలో తరతరాల వారి హృదయాలలోనూ ఉంటుంది కెన్నడి స్మారక చిహ్నం.

.... ..

బాలలకు కథలు

ఆసియా దేశాల రచయితల పోటీ

న్యూఢిల్లీ, మే 18

ఆసియా దేశాలలో బాలలకోసం కథలు వ్రాసే రచయితలను ప్రోత్సహించడానికి లండన్‌లోని మహిళా మండలివారు ఒక కథల పోటీని నిర్వహించబోతున్నారు. రచయితలు, రచయిత్రులు ఏ వయస్సు వారైనా ఈ పోటీలో పాల్గొనవచ్చు. పోటీకి పంపే కథలు ఆంగ్లంలోగాని, రచయితల మాతృభాషలోగాని, 3,000 మాటలకు మించకుండా వుండాలి. బాలల నిత్యానుభవాలు ఇతివృత్తంగా వుండాలి. జానపద గాథలు పనికిరావు. ఉత్తమమైనవిగా నిర్ణయించిన కథను వ్రాసినవారికి 20 పౌండ్లనగదు బహుమానం యిస్తారు. పోటీకి పంపే వాఙ్మయము 1966 ఆగస్టు 31లోగా ఈ కింది చిరునామాకు పంపాలి. మహిళా మండలి, కేర్ ఆఫ్ లేడీ లక్ స్టిడ్ 17 క్వీన్స్‌గేట్, లండన్ యస్. డబ్ల్యు 7.

....

వన్యమృగ సంరక్షణ ప్రతిజ్ఞ

హైదరాబాద్, మే 18

వన్యమృగ సంరక్షణకు సంబంధించిన భారతీయ మండలి తాలూకు స్టేడింగ్ కమిటీ ఢిల్లీలో 1964 ఆగస్టు 18 19వ తేదీల్లో జరిగిన తొలి సమావేశంలోవన్య మృగ సంరక్షణ ప్రతిజ్ఞను సవరించవలసిన అవసరాన్ని గూర్చి చర్చించి దానిని యీవిధంగా మార్చువేసింది.

"అవసరముగా నాశనంకాకుండా మాదేశంలోని వన్యమృగాలను, వాటి అడవులను రక్షించడానికి పూనుకుంటానని హృదయపూర్వకముగా ప్రతిజ్ఞ చేస్తానాను.

ముఖ్యమంత్రి ఎన్నికలకేసు

ప్రభుత్వ నిబంధనలను బి.డి.ఓ. ఉల్లంఘించినట్లు ఆరోపణ

హైదరాబాద్, మే 18

ఫిరంగిపురం నియోజకవర్గంలో శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డికి జనరల్ ఎన్నికల్లో ఓట్లు సంపాదించి పెట్టడానికి నాదెండ్లనమితి బి.డి.ఓ. శ్రీ ఆర్ నరహరిరెడ్డి విశేషముగా కృషిచేశారనీ, హరిజనులకు ఇండ్లస్థలాలు కేటాయింపులోను, మరికొందరికి ఋణాలు మంజూరు చేయడములోను ఆయన ప్రముఖపాత్ర వహించారనీనేడు శ్రీ సి. హెచ్. సుబ్బారావు తరపు న్యాయవాది శ్రీ లింగయ్యచౌదరి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఎన్నికలకేసులో వాదించారు. శ్రీ శ్రీనివాసాచారి ఎదుట నేడు తిరిగి విచారణ ప్రారంభమైనది. శ్రీ లింగయ్యచౌదరియిలావాదించారు

1961లో ఉగాది నాడు సమితి అధ్యక్షుడు శ్రీ వెంగళరెడ్డి, బి.డి.ఓ. కలిసి సమితి కార్యాలయంలో మాదిగలను, మాలలను సమావేశపరిచి, కాంగ్రెసుకు ఓట్లిస్తే గృహ నిర్మాణానికు ఋణాలు ఇప్పిస్తామని చెప్పారు. ఈ విధంగాకొందరు హరిజనులను ఆకర్షించి కాంగ్రెసుకు వారిఓట్లుసంపాదించారు. గ్రామపెద్ద అయిన శ్రీ ఎన్. సత్యనారాయణ పొలంలో పని చేసే వారితో యీ ప్రచార కార్యక్రమము ప్రారంభమైనది. ఈగ్రామపెద్ద నౌకర్లు కాంగ్రెసువైపు మొగ్గితే మిగిలినవారు కూడా వారంతటవారే మొగ్గుతారు.

పెద్దమాలపల్లి, చిన్న మాలపల్లి, మాదిగపల్లిలో యీ రకపు ప్రచారం జరిగింది. స్థలాలు, ఋణాలు యిస్తామని ఓటర్లకు ఎరచూపారు.

చినమాలపల్లిలో 210 ఎకరాల స్థలాన్ని సర్వేచేసి 42 ప్లాట్లుగా విభజించారు. ఒక్కొక్క ప్లాటు 5 సెంట్లు వీటిని హరిజనులకు యివ్వాలని ఉద్దేశం రెవిన్యూ శాఖతాలో యీ స్థలాలను కమ్యూనిటీస్థలాలుగానో లేకఆక్రమణ స్థలాలుగానో చూపించి, ఎక్కువ మెట్టరేటుఛార్జి చేశారు. గ్రామగృహ నిర్మాణపథకం కింద ఋణాలివ్వాలంటే దరఖాస్తుదారుల పేరు మీద స్థలాలుండాలి. బిడిఓ చేసిన మొదటి పనే యిదంటే, యీస్థలాలను కేటాయించిన వారిపేరు మీద యీస్థలాలుండేట్లు చేయాలని తహశీల్దారుకు ఆయన లేఖ వ్రాశారు.

మరోలేఖను 1962 జనవరిలో స్థానిక సంక్షేమ శాఖాధికారికి వ్రాశాడు.

మరో రెండుప్లాట్లను తాను సిఫారసు చేసిన ఇద్దరికి కేటాయించుమని వ్రాశాడు.

పెద్దమాలపల్లిలో 14 మంది తమ సొంతస్థలాల్లో ఇండ్లు కట్టుకోడానికి ఋణంకోసం దరఖాస్తులు పెట్టారు, వీరందరికి తలా 300 రూపాయల సబ్సిడీ,వడ్డీ లేకుండా తలా 500 రూపాయలఋణం మంజూరు చేశారు. ఈ ఋణం మొత్తాలను జిల్లా సంక్షేమ శాఖాధికారి వెంటనే చెల్లించనందున సమితి నిధులనుంచి బి.డి.ఓ అడ్వాన్సు చేశాడు ఈవిధంగా ఆయన యీ పథకాలలోనూ జోక్యంచేసికొన్నాడు. వీరికి మంజూరుచేసిన ఋణం గృహనిర్మాణానికి చాలదనే కారణంపై అదనపు గాంట్లను కూడా సమితి నిధుల నుంచి చెల్లించారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డితరపు ప్రచారకులు పెద్దమాలపల్లికివెళ్ళగా, స్వంత స్థలాలుకలిపి ఋణాలు పుచ్చుకొన్న హరిజనులుకొందరు ఆదనపు స్థలాలు కేటాయించాలని కోరారు. సమితి అధ్యక్షుడు ముగ్గురువ్యక్తుల నుంచీ యీస్థలాలను సేకరించారు. దాని ఖర్చును బి.డి.ఓ.ద్వారా అధ్యక్షుడు చెల్లించాడు

గ్రామగృహనిర్మాణ పథకం కింద ఋణాలు, స్థలాలు హరిజనులకు కేటాయించడంలో బి,డి,ఓ: ప్రభుత్వనిబంధనల నన్నింటినీ ఉల్లంఘించాడని అడ్వొకేట్ శ్రీలింగయ్య చౌదరిఅన్నారు.

శ్రీశైలదేవాలయపు శివాజి గోపుర పునర్నిర్మాణం

కేంద్ర గనులు, ఉక్కుశాఖల మంత్రిచే ప్రారంభోత్సవము

శ్రీశైలం, మే 18

నల్లమలై కొండలలో 15 వందల అడుగుల ఎత్తునగల శ్రీశైల మల్లికార్జునస్వామిదేవాలయానికి 298 ఏండ్లక్రితం శివాజి నిర్మించిన గోపుర పునర్నిర్మాణానికి కేంద్ర ఉక్కుగనుల శాఖమంత్రి శ్రీ ఎన్. సంజీవరెడ్డి నిన్న ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి, సంజీవరెడ్డి, దేవాదాయశాఖ మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య, దేవాదాయశాఖ కమిషనర్ శ్రీ నారాయణచెట్టి హాజరయినారు.

1667లో శివాజి ఈ ఆలయాన్ని దర్శించినప్పుడు ఏడు అంతస్తులుగల ఈ గోపురాన్ని కట్టించాడు. గోపురం యొక్క పునాది 80 అడుగులఎత్తు గోపురం రాళ్ళతోను, పై అంతస్తులు ఇటుక సున్నముతోను కట్టబడినవి. శివాజి రెండు నెలల కాలము ఇక్కడ తపస్సుచేయగా భగవతి ప్రత్యక్షమై ఖడ్గాన్ని ఇచ్చిందని ఆ తర్వాతనే పెక్కుయుద్ధాల జయించి ఖ్యాతిగన్నాడని చెప్పబడుతున్నది. శివాజి అప్పుడు ఈ ఆలయాన్ని మరమ్మతు చేయించాడు. దేవాదాయశాఖ ఈ ఆలయ పునర్ నిర్మాణానికి రు. 12 లక్షల ఖర్చుపెట్టుతున్నది. అందులో భాగమే గోపుర పునర్‌నిర్మాణం దీనికై రు.1.5 లక్షలు ఖర్చుకాగలదు. ఒకటిన్నర సంవత్సరంలో ఈపని పూర్తవుతుంది.

—....

నగరములో నేడు

రోటరీక్లబ్ సమావేశం రిట్జువోటలులో సాయంత్రం 6-30 గంటలకు జరుగుతుంది. శ్రీ వి. రాజగోపాల్ మన "విశ్వవిద్యాలయాలు-కొన్ని సమస్యలు" అను అంశంపై ప్రసంగిస్తారు.

....

రాకపోకలు

ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి 24వ తేదీన కారులో విజ్ఞప్పల్లికి బైలుదేరివెళ్ళి అక్కడి సమితి భవనానికి ప్రారంభోత్సవము చేస్తారు. తర్వాత మహబూబ్‌నగర్‌లో టౌన్ హాలుకు ప్రారంభోత్సవంచేసి అదేరోజు రాత్రికి రాజధానిచేరుకుంటారు.

హోంమంత్రి శ్రీ మీర్ అహమ్మద్ అలీఖాన్ 19వ తేదీన కారులో నిర్మలుకు బైలుదేరివెళ్ళుతారు. తర్వాత ఆదిలాబాదుకు వెళ్లుతారు. తిరిగి వీరు 1వ తేదీన రాజధానికి చేరుకుంటారు.2

16వ సంయుక్త వారం!

దీపక్ మహల్ హైదరాబాద్ — సెలెక్టు బొలారం

ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30

ప్రేక్షకుల కోర్కెపై
21-5-65 సా॥ 2-30 గంటలకు
మ్యాట్నీతో విడుదల
బి. ఎ. ఎస్. ప్రొడక్షన్స్ మహోజ్వల పౌరాణిక చిత్రం
చెంచులక్ష్మి
తా॥ ఎ. నాగేశ్వరావు, అంజలీదేవి, ఎస్. వి. రంగారావు, రేలంగి
నిర్మాణం, దర్శకత్వం: బి. ఎ. సుబ్బారావు
సంగీతం: ఎస్. రాజేశ్వరరావు
ప్యారడైజ్ - సికింద్రాబాద్
ఆటలు: 2-30, 6-00, 9-30
—నవయుగ

21-5-65 శుక్రవారం మధ్యాహ్నం 12-00కు గొప్ప విడుదల
అత్యుత్తమ కుటుంబగాథా చిత్రం.
వాసు మీనన్స్:
ఖాన్ దాన్ (ఈస్టుమన్ కలర్)

తా: సునిల్ దత్, నూతన్, లలితాపావర్, ముంతాజ్, మన్‌మోహన్‌కృష్ణ ఓంప్రకాష్, ప్రాణ్, సుదీప్‌కుమార్.
దర్శకత్వం: ఎ. భీమ్‌సింగ్ — సంగీతం: రవి — పాటలు, మాటలు: రాజేంద్రకృష్ణ
జమ్‌ఖుద్ పర్‌కండిషన్డు, హైదరాబాద్ — నటరాజ్ సికింద్రాబాద్
మే 21 నుండి 28 వరకు ప్రతిరోజు 4 ఆటలు: 12-00, 3-00, 6-15, 9-15
రెండు థియేటర్లలో అడ్వాన్సు బుకింగ్ గలదు.
జమ్‌ఖుద